# అవధులులేని
# ఆత్మాభిషేకం



డా॥ ఫ్రాంక్లిన్ వాల్డన్ Sr.

అనువాదం
శ్రీమతి గ్రేస్ విజయ Ts

అచంచలమైన విశ్వాసం

పొరపాటులేని, ప్రదర్శించబడు

# అవధులు లేని ఆత్మాభిషేకం

## డా॥ ఫ్రాంక్లిన్ వాల్డెన్ స్వీయచరిత్ర

అనువాదం:

శ్రీమతి గ్రేస్ విజయ టియస్

The Unmistakable, Visible Anointing!
(Telugu)

Dr. Franklin Walden, Sr.
An Autobiography

Translated by:
Mrs. Grace Vijaya Ts

First Edition : 2010

# విషయసూచిక


పరిచయం ....................................................4

ముందుమాట ....................................................6

అధ్యాయం 1 - విశ్వాసం యొక్క వారసత్వం ..............................11

అధ్యాయం 2 - ఫ్రాంక్లిన్‌గారి బాల్యము ....................................18

అధ్యాయం 3 - వాల్డెన్ యవ్వనం - ఆరంభ జీవితం ..........................23

అధ్యాయం 4 - దేవుని నుండి దూరంగా పరుగెత్తడం ..........................25

అధ్యాయం 5 - దేవునితో పయనం ..........................................28

అధ్యాయం 6 - వివాహము, బాధ్యతల ......................................33

అధ్యాయం 7 - ఫ్రాంక్లిన్ సంపూర్ణ దైవసేవ ................................38

అధ్యాయం 8 - కుటుంబ సమయం ..........................................41

అధ్యాయం 9 - సూచక క్రియలతో కూడిన సేవ ................................47

అధ్యాయం 10 - దేవుని పిలుపుకు అర్హత ....................................59

అధ్యాయం 11 - అభిషేకము పరిపూర్ణుడుగా చేసింది ..........................69

అధ్యాయం 12 - దేవుని శక్తిని ప్రదర్శించడం ..................................79

అధ్యాయం 13 - మరణము తరువాత ........................................82

అధ్యాయం 14 - 21 రోజుల ప్రయాణము గురించి
కరోలినా సాక్ష్యము ................................................88

అధ్యాయం 15 - విశ్వాసములో మా తండ్రి జీవన విధానము ...............90

అధ్యాయం 16 - విశ్వాసముతో స్వస్థత, వైద్యశాస్త్రముల కలయిక ...........93

## పరిచయం

ఫ్రాంక్లిన్ వాల్టెన్‌గారు ఫ్లోరిడా, అమెరికా నివాసి. దేవుని అద్భుత పిలుపు నందుకుని చెరగని విశ్వాసముతో అభిషేకము పొందు షరతును క్షుణ్ణంగా గ్రహించారు. ఆయన అద్భుతమైన దైవాభిషేకముతో 50 సుదీర్ఘ సంవత్సరాలుగా సాక్ష్య జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అమెరికాలో మారుమూల ప్రాంతాలలో పేదలకు వస్త్రాలు పంచు కార్యక్రమము చేపట్టారు. అరణ్య ప్రాంతంలో బలిపీఠము (ఆల్టరు) నిర్మించారు. బలిపీఠము ఆరాధన వేదికను పరిశుద్ధాభిషేకానికి వనరులు. క్షమ, విధేయత, నమ్మికలను అవి తెలియజేస్తున్నాయి.

అనుదిన జీవితానుక్రమములో సూచక క్రియలు, అద్భుతాలు సామాన్యంగా జరుగుట వింతైన అనుభవం. దేవుని చిత్తముపై పూర్తిగా ఆధారపడి జీవించుట, వ్యక్తిగత శోధనలు, శ్రమలు ఎదుర్కున్ననూ, విజేతగా నిలిచారు. బాల్యంలో తల్లిదండ్రుల భక్తిగల పెంపకంతోపాటు దేవదూత దర్శనాన్ని పొందారు. ఒకసారి గుండె జబ్బు తీవ్రత వల్ల ఆరు నెలలు మాత్రమే బ్రతుకగలవని డాక్టర్లు తెలిపారు. మరలా ఆత్మీయంగా ఉజ్జీవింపబడి దేవుని అర్థించి, దయను పొందారు. మరలా దేవుని స్థిరమైన సేవ చేయుటకు ఆజ్ఞాపించబడిన పిలుపుతో ప్రపంచమంతటా సాక్షిగా ఉంటున్నారు. రక్షణ, పాప విడుదల, అద్భుతాలు ద్వారా జీవితాలను మార్చుట, క్రీస్తు అనుచరులుగా చేయుట, అద్భుతాలు ద్వారా పాస్టర్లకు పాస్టరుగా ఉన్నారు. అతని భార్య సహకారానికి, తల్లిదండ్రులు మాదిరి జీవితాన్ని జీవించి అందించిన జీవిత, ఆత్మీయ విలువలకై కృతజ్ఞత తెల్పారు. దేవుని కృపకై కృతజ్ఞత చెల్లించారు. వారి ప్రార్థన దేవునికే సదా మహిమ, హల్లెలూయా ఆమెన్.

పరలోక ప్రభూ, నాకు భక్తిగల తల్లిదండ్రులను నిర్ణయించినందుకై వందనాలు. నాకిచ్చిన తోబుట్టువులకై వందనాలు. నా తండ్రితోపాటు ప్రభుని ప్రేమించే భక్తులు నా ఆత్మీయ జీవితానికి పునాదివేసి బలపర్చినందుకై వారికి నా కృతజ్ఞతలు. నా జీవితానుభవాల్ని పుస్తకరూపంలో పంచుచుండగా నీ అద్భుత సహాయన్నివ్వండి, యేసు నామములో ఆమెన్.

“యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను – గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని” – యిర్మీయా 1:4–5

## ముందుమాట

జె. బైరాన్ ఎమ్. థామస్, టొరొంటో, ముందుమాటగా ప్రాముఖ్యమైన తలంపులనందించారు –

బాల్యంలో వాల్టెన్‌గారు పాడే చక్కని పాట "యోబు దేవుడే నిజదేవుడు సుమా!" బైరాన్ చిన్నప్పుడు ఒక టెంట్ మీటింగ్‌లో బాలుడైన వాల్టెన్ స్టేజ్ మీద పాడిన పాట ఆయనను ప్రభావితం చేసింది. ఈ పాటలో శ్రమలెన్నున్ననూ యోబువలె జీవించాలన్న భావం యిమిడి ఉంది. పరీక్ష, పట్టుదల గల విశ్వాసం విజేతగా దేవునికి చెప్పుట యివన్నీ నగ్నసత్యాలు.

వాల్డెన్ జీవితము పూర్తి విశ్వాసాన్ని, దేవుని మంచితనాన్ని సూచిస్తుంది. పరిశుద్ధాత్మ సహాయంలో జయజీవితం కొనసాగించిన 50 సుదీర్ఘ సంవత్సరాల చరిత్రను తెల్పుతుంది.

చీకటి అనుభవాల్లో గొప్ప విజయాలనిచ్చిన దేవుని అద్భుత కృపను చాటుతుంది. అన్నింటిలో అత్యధిక విజేతము అనే విశ్వాస సూత్రాన్ని నేర్చుకుంటాము. వాల్టెన్‌గారిని "నడిచే అద్భుతం" (వాకింగ్ మిరకిల్) అని పిలువవచ్చు. నా స్నేహితుడు ఈ గొప్ప విశ్వాసి గూర్చి వ్రాయుటకు ప్రభువునందు ఆనందిస్తున్నాను. బైరాన్ థామస్‌గారు వాల్డెన్ ద్వారా మంచి సలహాలను పొంది విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

దేవుడు అందించిన అద్భుత అభిషేకాన్ని పొందిన భక్తుని గూర్చి రెవ. బాబ్ ఆర్మ్‌స్ట్రాంగ్‌గారు ఇలా వర్ణించారు –

వాల్డెన్‌గారు కలచాలనం చేసినపుడు ఆయనపట్ల దేవుని అభిషేకాన్ని స్పర్శించానన్నారు. చారిత్రాత్మకంగా చాలా ఘనమైన, అసాధారణ అద్భుతాలు జరిగించే వ్యక్తిగా వాల్డెన్‌గారు పేరు పొందారు. ఒక్కొక్కసారి వారు ప్రసంగిస్తున్న వేళలు ఆత్మ గొప్ప గాలివలె ప్రజల్ని తాకేది. ఈ అనుభవాన్ని చవిచూచి, ఇంతగొప్ప భక్తునితో పరిచయం గొప్ప భాగ్యంగా భావించి ఆనంద భరితుడనైయ్యానన్నారు. ప్రతి వ్యక్తి ఈ భక్తుని సంధించగానే పరిశుద్ధాత్మలో నిండిన అభిషేకం గలవాడని అర్థం అయిపోతుంది. ఆ అభిషేకాన్ని ఆయన తనకే పరిమితము చేసికోలేదు గానీ అందరూ పొందుకోవాలని ఆశించేవాడు. "ఊరకుండుడి, నేనే దేవుడనని తెలిసికొనుడి. అన్యజనులలో నేను మహోన్నతుడనగుదును, భూమి మీద నేను మహోన్నతుడనగుదును" (కీర్తన 46:10). అని చెప్పినట్లు పరిశుద్ధాత్మను పొంది బోధించేవాడు. ఆయన

చెప్పే ప్రసంగాలలో సమృద్ధి, విజయము, ఆశీర్వాదము ఇమిడి ఉంటాయి. ప్రతి క్షణము పవిత్రత కాపాడుకొంటూ, విధేయతలో మెలగుట వల్లనే ఆత్మను పొంది గొప్ప విజేతగా అనేకులకు ఆశీర్వాదానికి కారకుడు కాగల్గాడు.

అద్భుతాలు, సూచక క్రియలలో యితర దేశాలలో, ఆమెరికాలో గొప్ప చైతన్యాన్ని కల్గించిన ఓరల్ రాబర్ట్‌గారు వంటి భక్తుడే ఫ్రాంక్లిన్ వాల్టెన్.

ఓరల్ రాబర్ట్ కుమారుడు రిచర్ట్ రాబర్టు బాబ్ ఆర్మ్‌స్ట్రాంగ్ గారు స్నేహితులు. యుక్త వయస్సు సరదాగా టెంటు మీటింగులకు వెళ్ళేవారు. అది ఓరల్ రాబర్టుగారు గంభీరమైన ఆత్మ వేగంతో జరిగించు క్లూసేడ్. బాబ్ తండ్రిగారు ఓరల్ రాబర్ట్ గారి మాసపత్రికకు ఎడిటరుగా పనిచేసేవారు. సరదాగా ఈతకొట్టాని పూల్ వద్దకు వెళ్తూ ఆకలిగా ఉన్నందున ఏమైనా తినాలని ఆశించారు.

వారి వద్ద డబ్బు లేదు. పర్సు తెచ్చుకోవడం మర్చిపోయారు. బాబ్ సలహా యిచ్చాడు, "బాబ్ రిచర్ట్, మీ నాన్నని అడిగి డబ్బు10 డాలర్లన్నా తెచ్చుకో." "అమ్మో, మా నాన్నగారు భోజనమైన తరువాత తన గదిలో ఒంటరిగా మోకరించి ప్రార్థనలో కనిపెట్టు వేళలో స్వంతవారు కూడా ఆయనను ఆట ంకపర్చలేరు" అన్నాడు బాబ్. అనేకమంది భక్తుల ఆత్మీయ విజయాలకు రహస్యము కేవలము భక్తితో తలను నేలకు ఆన్చి సంపూర్ణ సమర్పణలో కన్నీటి ప్రార్థన ద్వారా కనిపెట్టి ఆ రాత్రి వేదికపై విజయవంతంగా ఆత్మాభిషేకాన్ని అందుకొను కలక రహస్యం ప్రార్థనయే.

అనుదినము ఆత్మాభిషేకావశ్యకతను గూర్చి వివరించిన వాల్టెన్ గారిని గూర్చి బాబ్ ఆర్మ్‌స్ట్రాంగ్ గారు అందించిన గొప్ప సాక్ష్యము ఎన్నదగినది.

భక్తుల జీవితాలు ఎందుకు చదవాలి? వారి పాత అనుభవాలన్నీ నేటి విశ్వాసులకు అవసరమా? అవును, పరలోక తండ్రి దృష్టిలో ఆ అనుభవాలన్నీ చాలా అవసరమే.

"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి. మేలు కలుగు మార్గమేది అని యడిగి అందులో నడుచుకొనుడి" - యిర్మీయా 6:16

"నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడ వగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము" - నిర్గమ 20:12

"నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" - ద్వితీ 6:5

"మీరు ఇతర దేవతలను, అనగా మీ చుట్టునున్న జనముల దేవతలను

సేవింపకూడదు" - ద్వితీ 6:14

"ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాధులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము" - ఎఫెసీ 6:12

"లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును." - 1 యోహాను 2:17

"షేబనుండి వచ్చు సాంబ్రాణి నాకేల? దూరదేశమునుండి వచ్చు మధురమైన చెరకు నాకేల? మీ దహనబలులు నాకిష్టమైనవి కావు, మీ బలులయందు నాకు సంతోషము లేదు" - యిర్మీయా 6:20

"కార్యములు అల్పములైయున్న కాలమును తృణీకరించినవాడెవడు? లోకమంతటను సంచారము చేయు యెహోవా వాక్కు యేడు నేత్రములు జెరుబ్బాబెలు చేతిలో గుండు నూలుండుట చూచి సంతోషించును" - జకర్యా 4:10

"కాగా పిలువబడినవారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే" - మత్తయి 22:14

దేవుని చిత్తం వాల్టెన్ గారి జీవితం దేవుని చిత్తంలో ఆయన పుట్టకముందే ఏర్పరచుకున్నారు.

# అధ్యాయం - 1

## విశ్వాసం యొక్క వారసత్వం

### వాల్డెన్ బాల్యం

అది 1933 సం॥. ఏప్రిల్ 2వ తేది గొప్ప భక్తుడు పుట్టినరోజు. ఇంటి నిండా సుగంధం వ్యాపించింది. పిండివంటల తీయని రుచి అందరినీ పరవశుల్ని చేసింది. శామ్ (తండ్రి), గిల్లీ (తల్లి) దంపతుల ముద్దు బిడ్డగా మంచి బాల్యంకు భక్తిగల వాతారణ ంలో పెరిగాడు. అతని నాన్న గారు పత్తి పొలంలో పనిచేసేవారు. వారంలో 60 గంట లు పనిచేసేవాడు. అతని సంపాదన 10 డాలర్ల 80 పెంటులు. దానికోసం 10 మైళ్ళు నడిచి వెళ్ళి కష్టించేవాడు. తల్లి యింటిలో బిడ్డల సంరక్షణ చూసుకొనేది. నాన్న వయసు 30 సంవత్సరాలు, తల్లి 20 సంవత్సరాల వయసులో వారి వివాహం జరిగింది.

అట్లాంటాలో వాల్డెన్ తాతగార్కి 3000 ఎకరాల పొలముండేది. ఒక పెద్ద షాపు, వ్యాపారముండేది. ఆయన గొప్ప వ్యాపారవేత్త. అతని తండ్రి ఐర్లాండుకు చెందినవాడు. నలుగురు అన్నదమ్ములు ఆమెరికా వలసవచ్చి చేరారు. అమ్మా నాన్నల కలయిక దేవుని చిత్తమని వాల్డెన్ నమ్ముతాడు. నాకు తోడుగా మంచి భార్య కావాలని ప్రార్థిస్తే, నన్ను ప్రేమించే భర్త కావాలని తల్లి ప్రార్థించగా దేవుడే వారిని కలపాడు. పెండ్లికి ముందుగా ప్రార్థించి కనిపెట్టాలి. అది ఆశీర్వాదకరమైన వివాహ బంధమై దైవ సేవకులకు నిలయస్థానము గల క్రీస్తును బండమీద కట్టబడిన దైవ గృహం కాగలదు.

తన తల్లి తన తండ్రిని ఎదిరించి అగౌరపర్చుట అతడెన్నడూ చూడలేదు. ఆమె గుణవతియైన భార్య. వారికి 8 మంది సంతానంలో ఒక బిడ్డ చనిపోగా ఏడుగురు మంచి భక్తులయ్యారు. వాల్డెన్ అన్నల పేర్లు వాల్సిన్స్, ఆంక్లిన్ ఏలియాన్, డోవర్డ్, జాన్సన్ పోర్ట్, విన్టన్ చివరిగా విల్లిమా. ఆత్మపూర్ణురాలైన తల్లి. ఆమె దేవుని ఉనికి తనలో నిరంతరం నిలచునట్లుగా భక్తిలో జీవించింది.

### కారణ జన్ముడు వాల్టెన్

అతని బాల్యంలో చాల స్వల్ప అనుకూలతలుండేవి. ఎలక్ట్రిక్ పంపు లేదు గాని చెక్క స్టౌవు ఉండేది. పాలు నుండి వచ్చు ఆదాయముతో స్టౌ కొనుట అమ్మ పని. కాలకృత్యాలు తీర్చుకొనుటకు సరియైన వసతి గల స్నానాల గది లేదు. దూరంగా చలిలో, విష కీటకాల మధ్య భయంతో నడిపేవారు, ఈ లోపాలేవీ వారిని బాధించలేదు. వారి అందరి ప్రేమ, ఐక్యత, మమతల్లో ఐశ్వర్యవంతుల్ని చేసింది. పాలు పితుకు వేళల్లో పొదుగునుండి వాళ్ళ

నాన్న నోటికి పాలు చేరునట్లు అమ్మ తమాషా చేసేది. ఆ సేవకి అనురాగ భరితమైన అనుభవాలు ఆనంద భరితుల్ని చేసేవి.

దేవునిచే ఏర్పరచబడిన ఘనమైన పాత్ర అమ్మ గనుక ఆమె కష్టజీవియైన వినయము నిండిన గొప్ప విలువైన గృహిణి. ఆమె స్వంతగా సబ్బును తయారు చేసేది. వ్యాపారంలో మురికి గుడ్డలు ఉతుకుటకు ఆ సబ్బు వాడి సొమ్ము ఆదా చేసేది. కష్టించి పనులు చేయు వేళల్లో శ్రావ్యంగా భక్తికీతాలు గానం చేసేది. "ఆశ్చర్యమైన నీ ప్రేమ అపురూపం ప్రభూ", "నీతో కొంచెం మాట్లాడితే చాలు ప్రభూ", "నీతో ఎగిరిపోవాలని ఉంది" వంటి పాటలు పాడేది. అతని తల్లి భక్తిగల భావాలు హృదయాన్ని హత్తుకున్నాయి. పెద్ద కుటుంబాన్ని సంరక్షించే వేళల్లో ఏనాడూ ఆమె సణుగుకొనుట అతడు వినలేదు. పాత ఓక్ చెట్టు నీడల్లో ఫ్రాంక్లిన్ బాల్టిన్ గూర్చి, అతని పుట్టుటకు పూర్వము ప్రభువు న్యాయంగా ప్రవచనాత్మకంగా తెల్పిన సత్యాలు అతనిని ఆశ్చర్యచకితుడ్ని చేసాయి. "బాబు దేవుడు నాతో సూటిగా చెప్పాడు. నీ భార్య గర్భవతిగా నున్నది. ఆమె గర్భంలో శిశువు సామాన్యుడు కాదు. మన పిల్లవాడు. అంతేకాదు, భవిష్యత్తులో ఎందరినో నా చెంతకు ఆకర్షిస్తాడు. భూదిగంతాలలో సాక్షిగా ఉంటాడు. అనేకుల ఆత్మను, మనస్సును శరీరాన్ని సంరక్షిస్తాడు. అద్భుతాలు సూచక క్రియలు జరిగిస్తాడు. వాల్డెన్ తల్లిదండ్రుల భక్తి, ఆత్మాభిషేకాన్ని వారసత్వంగా అందుకున్నాడు. ఎన్ని వేలమంది తిమోతీలను పౌలు తర్ఫీదు చేయు సమర్ధత పొందుటను గూర్చి ఆయన తల్లిదండ్రుల ప్రార్థనా జీవితంలో, వారి పెంపకంలో ప్రావీణ్యతగా వారిని ఘనపరుస్తాడు.

ప్రప్రధమంగా అతని తండ్రిగారు పొందిన ఆత్మాభిషేకం గమనించిన వారిలో కొందరు పిచ్చి పనైందని హేళన చేసేవారు. పిచ్చి ఆస్పత్రిలో చేర్పించాలని తలంచారు. ఆయన ఆరు రోజులు రాత్రి పగలు అదే దేవుని మంచి పిచ్చి తనతోనే గడిపేవారు. యునైటెడ్ మెథడిస్టు సంఘ సభ్యుడుగా అతని జీవితమంతా గడిపారు. వారి నాన్నగారు చదువుకోలేదు కాని గొప్ప వ్యాపారవేత్త, విశ్వాసంలో గొప్ప వీరుడైయున్నాడు.

## ఆత్మ పూర్ణుడే కాక ప్రార్థించే తండ్రి

ఎందరో వారి ఆత్మీయ శారీరక అవసరాలకై వాల్డెన్ తండ్రి యొద్దకు వచ్చేవారు. వారిలో పేదలు, గొప్పవారు మధ్యతరగతి కుటుంబికులు ఉండేవారు. వివాహ వ్యవస్థను గౌరవించేవారు, భార్యభర్తలు ఒకరికొకరు నమ్మకంగా ఉండాలని ఆయన నమ్మకం. ఒకసారి వారింటికి పెండ్లికాని ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక గదిలో నిద్రించదలచారు. వారి తండ్రి వారిని నిరాకరించారు. ఒక దయ్యము పట్టిన వ్యక్తిని ప్రార్థనకై తెచ్చారు. భూతవైద్యుడెవరు? అని కేకలు వేయగా వాల్టెన్ తండ్రి గద్దించారు. ఆయన ప్రార్థించగా ఎన్నో అద్భుత విడుదలలు కలిగాయి. అన్ని ప్రార్థనలకు జవాబు పొందేవారు. తండ్రితో

కలిసి నల్లవారి గృహాలు చేరి జబ్బుతో ఉన్నవారికి స్వస్థత ప్రార్థనలు చేసేవారు. అనేకులు దేవుని భక్తునిగా గౌరవించేవారు.

ఒకసారి ఒక వ్యక్తికి జలుబు మాత్రమే బాధించగా ప్రార్థన కోరారు. వాల్డెన్ తండ్రి ప్రార్థించి దేవుడు అతనిని పిలుస్తున్నారు. మరణించడానికి సిద్ధపడాలన్నారు. అదేరోజు డాక్టర్లు ఆశ వదలక రోగి గూర్చి ప్రార్థించగా దేవుడు స్వస్థతనిచ్చారు. ఆ తర్వాత రోజు గతంలో జలుబు చేసిన వ్యక్తి ఒక్కరోజు వ్యవధిలో ఆయన ప్రవచించిన రీతిలో మరణించాడు. వాల్డెన్ తండ్రిగారిలో అసాధారణమైన అద్భుత ఆత్మాభిషేకం నిండి ఉండేది. ఏ స్థలమైన, ఏ సమయమైన ప్రార్థనకు అనువుగా ఉండేది. ఒకసారి బ్యాంకు పనిమీద వెళ్ళగా కార్గ్ అనే స్నేహితుడు కలిసాడు. అతనికి విపరీతంగా తలనొప్పి. మూడు రోజులుగా బాధిస్తుంది. ప్రార్థించమనగా అక్కడే అందరూ చూస్తూ ఉండగా జేబులో దాచిన నూనెతో ప్రార్థించి తలపై చేతులుంచి “బాధించు తలనొప్పి యేసు నామములో నా స్నేహితుని వదిలిపెట్టు” అంటూ యేసునామంలో గద్దించగా స్వస్థత వచ్చింది. వాల్డెన్ తండ్రిగారు శామ్యూల్. ఏ పరిస్థితినైనా చాలా నిర్భయంగా ఎదుర్కొన్న విశ్వాసవీరుడు. తన ఇంట్లో జంతువుల కొరకు కూడా ప్రార్థించేవాడు. ఆవులు, గుర్రాలు కొరకు ప్రార్థిస్తూ తన బిడ్డకు చెప్పేవాడు, “బాబూ, నీపై ఆధారపడిన జంతువులపట్ల దయతో మెలగాలి సుమా!” గతంలో వాళ్ళ నాన్న వాల్డెన్ జంతువులపై జాలి చూపేవారు కాదు. స్వతహాగా అతను చాలా ప్రేమ గలవాడే. అందరినీ ఆదరంగా చూచేవాడు. జంతువులపై గట్టిగా అరుస్తూ కర్రతో కొట్టేవాడు. కానీ వాల్టెన్ అతని జంతువులన్నీ జాలిగా కనిపెట్టి చూచుట ఆశ్చర్యాన్ని కల్గించింది. “బాబూ శామ్, నేను చేసిన పొరపాటు ఎన్నడూ చేయకు. జంతువులపై దయగా ఉండాలి.” తన పొరపోటుకై పశ్చాత్తాపపడిన వెంటనే మరణించాడు. మూగ ప్రాణులపై జాలి కల్గియుండుట వాల్డెన్ బాగా నేర్చుకున్నాడు.

“ప్రాణము గల సమస్త చరములు మీకు ఆహారమగును” – ఆది 9:3

వాల్డెన్ వాక్యము ఏమి చెప్పినను ఏనాడూ వేటాడే జంతువులను చంపలేదు. ఎంత తిరుగుబోతులైన అవసరములోనున్నను అర్ధరాత్రి వెళ్ళి ప్రార్థన సహాయానికి వస్తే వారికై భారంతో ప్రార్థించి అవసరాలు తీర్చునట్లు సహాయపడేవారు. వాల్టెన్ నాన్నగారు తను నివసించే ప్రాంతంలో త్రాగుబోతుల కుటుంబాలకు క్రీస్తు ప్రేమను చూపి రక్షణ మార్గంలోకి తెచ్చారు. ఒక్కొక్క వ్యక్తి రక్షణలోనికి రాగానే ఒక రాయి తెచ్చి ప్రార్థన వేదికపై ఉంచుట వారి పరిపాటి.

ఒక్కొక్క వ్యక్తి కోసం వారాలు, నెలలు సంవత్సరాలు ప్రార్థించేవారు. అదే భారము వాల్డెన్ నేర్చుకున్నారు. ఎడతెగక పట్టు విడువక ఒక్కొక్క ఆత్మ రక్షణకై భారమైన ప్రార్థన

విజ్ఞాపన చేయుటవారి జీవితంలో ప్రాముఖ్యమైన కర్తవ్యమయింది. ఒక త్రాగుబోతు రక్షణకై ప్రార్థించిన తండ్రి భారాన్ని వాల్డెన్ తీసుకొని ఆయన మరణాంతరము వారి యిల్లు దర్శించి అతనిని అతని కుటుంబాన్ని దేవుని చెంతకు తెచ్చారు. వృద్ధుడైన ఆ వ్యక్తి మరణ పడకపై నుండి "అయ్యా ఏ సంఘానికి చెందినవారు?" అని ప్రశ్నించగా, విక్టరీ ప్రార్థనా మందిరము ఫ్రాంక్లిన్ వాల్డెన్‌గారిదని తెల్పాడు. నిండు మనసుతో అనామకులైనవారిని రక్షణకై ప్రార్థించిన వీరి తండ్రి అడుగు జాడల్లో నడిచారు. వాల్డెన్ నాన్నగారికి ఒకసారి ఐదు డాలర్లు మాత్రమే ఉంది. అది గతంలో చాల ఎక్కువ, ఒక పాత ట్రంకు పెట్టెలో పెట్టారు. ఆ తర్వాత వారు ప్రార్థన చేయసాగారు వాళ్ళ నాన్న చదవు తీరు, వ్రాయు తీరు దేవుడే. ఆత్మలో బైబిలులోని విషయాలన్నీ పూర్తిగా బోధపర్చేవారట! ఎంత అద్భుతమైన అనుభవం! క్రీస్తును అప్పగించిన యూదా ఇస్కరియోతు ఉరిత్రాడు ఆ రాళ్ళ శబ్దములో ఉరిపోసుకొని చనిపోయాడు అని వ్రాయబడిన భాగం వివరించినపుడు ఆ త్రాడు ఒరిపిడి శబ్దాన్ని విన్నారట. చాలామంది ఆయన పనులు నమ్మేవారుకాదు గానీ ఆయన ఫలాలన్నీ వాల్డెన్‌గారు స్వయంగా చూచారు. ఆత్మలో నడచుట మత్రమే కాదు, జీవించారు. దైవ వాక్యాన్ని తన హృదయంలో ముద్రించుకొని భద్రపరచుకున్నారు.

ఆత్మాభిషేకం నిండుగా ఆయనతో ఉండుట అందరూ గ్రహించేవారు. ఒకసారి దర్శనంలో ఆయన దాచిన ఐదు డాలర్ల కొరకు ట్రంకు పెట్టె సమీపానికి ఎందరో జనాలు బారుల్వు తరలివెళ్ళుట చూచాడు. ప్రభువు అడిగాడు "ఏం చెస్తునారండీ." శామ్ వాల్టెన్ వారంతా రాబోవు దినాల్లో డబ్బు కోసం సేవచేసే సేవకులు, బోధకులు. ఆత్మల భారము వీరిలో లేదు అన్నారు. ఈ అనుభవాన్ని బట్టి ఫ్రాంక్లిన్ వాల్డెన్ డబ్బు విషయంలో అతి జాగ్రత్తగా మెలిగేవారు. దేనినీ ఆశించలేదు.

ఆయన గొప్పవాడు కాదు కానీ దేవుని ఆశీర్వాదాలతో సమృద్ధిలో గొప్పవాడే. మంచి ఇల్లు , కారు, మంచి ఆరోగ్యము ఉంది. ఉన్నటికన్నా మిన్నగా క్రీస్తు రక్తంలో కడుగబడి రక్షింపబడిన అనుభవం ఉంది. హల్లెలూయా! శామ్ వాల్డెన్‌గారికి దర్శనములో కనిపించింది కుమారులతో తెల్పారు, "బాబూ పైకి చూస్తూండగా ప్రభువు శిష్యులతో కన్పించారు. ఎడమ వైపు ఆరుగురు, కుడివైపు ఆరుగురు నించున్నారు మధ్య యేసు నుంచున్నారు. అయితే యేసు ఎలా ఉన్నారండీ? అని అడిగాడు. ఎంతో కాంతివంతంగా ఉన్నారు. మెడవరకు జుట్టుతో ఉన్నారు. శిష్యులంతా అలానే ఉన్నారు. క్రీస్తు రాకడ పర్యంతం అశాంతి ఉంటుంది. ఒక వ్యక్తి గుర్రముపై నిలిచి కత్తి పట్టుకున్నారు. "నేను వచ్చువరకు లోకంలో శాంతి ఉండదు" అని క్రీస్తు చెప్పారు. పసితనంలో తండ్రి చెప్పిన అనుభవాలన్నీ హృదయంలో భద్రం చేసుకున్నారు. గొప్ప స్థితిలో బాల్యజీవితం లేదుగాని విశ్వాసంలో ఎంతో సమృద్ధిని చూచాడు.

## ఇంటి తోటలో కూడా విశ్వాసాన్ని ప్రదర్శించేవారు

"మీ ఇంటి ప్రక్క వారికి విశ్వాసం అభివృద్ధి అగునట్లు కొన్ని సూచక క్రియలు చేయదలచాను. అది నీ తోటలోనే జరుగుతుంది చూచుకో. నీవు పండించు పంటకు ఏ ఛీడ తెగుల రాకుండా నేను కాపాడుతాను నీ తోటను నీవు ఎప్పటివలె త్రవ్వి బాగుచేసికో" అని దేవుడు చెప్పాడు. ఆ సంవత్సరంలో ఒక్కసారి కూడా వాల్డెన్‌గారు తోటకు నీరు పెట్టలేదు. ప్రతిసారి పండిన పంటకంటె మూడు ెంట్లు అధికంగా కాపు కాసింది. అందరూ ఈ అద్భుతానికి ఆశ్చర్యపడ్డారు. నీరు పెట్టకుండా పంట వచ్చింది. ఇదెలా సాధ్యము? దేవుడే నీరు పెట్టాడు. తల్లిదండ్రులతో ఏకత్వం, ఐక్యత, ప్రేమలనే బిడ్డలు చూచేవారు. ఏమన్నా వ్యతిరేకతలుంటే అవి పిల్లలు చూడనపుడు జరిగి ఉండేది. ఇద్దరూ 100% ఏకీవించి పనులు చేసేవారు. ఫ్రాంక్లిన్ వాల్డెన్‌గారు కెనడాలో మీటింగులకై వెళ్ళవలసివచ్చింది. అది ప్రిన్స్ ఎడ్వర్డ్ ఐలాండు. అక్కడ ఒక స్వప్నంలో అతని తల్లి తండ్రి కన్నించారు. నాన్న చనిపోయనట్లుగా చూచాడు. అందరినీ ఆదరించడం ఆయన పనిగా ఉంది. ఇంతలో ఒక వ్యక్తి ఆయన నాలుగు గదుల ఇంటిలోనికి ప్రవేశించారు. పడకగది చేరారు. అందరూ ఆయన్ని పంపి ఎవరో చూడమన్నారు. అది వాళ్ళ నాన్నగారే. 33 సంవత్సరాలు యవ్వనంగా ఉన్నాడు. ఇంటిలో అందరిని పిలిచి చూడమన్నారు. ఆ తర్వాత అమ్మ, నాన్న, ఫ్రాంక్లిన్ ఆ గదిలో మిగిలారు.

ఫ్రాంక్లిన్ తండ్రిని చూస్తూ నీవంటి ఆరోగ్యవంతమైన శరీరాన్ని ఎలా పొందాలి నాన్నా? అని ఎప్పుడూ అద్భుతాలు జరిగే ఇంటి వెనుక భాగంలో నిలిచి అడిగాడు. "పరిపూర్ణ ప్రేమతోనే సాధ్యం" అన్నారు. వెంటనే ఫ్రాంక్లిన్ మీటింగు మాని వారి నాన్న గారిని చూడాలని ఇంటికి తిరిగి వచ్చేసాడు వాళ్ళ అమ్మగారు ఎంతో నిబ్బరంగా తన అనుభవాన్ని తెల్పారు

"బాబూ, మీ నాన్నగారు నాతో రోజంతా గడిపారు. ఆయన్ని చూడలేదు, ఆయన సన్నిది ఉంది. చనిపోయిన నాన్నగారు నా కోసం కనిపెట్టుచున్నారని గ్రహించాను. మనస్సు నిబ్బరంగా ఉంది" అన్నారు. ఫ్రాంక్లిన్ కలలో నాన్న కన్పించిన సమయంలో అమ్మకు కన్పించి ఆదరించారు. చాలాసార్లు వాల్టెన్ అమ్మగారు "బాబూ నేను ఇంటికి వెళ్ళాలి అనేవారు." అనగా అది దేవుని ఇల్లు, పరలోకం. నాన్నతో కలిసి ఉండాలి అనేవారు. బాబూ మన ఇంటి తోటను జాగ్రత్తగా చూడు అన్నారు. ఒకసారి, బాబూ నేను పరలోకంలో నాన్నను చూచాను. ఆయన నన్ను రమ్మని పిలుస్తున్నారు. చనిపోయిన మనవారందరినీ చూచావా అని అడుగగా అందర్ని చూచానన్నాడు. తర్వాత ఆమె ఎక్కువ మాట్లాడలేదు. పై కప్పు చూస్తూ ఉంది.

"ఇట్లు ధైర్యము కలిగి యీ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము. కావున దేహమందున్నను దేహమును విడిచినను, ఆయనకిష్టులమై యుండవలెనని మిగుల అపేక్షించుచున్నాము" – 2 కొరింథీ 5:8.

# అధ్యాయం - 2

## ఫ్రాంక్లిన్‌గారి బాల్యము

వాల్డెన్‌గారు 8 నెలల పసిబాలునిగా నుండగా ఆయన తల్లి పాలిచ్చి పరుండజేసింది. క్రింద పడకుండా ఆధారముగా దిండు వేసింది. నిప్పులమీద మాంసం వండాలని ప్రక్కకు వెళ్ళింది. నిద్రపోతున్నాడని తలంచి వంటగదిలోకి పరుగెత్తింది. పడక మీద నుండి ప్రాకుతూ ఉండగా క్రిందనున్న చిక్కుడు కాయలు ఉడకబెట్టిన పాత్రలోని వేడి పదార్థమంతా మీద పడిపోయింది. ఒళ్ళంతా కాలిపోయింది. ఏదో మందు వ్రాసారు గానీ దేహమంతా కాలింది. ఆ రాత్రి పసిబిడ్డ చనిపోతాడేమోనన్నారు. ఆయన తల్లిదండ్రులు భక్తిగలవారు, ప్రార్థనాపరులైనందున ఆ రాత్రంతా నల్లని స్త్రీ తోడుగా నుండగా ప్రార్థనలో గడిపారు.

కుమారుడు జన్మించకముందే 'ప్రపంచానికి సందేశమిచ్చు సువార్తీకుడిగా, సాక్షిగా ఉంటాడని' అతని తండ్రికి దేవుడు తెల్పారు గనుక ఏ మాత్రం సందేహపడలేదు. విశ్వాస సహిత ప్రార్థనలు ఆ బాలునికి జీవాన్నిచ్చి నిలబెట్టాయి. సైతాను ఆలోచనలో దైవసేవకుడగునని భయంలో క్రీస్తుని చంపజూచినటయీ బిడ్డను చంపాలని ప్రయత్నించక సైతాను ఓడిపోయింది. ఎట్లనగా రెండు సంవత్సరాల వయస్సులో జబ్బుపడి ఊపిరి అందనందున నీలిరంగులోకి మారాడు. వాళ్ళ నాన్నగారు బయటకు తీసికెళ్ళి కన్నీటితో ప్రార్థించగా వెంటనే అద్భుతంగా బ్రతికాడు. బాల్యంలో ఎన్నో జ్ఞాపకాలలో దేవుని అపార ప్రేమను గ్రహించాడు.

ఒకసారి 3 సంవత్సరాల వయసులో ఫ్రాంక్లిన్‌ను తీసికొని అడవి ప్రాంతంలో ఒంటరిగా ప్రార్థించడానికి వెళ్ళారు. తండ్రితో ప్రార్థనలకు వెళ్ళుట, గోళీల ఆట ఎంతో ఇష్టపడేవాడు ఫ్రాంక్లిన్. నాన్నగారు ప్రార్థనలో ఉండగా ఆయనకు ఆత్మాభిషేకంవల్ల నృత్యం చేయసాగాడు. తెలియని రీతిగా గోళీలన్నీ పడిపోయాయి, ఆ పోగొట్టుకున్న గోళీల సంగతి అతనికి తెలీదు. ఆ తర్వాత రోజు వాళ్ళ నాన్నగారు గోళీలన్నీ వెదకి తిరిగి ఇచ్చారు.

ఈ అనుభవం చిన్నదే కానీ నాన్న భుజాలపైకి ఎక్కి ప్రార్థనలో గడపుట ఆహ్లాదాన్నిచ్చేది. దేవునిలో ప్రార్థనలో ఒంటరిగ గడిపే అనుభవం గొప్ప శక్తి నిస్తుందని, పరిశుద్ధాత్మాభిషేకాన్ని ఇస్తుందని అతి పిన్నవయసులో గ్రహించాడు. కారణజన్ముడిగా ఉన్నందున దేవుని బిడ్డగా జీవించుటకు వ్యతిరేకించిన సైతాను బలం వెన్నంటి ఉండేది. సైతాను విశ్వాసిని పూర్తిగా నాశనము చేయకపోవచ్చుగానీ, విశ్వాసాన్ని, సామాన్య జీవితాన్ని ఛిన్నాభిన్నం చేయాలని తీవ్రంగా ప్రయత్నించగలదు. జగత్తు పునాది వేయబడకముందే

ప్రతి వ్యక్తి జీవితాన్ని నిర్దేశించగల గొప్పతనం దేవునికే ఉంటుంది.

నిన్ను గుర్చిన నిగూఢమైన సంగతులన్నీ ఎరిగినవాడు దేవుడే. దేవుడొకనిపట్ల ప్రత్యేక ఉద్దేశ్యం కలిగి ఉంటే దానిని ఏ శక్తి అడ్డగించలేదు. దాని నుండి ఎవరూ పారిపోలేరు. తిరిగి వెళ్ళినను తిరిగి వస్తారు. యోనాను తెచ్చారు, నయోమిని తెచ్చారు. ప్రతి ఒక్కరిని తిరిగి తేగలరు. దేవుని నోటి మాట వ్యర్థము కానేరదు. వర్షపు నీరు నేలను చేరి విత్తనాలను జీవింపజేస్తుంది కదా! యిర్మీయాను గర్భంలోనున్నపుడే దేవుడు ఏర్పరచుకొన్నట్లు వాల్డెన్ గారిని దేవుడు ఎన్నుకున్నాడని ఆయన ఎన్నడూ మర్చిపోలేదు. దేవుని నమ్మితి ఆయన పట్ల ఉందని నమ్మాడు. దేవుని భద్రతను, అభిషేకానికి ఏనాడూ దూరం కాలేదు. నిన్ను ఎన్నడూ విడిచిపోను, ఎడబాయను అనే సత్యాన్ని నమ్మాడు. వాల్టెన్ నాన్నగారు శామ్ ఒక వేదికను రాళ్ళతో తయారుచేసుకున్నారు. ఒక్కొక్కసారి ఒక్కొక్క రాయి గురించి దేనికని అడిగినపుడు అది ఒక్కొక్క వ్యక్తి కోసం చేసిన ప్రార్థన అని తెల్పారు. ప్రార్థించే శామ్ అని పేరు పొందిన వారి నాన్నగారిని బట్టి వారి గృహంలో ఎల్లపుడూ ప్రార్థనా కూడికలు జరిగేవి.

ప్రతి ఆదివారం దైవారాధన తర్వాత వ్యానులో చుట్టుపక్కల ఇళ్ళకు వెళ్ళి దైవవాక్యాన్ని బోధించి, ప్రార్థించేవారు. భోజనానంతరం రాత్రివేళ కూడా ఆరాధన జరిగేది. బాల్యంలో వారి ఇంటిదగ్గరగా సీయోను బాప్తిస్టు చర్చి ఆవరణంలో గుండ్రని డేరా వేసి ప్రార్థనలు జరిగేవి. 'దేవుని ప్రేమ అద్భుతమైంది. అది ఎత్తైనది, అందుకోలేనిది, లోతైనది, విశాలమైనది, అందలేనిది, కొలువలేనిది' అని పాట పాడేవారు. బాల్యంలో పాడిన పాటలు 'వాగ్దానంబులన్నీ నావే ప్రతి వరుసవచనం... అన్ని దైవ ప్రేమ దీవెనది వాగ్దానాలున్నవే' ఇవన్నీ విశ్వాసాన్ని పెంపొందించాయి.

## దైవపిలుపు

ఫ్రాంక్లిన్ వయసు 12 సంవత్సరాలు ఉన్నప్పుడు దేవుని దర్శనాన్ని పొందాడు. "దైవవాక్యాన్ని బోధించడానికే పిలిచాను" అని దేవుని స్వరం విన్నాడు. వారి నాన్న ఏనాడు దైవసేవకు బలవంత పెట్టలేదు. ఆయన కూడా తన కుమారుని నిర్బందించి దైవసేవ చేయించుట లేదు.

## ప్రథమ దైవ దర్శనము

ఫ్రాంక్లిన్ ఒకరోజు పరలోకానికి దర్శనం ద్వారా కొనిపోబడ్డాడు. పైనుండి క్రిందికి చూడసాగాడు. సర్వ ప్రపంచము కన్పించింది. "నీవు ఈ ప్రజలందరికీ సువార్తను బోధించాలి" అని దేవుడు అన్నారు. అప్పటినుండి ఈ బాధ్యత తనపై ఉన్నదని ఎల్లప్పుడూ నమ్మేవారు. అతని అంగీకారాన్ని బట్టి దేవుడు సంతోషిస్తున్నాడని గ్రహించాడు కాని సైతాను

అటంకాలు తప్పలేదు. దేవుడు సేవకై పిలిచినవారికి తన హస్తాన్ని ఉంచి నడిపిస్తారనేది నిజము. బాల్యంలో ఫ్రాంక్లిన్‌కు మంచి బూట్లు ఉండేవి కాదు. తగిన డబ్బు కూడా లేదు. వేసవిలో కాళ్ళకు చెప్పులు ఉండేవి కావు. కుందేళ్ళను పట్టి, వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో బట్టలు, చెప్పులు కొనుక్కునేవారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వపు ఉద్యోగస్తులు బట్టలు కొనేవారు. డబ్బులేక స్కూలు కూడా ఒక సంవత్సరం మానుకున్నారు. గాలేగారు దయదలచి వారి చిన్న షాపులోనున్న వస్తువులిచ్చి ఆదరించేవారు. దేవునికి, వారికి తప్ప వారి పేదరికం గూర్చి ఇంకెవరికీ తెలియదు. బీదరికం అంటే అసహ్యపడేవాడు. స్కూల్లో విద్యార్థులు హేళన చేసేవారు. పేదరికంవల్ల చిన్నచూపు చూసేవారు. వారి మాటలు బాధించేలా ఉండేవి. అయితే వారెవరికీ అర్థం కానిదొకటుంది. వారి నాన్నగారి అచంచల భక్తి విశ్వాసాలు. గొప్ప దేవుని స్వరాన్ని వినే గొప్ప ధన్యత ఫ్రాంక్లిన్ దృఢంగా నిశ్చయించుకున్నాడు. పేదరికం దరి చేరరాదనీ, అమ్మా నాన్నలకు అండగా ఉండాలని ఎక్కువగా ఆశించేవాడు. ఫ్రాంక్లిన్ గొప్ప కారులు, బట్టలు, ఇళ్ళు పొందాలని కోరుకొనేవాడు. ప్రపంచంతో రాజీపడి దేవుని కార్యాలకు రెండవ స్థానమిచ్చేంత వెనుకకు జారిపోయాడు. దేవుడు ఓర్పుగా అతన్ని కనిపెట్టు చూస్తూనే ఉన్నాడు. 14 సంవత్సరాల వయస్సులో స్కూలు చదువు అగిపోవుట వలన పనిచేయుట ప్రారంభించాడు.

ఇంటికి వెళ్ళి గడ్డి కోయుట ద్వారా కొంత సొమ్ము పోగు చేసికొని, ఇనప సామాను కొట్టులో ఒక చిన్న కత్తి, స్క్రూడ్రైవర్ వంటి చిన్న వస్తువులు కొన్నాడు. కత్తి ఖరీదు ఎక్కువైనందున అప్పు పెట్టాడు. ఆ తర్వాత నిర్మాణంలో ఉన్న బిల్డింగుకు నీటినందించే ఉద్యోగం లభించింది. ఆ పని ఎంతో నమ్మకంగా చేయసాగాడు. అధికారి గమనించాడు. అతనికంటె రెట్టింపు వయస్సుగల తాపీపని వారిపై అధికారిగా అతనికి పనిని అప్పగించాడు. ఆ పనివారు వడ్రంగి పని కూడా నేర్పించారు. ఇల్లు నిర్మించడంలో నేర్పు పొందాడు. ఏదైన సమస్యలను కూడా నేర్పుతో సవరించుటను బట్టి వారంతా "సరిచేయువాడు" అని బిరుదిచ్చారు.

అనుభవాలతో అట్లాంటాలో పెద్ద ఉద్యోగం సంపాదించాడు. డబ్బు కూడా సమృద్ధిగా సంపాదించగల్గాడు. చివరకు వారి నాన్న పనిచేసే కంపెనీకి కుమారుడే బాస్‌గా ఉంటున్నాడు. పెద్ద యజమాని హ్యాంవేగారు నాస్తికుడు. వాళ్ళ నాన్న చేతులెత్తి దేవుని ప్రార్థించుటను అసహ్యించుకొనేవాడు. పనివేళల్లో ప్రార్థిన నిషిద్ధమని వాళ్ళ నాన్నకు చెప్పి చూచారు. చివరకు ఉద్యోగం నుండి తొలగించారు. అయితే ఫ్రాంక్లిన్ అధికారిగా "నాన్నా, నేను చూచుకుంటానులే, ఉద్యోగంలో ఉండు" అన్నాడు. చివరకు ఆ యజమాని వాళ్ళ నాన్న ప్రార్థించే స్థలమునకు దూరంగా ఉంటూ ఈ బాధను మర్చిపోయాడు.

## దేవుని సేవకై పిలుపు

ఒకసారి దేవుని పిలుపు ఫ్రాంక్లిన్‌ని సూటిగా నిలదీసింది. సంపూర్ణ దైవసేవలో ఉండాలని నిర్దేశించింది.

1950 సం॥లో 750,000 డాలర్ల యజమాని ఫ్రాంక్లిన్‌ను పెంచుకొని ఆస్తిపరుణ్ణి చేయాలని ఆశించాడు. తన ఆస్తంతా అతని పేర వీలునామా వ్రాయదలచాడు. గానీ ఇంతగా ప్రేమించుచున్నట్లు గ్రహించలేదు. కానీ దేవుడైన గొప్ప యజమానిని సంతోషపెట్టుటకు డబ్బును, ప్రేమను తిరస్కరించాడు. యజమానికి చాల కోపం వచ్చింది. తండ్రి, కుమారులు చూపించిన క్రీస్తు ప్రేమకు ఆకర్షితుడై క్రీస్తును రక్షకునిగా అంగీకరించి చివరకు ఫ్రాంక్లిన్ సేవలో సహకరించాడు. అతను చనిపోయినప్పుడు గంభీరమైన ప్రేమ వాక్కుల్ని తెలిపాడు.

ఫ్రాంక్లిన్‌కు బంధువులపై ఆపేక్ష ఎక్కువ. ఫ్రాంక్లిన్ అన్న పేరు హోవర్డ్. చిన్నపుడు ఫ్రాంక్లిన్‌ను కనిపెట్టి చూచేవాడు. ఒకసారి వాళ్ళన్నయ్య పొలంలో పనిచేస్తున్న నాన్నగారితో ఫ్రాంక్లిన్ వ్యానులో ప్రయాణిస్తుండగా, వ్యాను తల్లక్రిందులైపోగా అన్నయ్య తల చిదికింది. మెదడు దెబ్బతింది. దేవుడే స్వస్థపర్చాడు. అతనికి ఉద్యోగం ఇప్పించుటయే కాక ఫ్రాంక్లిన్ కొత్తకారు కొనిచ్చాడు. వాళ్ళన్నయ్య మైరా అనే అమ్మాయిని వివాహమాడాడు. వాళ్ళ ఇంటిని తమ్ముడే ఏర్పరచాడు. ఇద్దరూ కలసి దేవుని సేవ చేసారు. ఆ తర్వాత వ్యాపారస్తునిగా స్థిరపడిపోయారు. మరొక తమ్ముడు శామ్‌ఫోర్డ్ వాల్డెన్. అతనిని జాన్ అని పిలుస్తారు. అతడు కారు ప్రమాదానికి గురై ఎమిరోయ్ ఆస్పత్రి, అట్లాంటాలో తల చిదికినందున వైద్యం పొందాడు. అనుకోని రీతిగా ఆపరేషన్ సమయంలో అతడు మరణించాడు. వాళ్ళ నాన్నగారు స్నానాల గదిలోకి చేరి దుఃఖించసాగారు. ఆత్మలో ప్రార్థించారు. సూటిగా తలకు కప్పిన దుప్పటి తొలగించారు. ఫ్రాంక్లిన్ చూస్తుండగా దేవుడే జాన్‌ను బ్రతికించాడు.

తన జీవితంలో ప్రార్థనాపరుడైన నాన్నగారి ప్రార్థనలో జరిగిన గొప్ప అద్భుతమే జాన్ బ్రతుకుట. ఇది అద్భుత సత్యము. ఎందుకంటే ఫ్రాంక్లిన్ దీనికి ప్రత్యక్ష సాక్షి. క్రీస్తు చేసిన అద్భుతాలు వారి అనుచరులు చేయగలరని చెప్పిన మాట సత్యము.

# అధ్యాయం - 3

## వాల్డెన్ యవ్వనం - ఆరంభ జీవితం
## దేశము కొరకు సేవ

వాల్డెన్ 19 సంవత్సరాల వయస్సులో అమెరికా ఆర్మీలో సభ్యుడయ్యాడు. కాల్పులలో నడుము క్రిందంతా కాల్పుల మచ్చలు మిగిలాయి. చేతిపై కూడా కాలిన మచ్చలుతోపాటు వేళ్ళలోపల మెలికలు పడ్డాయి. ఈ పరిస్థితుల్లో మిలటరీ నుండి తొలగించారు. అప్పటికే కండ్లు దెబ్బతిన్నాయి. అగ్ని తాకిడికి పోయిన కన్నులను తండ్రి ప్రార్ధన వల్ల దేవుడే స్వస్థపర్చారు. ఫ్రాంక్లిన్‌లో తీవ్రమైన భయం ఆవరించింది. అతను దేవుని ప్రేమించి వెంబడించుటలేదు అని గ్రహించాడు. ఈ పరిస్థితి సైతాను తనను చంపాలనే ప్రయత్నంగా గ్రహించాడు. దేవుని సంకల్పం చొప్పున పిలువబడినవారికి సమస్తము సమకూడి జరిగేది నిజము (రోమా 8:28).

ఫ్రాంక్లిన్ దేవునివైపు తిరగాలని, దేవుని చిత్తం అతనిపై ప్రత్యేకంగా ఉందని గ్రహించుట నారంభించాడు. ఇప్పటికి దేవుని వాక్యాన్ని వినడానికి ఆయన స్వరం కోసం కనిపెట్టుట నేర్చుకొనుట నారంభించాడు. ప్రమాదాలు, గాయాలలో 2 నెలల తర్వాత మరలా ఆర్మీలో చేరి యేసుగూర్చి చెప్పుట నారంభించాడు. కష్టించి ఇచ్చిన పని చేయుటకు నమ్మకంగా చేయుట నేర్చుకున్నాడు. ఒక రోజు ఫోను చేస్తుండగా కొందరు కారులో నుండి దూకి ఫ్రాంక్లిన్ ముందుగా నిలిచారు. 'ఇదిగో సైనికుడా నీపనేమి?' అని అరిచారు. "నాకీ రోజు పనిలేదు" అన్నాడు తెలియని రీతిగా. వారంతా ఆర్మీ ఆఫీసర్లు. రెండు తప్పులు జరిగిపోయాయి. వారికి సెల్యూట్ చేయకపోవుట, మరియు నాకు పనిలేదని చెప్పుట. అదేరాత్రి ఒక ఆఫీసరు వచ్చి నీవు ఆరోగ్యంగా పని చేయలేవని నీ గుర్తింపు కార్డు తెల్పుతుంది. గనుక రాత్రంతా మేల్కొని వెన్నెల రాత్రిలో పనిచేసే సైనికుల మధ్య నిలిచి వారు పనిచేసే రీతిగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఆ తర్వాత రోజు ఆఫీసరు మరలా వచ్చి ఆ ఆవరణమంతా గడ్డి కోయాలని మిషను అందించాడు. బరువు ఎత్తలేనని, కాలు కాలిందని తెల్పినా పట్టించుకోలేదు. ప్రభువు కృపలో కాలు ప్రార్ధన ద్వారా పూర్తిగా స్వస్థత పొందింది. సరిగ్గా పని చేయలేకపోవుట ఆఫీసరు గమనించాడు. ప్రభువు సేవకులు కష్టాలు సిద్ధపరచాయి. అతని విశ్వాస జీవితము ప్రార్ధనానుభవాలనుబట్టి తోటిసైనికులు వచ్చి ప్రార్ధన చేయమని అడిగేవారు. ఎవరికీ చెప్పకుండా చాటుగా బయట ప్రాంతానికి వచ్చి ప్రార్ధన చేసుకొనేవాడు. చాలా దుఃఖంతో దేవుని ప్రార్ధించేవాడు. "ప్రభువా, సైనికునిగా నన్ను ఈ ప్రాంతం నుండి బయటకు తెస్తే నిన్ను సేవిస్తాను." ఆ రాత్రి ప్రభువు దూత తన పడకగది చేరి లోపల వ్యక్తితో మాట్లాడినట్లు "నిన్ను బయటకు రప్పిస్తాను" అని అభయమిచ్చింది.. కొన్ని రోజులలోనే వైద్యరీత్యా అనర్హత కల్గినవాడిగా ఆర్మీలో సైనికుగా తొలగించారు. అది దేవుని నిర్ణయమే.

# అధ్యాయం - 4

## దేవుని నుండి దూరంగా పరుగెత్తడం

### గమ్యంలేని దిశ వైపుగా పయనం

దేవుని వెంబడిస్తానని మాట ఇచ్చిననూ డబ్బు అవసరమని లోకాశలలో చిక్కుకున్నాడు. దేవునితో చేసిన శపధాన్ని ఉపేక్షించాడు. ఆర్మీనుండి తిరిగి వచ్చిన తర్వాత ఫ్రాంక్లిన్ ప్రతిభావంతుడైన ఇల్లు కట్టించు ఉద్యానములో రాణించగలడు గనుక డబ్బు సంపాదించాలని 50 మంది పనివారితో ముమ్మరంగా పనిచేయిస్తున్న రోజుల్లో, పెద్ద ప్రమాదము ఎదుర్కొన్నాడు. వాళ్ళ అమ్మ మంచి టిఫిన్ పెట్టి భోజనము పేకెట్టు అందించగా ట్రక్కుపై వెళ్ళుచుండగా ట్రక్ మొత్తం తిరగబడింది. ఊహ తెలిసేసరికి ఆస్పత్రిలో ఉన్నాడు. బలమైన గాయలతో అసహాయునిగా రోదిస్తున్న సమయంలో క్రీస్తు మెల్లగా అతని పడక చేరాడు. మధురమైన స్వరంలో "ఫ్రాంక్లిన్ నీవు మూడుసార్లు నాతో శపథము చేసి నా సేవకుగా ఉంటానని ఉల్లంఘించావు." ఈ మాటలు విన్న వెంటనే పశ్చాత్తాపంలో కుమిలిపోయాడు. దేవుని క్షమాపణ కోరాడు. బ్రదర్ పాస్కల్ సోదరుడు ఆస్పత్రికి వచ్చి స్థానిక డాక్టరుగారైన వార్‌లాక్ గారితో సంప్రదించగా ఫ్రాంక్లిన్ జీవితం ఆరు నెలలో ముగుస్తుంది అన్నారు.

ఫ్రాంక్లిన్ చనిపోకముందు ఫ్లోరిడా వంటి ప్రాంతాలు సర్దాగా తిరిగితే మనస్సు బాగుటుందని కూడా సలహా యిచ్చారు. అప్పటికే ఎడమ చెయ్యి పనిచేయుటలేనందున నీలిరంగులోకి మారింది. చేతికి కట్టుకట్టారు. అతని గుండె బలహీనమైనందున ఎప్పుడైనా మరణపాత్రుడేనన్నారు.

గొంతులో ఏదో వాంతి వచ్చిన భావంతో ఆస్పత్రిలో ఆరు నెలలు గడిపాడు. మరణమనే మాట వింటేచాలు భయపడేవాడు. ఒంటరిగా నిద్రించుటకు భయపడేవాడు. ఫ్రాంక్లిన్ తండ్రి శామ్‌గారు కొందరు ప్రముఖులతో ఒక సంఘాన్ని ఆరంభించారు. దాని పేరు "మిడ్‌వే చర్చ్ ఆఫ్ గాడ్."

ఫ్రాంక్లిన్ అమ్మగారు సండేస్కూలు నడిపేవారు. ఇంట్లో ఉన్న ఫ్రాంక్లిన్‌ను తండ్రి, తల్లి వంతులవారిగా చూచుకొనేవారు. ఒక రోజు నాన్నగారు పనిలో ఉండగా ట్రక్కు తీసికొని వారి ఇంటికి సమీపంగా నున్న పాస్టరుగారి దగ్గరకు బలహీన స్థితిలోనే ఫ్రాంక్లిన్ వెళ్ళిపోయాడు. చేయి మరింత నల్లబడింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది. చనిపోతాననే భయం ఆవరించింది. అంతలో పాస్టరుగారు 'ఈ ఫ్రాంక్లిన్ కోసం ప్రార్థించు బాధ్యత మనపై ఉంది' అన్నారు. చర్చిలోని వారంతా గుండ్రంగా చేరి ప్రార్థించుట నారంభించారు. పాస్టరు సాండర్స్ ఫ్రాంక్లిన్ చొక్కా విప్పి గుండెపై చేయి పెట్టిన వెంటనే ఆర్‌లేన్ కిల్లే

పియోనా వాయిస్తూ వెంటనే ఆపివేసింది. ఆమె చాల భక్తిగల స్త్రీ. ఆమె ఫ్రాంక్లిన్ చేతిపై తన చేయి పెట్టి ఆత్మాభిషేకంలో దేవుని ప్రార్థించింది. అతనిని దేవుడు దర్శించాడు.

## నూతన వ్యక్తిగా ఫ్రాంక్లిన్

సేవలోకి ప్రవేశం దేవుడు ఆయన అపార కృపలో పరిశుద్ధాత్ముని ఉనికితో అగ్ని ద్రవరూపంలో ప్రవహించి నడినెత్తి నుండి అరికాలు వరకు ప్రవాహము కాగా ఫ్రాంక్లిన్ మరణించాడని పాస్టరు తలంచారు. ఎందుకంటె గుండె చప్పుడు ఆగింది. దేవుడు అతనికి సంపూర్ణ స్వస్థతతో పాటు నూతన వ్యక్తిగా పూర్తిగా మర్చేసారు. శారీరక ఆత్మీయ స్వస్థత పొందిన ప్రాంక్లిన్ ఆత్మానంద భరితుడై దేవుని నూతన వ్యక్తిగా కీర్తించాడు, ప్రాంక్లిన్ చిన్నతనంలో వేదిక మీద చేరుట, బాప్తీస్మ అనుభవం పొందుట, గతంలో జరిగిననూ ఆ రోజు గ్లాడ్ టైడింగ్ చర్చిలో నిజంగా మారుమనస్సు అనుభవాన్ని పొంది క్రీస్తుకు సమర్పణ చేసికొన్నాడు.

క్రీస్తును శోధించిన సైతాను అతనిని రక్షణానుభవంలో సందేహాలు రేకెత్తించి అలజడి రేపింది. క్రీస్తు సూటిగా సైతానును ఎలా ఎదుర్కోవాలో తెల్పారు. నేను క్రీస్తు అనుచరుడను. ఒకేసారి శారీరక ఆత్మీయ స్వస్థత దేవుడే నాకిచ్చాడు. నా వెనుకకు పో అని గద్దించుట నేర్పాడు. మాములుగా పనిలోనికి ఫ్రాంక్లిన్ పనిలోనికి ప్రవేశించగానే చేతినొప్పి గుండెనొప్పి ఆరంభమయింది. డాక్టరుగారు 5 డాలర్ల మందులుచ్చేవారు. అది కారు కిటికీ గుండా పారవేయడం 5 సార్లు జరిగింది. క్రీస్తు స్వస్థతనిచ్చారని నమ్మాడు. పిరికితనం బదులు ధైర్యం పుంజుకున్నాడు. దేవుని ప్రేమ, కనికరము ఆయనను దేవునిలో స్థిరపరిచి నడిపించింది.

## డాన్సుగదిలో సాక్ష్యము

ఒకరోజు ఒక హాలులో నృత్యం జరుగుచుండగా ఒక అమ్మాయి కన్పించింది. “నాతో నాట్యం చేస్తావా?” అని ప్రాంక్లిన్ అడిగాడు. “నాకు చేతకాదు” అని జవాబిచ్చింది. “అయితే ఎందుకొచ్చావు?” అని అడిగాడు. ఆమె క్రీస్తును గూర్చి వివరించి సాక్ష్యము చెప్పసాగింది. “డాన్సు చేయడానికి ప్రయత్నిస్తానండి” అంటూ ఏదో రీతిగా ఆడింది. సరే, ఆ తర్వాత శనివారం మారలా కన్పించింది. “నీకు స్థలం లేదుకదా ఇక్కడ ఏం చేస్తున్నావు?” అని అడిగింది. ఏదో మొండిగా కోపంగా డాన్సు చేస్తావా అని అడిగి కాసేపు గడిపారు. ఆ తర్వాత వారం మరలా కన్పించింది “ఇదిగో ఈ స్థలంలోకి రావడానికి దేవునికెంత మాత్రం ఇష్టములేదు నీకు తెలుసా అని గద్దించింది. రక్షణ గూర్చి స్థిరత గూర్చి, క్రీస్తులో జీవించడం గూర్చి తెల్పింది. ఆమె ఒక సండేస్కూలు ఉపాధ్యాయుని. బాప్తిస్టు సంఘాల సభ్యురాలు. ఆమె త్రాగలేదు. నృత్యం రాదు, అందుకై రాలేదు. ఆ

స్థలంలో క్రీస్తు గూర్చి సాక్షమిస్తున్న ఈమె భక్తి ఎట్టిది? అయితే ఆమె ఎన్నడూ ఆ ప్రాంతానికి రాలేదట. ఆమె పిన్నికి తోడుగా వచ్చింది, అంతే. ఫ్రాంక్లిన్ ఎందుకో బాగా త్రాగాడు. ఆ తర్వాత ఆదివారం ఆమెను కలసాడు. ఆ తర్వాత విస్కీ సీసాను దైర్యంగా వాళ్ళింటికి తెచ్చాడు. గతంలో ఎన్నడూ ఆ రీతిగా ప్రవర్తించలేదు. ఆ రాత్రి మేడమీద నుండగా పెద్ద అగాధంలోకి, నరకంలోకి పడిపోతున్నట్లు కన్పించింది. ఫ్రాంక్లిన్ బిగ్గరగా అరిచాడు "ప్రభువా రక్షించు" రక్షింపనేరక యుండునట్లు నా హస్తము నా మాట విననేరక యుండునట్లు ఆయన చెవులు మందం కాలేదు (యెషయా 59:1) అతని దోషములే ఫ్రాంక్లిన్ అనుభవంలో అడ్డం వచ్చాయి. నరకము నిజమని తాను స్పష్టంగా దాన్ని చూచానని సాక్ష్యమిస్తున్నాడు.

# అధ్యాయం -5

# దేవునితో పయనం

## దేవుని రాజ్యమును నిర్మించుట

ఫ్రాంక్లిన్ నరకం చూచిన సమయంలో దేవుని ప్రార్థించగా రక్షించిన అనుభవం తర్వాత దేవుని సేవపట్ల తీవ్రంగా ఆలోచించసాగాడు. పేదరికంగల గతాన్ని బట్టి డబ్బు సంపాదించాలనే తపనతో దేవుని సన్నిధికి దూరమయ్యాడని పూర్తిగా గ్రహించాడు. బాల్య దినాలు చాలా అపురూపమైనవని తలంచాడు. భక్తిగల తల్లదండ్రుల ప్రార్థనా జీవిత విలువల పట్ల అవగాహన కల్గింది. ఆ స్థితిలో నున్నను సంతృప్తి కల్గియుండుటకు నేర్చుకొంటున్నానని పౌలు అన్న మాట నమ్మాడు (ఫిలిప్పీ 4:10-13). అప్పటికి 24 లేదా 25 సంవత్సరాల వయస్సులో స్వస్థత పొందిన చర్చి పాస్టరు సాండర్సని గారితో తన సంపూర్ణ సేవ జీవిత నిర్ణయాన్ని తెలిపాడు. గతంలో ఇళ్ళు కట్టించే కాంట్రాక్టు 3 సంవత్సరాలు చేయవలసియుండగా అన్నయ్య హోవర్ట్‌కు అప్పగించి పాస్టరుగారి వద్ద పసిపిల్లల పాలనకు ఒప్పుకొని దేవుని సేవ ఆరంభించాడు. క్రమంగా యవ్వనస్తులకు పాస్టరుగా నియమితుడై ఏకాంత ప్రార్థన, దేవునిలో సన్నిహితుడై ఎడతెగని ప్రార్థనలో యువతను క్రీస్తు చెంతకు నడిపించుటలో సమర్థుడయ్యాడు. త్వరలో 45 మంచి యువకులు క్రీస్తును వెంబడించారు. విధేయత అభిషేకాన్నిస్తుందని అనుభవం ద్వారా గ్రహించాడు. మనపై చెరగని చిరునవ్వు పట్టుదల దీక్ష ఉండాలి. ఆరంభంలో తపన అంతం వరకు ఉండాలి.

ఫ్రాంక్లిన్ అట్లాంటాలో బిల్డింగు నిర్మించే పని చేసేవాడు. కానీ దేవుని పని చేయాలని నిర్ణయించుకొన్నాడు. అతను తల్లి గర్భంలో ఉన్నప్పుడు తల్లిదండ్రుల అభిషేకాన్ని బట్టి గర్భంలో గంతులు చేసేవాడట.

దైవభక్తుడైన చంబక్‌గారు ఆ దినాల్లో టెంటులో ఉజ్జీవ సభలు నిర్వహించేవారు. అభిషేకంలో కూడిన గొప్ప విశ్వాసం గూర్చి ఆయన ప్రసంగించేవారు. ఫ్రాంక్లిన్ ఆ చోట ఇద్దరు బాప్టీస్టు ప్రసంగికులను చూచాడు. పరిశుద్ధాత్మని గూర్చి అతను సాక్ష్యమిచ్చాడు. దేవుని సన్నిధి సమృద్ధిగా నిలిచింది. వార్తాపత్రికలవారు జరిగిన అద్భుతాలు వివరించాలని ఆ స్థలాన్ని చేరారు. ఫ్రాంక్లిన్ ప్రత్యక్ష ప్రార్థనా సమయంలో భక్తుని అభిషేకంతో ఒక్కరినీ తలపై చేతులుంచి ప్రార్థించటానికి ఫ్రాంక్లిన్ వార్తలకెక్కుటకు ఇష్టపలేదు. "ఈ రాత్రి అభిషేకం ఆశిస్తున్నావా ముందుకురా" అనే స్వరం విన్నాడు.

ఇద్దరు బాప్టిస్టు పాస్టర్లతో కలసి ముగ్గురు ముందుకు చేరి ప్రార్థన అందుకోగా

వారిద్దరూ ఫ్రాంక్లిన్‌తో స్పష్టంగా తెల్పారు. "ఇదిగో అభిషేకం పొందింది నీవే, గ్రహించు" గొప్ప ఆత్మాభిషేకంతో నింపబడిన ఫ్రాంక్లిన్ కళ్ళు తెరిచేసరికి నల్లవారున్న వరుసలో ఒకే ఒక తెల్లవాడను, ఫ్రాంక్లిన్ నిలిచాడు. అన్యభాషలలో ప్రార్థించ సాగాడు. ఆ రోజు పూర్తి ఆత్మాభిషేకంలో దేవుని సేవ ఆరంభించిన గొప్ప తరుణం ప్రభావితమైంది. ఫ్రాంక్లిన్ తన 50 పూర్తి సేవా సంవత్సరాలు నిండిన సందర్భంలో సంబరంగా వేడుక జరిపారు. అది 2007 నవంబరు 23 శనివారం. వాళ్ళ నాన్నగారు నిర్మించిన రాళ్ళ వేదిక ప్రప్రథమ కీలక స్థానంగా నిర్ణయించాడు.

## ఫ్రాంక్లిన్ మొదటి ప్రసంగం

ఫ్రాంక్లిన్ సేవలో యువతకు పాస్టరుగా సాండర్స్ గారిచే నియమించబడిన తర్వాత ప్రసంగాలు చేయలేదుగానీ ఎందరో యువకులను వ్యక్తిగత సేవలో ప్రభావితం చేస్తూ సేవ చేయసాగాడు. అవి చాలా విజయవంతంగా ఉండేది. ఒకసారి సాడర్స్ పాస్టరుగారు చర్చి ఆవరణంలో ఒక ప్రతిపాదన చేసారు.

"ప్రజలారా, మనము ఉజ్జీవాన్ని ఎదుర్కోదలచాము. విచ్చేసిన ప్రముఖ ప్రసంగీకులతోపాటు మన ప్రాక్లిన్ ఒకరోజు వాక్యాన్ని బోధించుటకు నిర్ణయమయింది. ఏ రోజు సాక్ష్యం చెప్పాలో పాస్టరు తెలుపలేదు గానీ "ప్రతీ రోజుసిద్ధపడి ఉండాలి. ఏదో ఒకరోజు చెప్పాలి. జాగ్రత్తగా కనిపెట్టుకో" అన్నారు. ఆ సమయంలో పరిశుద్ధాత్ముడు ఫ్రాంక్లిన్‌తో మాట్లాడసాగాడు.

"ఆదివారం రాత్రి నీవు మాట్లాడవలసి ఉంది." ప్రార్థనలో ఎక్కువ సమయం గడపాలని నిర్ణయించుకున్నాడు. సంఘమంతా ఖాళీగా ఉంది. ఉపవాసంలో ఆవారమంతా ప్రత్యేక గదిలో చేరి ప్రార్థించాడు. చూపరులను ఆకర్షించాలనే విశ్వప్రయత్నం ప్రతి యవ్వన పాస్టరుకు ఆసక్తి ఉంటుంది.

దేవుడు తన సేవకులను ప్రముఖులుగా ఆకర్షించుటకు నిలబెట్టరు గానీ దేవుని వాక్యాన్ని ఉన్నదున్నట్లు సూటిగా బోధించి వారి హృదయాల్లో వాక్యం హత్తుకోవాలనీ, నశించిపోవువారు ఆత్మీయంగా రక్షింపబడాలి. వారి సేవ డబ్బుకు, ఘనతకు, పేరుకు కానేరదు. దేవుని రాజ్యం కార్యనీతితో నిండినది, పవిత్రత పూరితమైనదిగా ఉండాలి. విధేయతలో అద్భుత స్వస్థతలు పొందగలరు. ఆత్మలు దైవరాజ్యానికి సిద్ధపాటు కాగలవు. చివరకు ఫ్రాంక్లిన్ బోధించే ఆదివారం రానే వచ్చింది. అనేకమంది స్నేహితులు స్వకీయులంతా వేంచేసారు. ఫ్రాంక్లిన్ ఉపవాసంచేత నీరసించిపోయాడు. అతనికేమి చెప్పాలో సందేశం తనలో తదని భావించాడు. ఏమి చెయ్యాలో తోచలేదు. అప్పటికే జనాలతో హాలు నిండింది. పాటలు ఆరాధనలో హోరెత్తిస్తున్నాయి. తన గదిలో పడక మోగిరించి ప్రార్థించసాగాడు. ఎవరో గదిలో ప్రవేశించి లైటు వేసారు. కళ్ళు తెరచి చూస్తే

ఆ గదిలో ఎవరూ లేరు. అంతలో తెల్లని దేవదూతను చూచాడు. బైబిలు తెరువబడి ఉంది. "దేవుని కృప వారందరిపై నిలిచింది" (తీతు 2:11).. ఇదే ప్రసంగ వాక్యంగా వాల్టెన్ గ్రహించాడు. నీరసంగా ఉన్న వాల్టెన్ కారు దిగి ప్రసంగ వేదిక చేరుటకు చాల శ్రమపడ్డాడు. నెమ్మదిగా వెనుక బెంచీలో దగ్గర నిలబడ్డాడు. పాస్టరుగారు వేదికనుండి కేక పెట్టారు" ఇదిగో ఫ్రాంక్లిన్, 'నీ సమయం వచ్చేసింది. వచ్చి వాక్యాన్ని చదివించాలి" అన్నారు. "మన మధ్య యవ్వనుడైన ఫ్రాంక్లిన్ ఉన్నాడు ఈ దినము ఆయనే ప్రసంగిస్తారు" అన్నారు.

ఎన్ని గంటలు ప్రసంగించానని ఫ్రాంక్లిన్ తలంచాడు. పాస్టరుగారు నీవు పదహారున్నర నిమిషాలు మాట్లాడావు అన్నారు. రక్షింపబడినవారిని వేదికకు ఆహ్వానించాడు. అనేకులు ముందుకు వచ్చారు. పరిశుద్ధాత్మ నింపుదలలో గంభీరమైన దేవుని ఉనికిని అందరూ అనుభవించుటవల్ల ఫ్రాంక్లిన్ ప్రప్రధమ ప్రసంగాలు ఫలభరితమైనది. ఎవరి కొరకు చెప్పుచున్నాడో ఫ్రాంక్లిన్‌కు సరిగా అర్థం కాలేదు గానీ వెంటనే అతనిలో చైతన్యం కల్గింది. లేచి నిలబడ్డాడు. మొదటిసారిగా ప్రవచనాత్మకంగా ఫ్రాంక్లిన్ నోరు విప్పబడింది..

ప్రసంగానికి వినడానికి వచ్చిన వారిలో ఒకరిని చూపించి, ఆయన హృదయాలోచనలన్నీ ఫ్రాంక్లిన్ బయలుపర్చసాగాడు, ఆ వ్యక్తి పరుగున వేదిక చేరి, రక్షణానుభవాన్ని పొంది ఆ తర్వాత దేవుని సేవకు అతని జీవితాన్ని సమర్పించాడు. రెండవదిగా మరొక స్త్రీకి దేవుడిచ్చిన వాక్య సందేశాన్ని అందించాడు. ఆత్మవరాలను గూర్చి అనుభవంలో ప్రప్రధమంగా కోల్‌గారి సమక్షంలో ఇద్దరికి ప్రవచనం తెల్పి క్రొత్త సేవను ఫ్రాంక్లిన్ ఆరంభించాడు.

అది క్రొత్త మార్గాలు దైవసేవకై తెరువబడుటకు ఆరంభమైనది. కొందరు ఫ్రాంక్లిన్ సేవలను వాడుకొనని కారణం ఏమనగా ఈ వరాలను సరియైన పద్ధతిలో వాడుట లేదనియే. అసలు రహస్యం ఏమనగా గొప్పవారు, పేదవారు, పడుచువారు, వృద్ధులు, వారి హృదయాలోచనలు నిర్భయంగా ప్రభువు తెల్పిన రీతిగా బయటకు తెల్పుట. వారికి నామోషీగా భావించేవారు. ఇతరులందరి ముందు బహిరంగంగా వారి జీవిత విషేషాలు బయలుపడుటకి ఇష్టంలేదు. అతను అపొస్తలుడుగా దేవుని పిలిచాడని అర్థం కాసాగింది. కోల్‌గారు చెప్పిన ప్రవచనం తర్వాత ఆయన పాదాల చెంత చేరి దేవుని గూర్చి నేర్చుకోవాలని ఫ్రాంక్లిన్ భావించాడు. కోల్‌గారు ఇంటికి వచ్చి ఫ్రాంక్లిన్‌ను ప్రశ్నించాడు.

ఇళ్ళు కట్టగలవు గానీ దేవుని రాజ్యాన్ని కట్టుట నీకు తెలుసా? ఆలోచనలో పడ్డాడు. రక్షింపబడుట ఆ తర్వాత ప్రసంగించుట ఆరంభించాడు గానీ వరసగా 3 పూర్తి గంటలు

ఆయన చెప్పిన హితబోధ తన జీవితంలో మర్చిపోడు. కోల్‌గారిని తరుచు కలుస్తూ నూతన సందేశాలని వినసాగాడు. దేవుడు ఇచ్చిన ఆత్మీయ వరాన్ని బట్టి వ్యక్తుల్లో బలహీనతలు తెల్పి సరిచేసికోమని చెప్పుటవల్ల అద్భుత స్వస్థతలు ఆరంభించాయి.

ఫ్రాంక్లిన్‌లో గల ప్రత్యేక వరం, స్వస్థత ప్రార్థనలు, ప్రసంగాల వివరాలన్నీ చుట్టు ప్రక్కల వారికి పాకాయి. అనేకులు ఆయన బోధలు వినుటకు రాసాగారు. అందరూ పిలుచుచున్నారనే ఆనందం కల్గింది. అంతలోనే ఒకసారి ఒక సంఘంలో పాస్టరుగారి బలహీనత గూర్చి హెచ్చరించాడు. “భర్తలేని సమయంలో ఇంటిలో అతని భార్యలతో పరిచయంలోకి దిగాడు.” ఒక పాస్టరు గూర్చి బహిరంగంగా తెల్పుట అతని సేవకు ఆటంకమయి ఎవరూ ఆహ్వానించడానికి సాహసించలేదు. ఫ్రాంక్లిన్ ఈ సైతాను నిరుత్సాహాలన్నీ లక్ష్యపెట్టక క్రీస్తువైపు చూస్తూ సాగిపోయాడు.

ఆ తర్వాత 20 సం॥ గడిచాయి. ఒకసారి ఆస్పత్రిలో పాస్టరుగారిని దర్శించాడు. ఆయన దుఃఖములో “ఫ్రాంక్లిన్, సేవలో నీకున్న జ్ఞానాత్మవల్ల నాకు రాగల శోధన తప్పించావు. ఆ పరిస్థితుల్లో నేను గ్రహించలేదు. నా సేవను కాపాడావు. నేనా రోజుల్లో శోధనలో పడేవాడిని. స్పష్టంగా చెప్పి నన్ను కాపాడావు. వందనాలు” అని చెప్పాడు. ఫ్రాంక్లిన్‌కు మరుపురాని వ్యక్తులలో మరొకరి పేరు రాల్ఫ్‌బూత్‌గారు. ఆ తర్వాత నా సోదరుడు జాన్‌కి మామగారయ్యారు. జాన్ భార్య పేరు జెరాల్డిన్. వారు ఫ్రాంక్లన్ సేవకు చాల మంచి ఆత్మీయ సలహాలిచ్చి ఆత్మీయంగా బలపరచారు.

# అధ్యాయం - 6

## వివాహము, బాధ్యతలు

### ఫ్రాంక్లిన్ జీవిత భాగస్వామి

ఫ్రాంక్లిన్ జీవిత భాగస్వామిని దేవుడే దర్శనంలో చూపుట ఫ్రాంక్లిన్ గతంలో ఒక హాలులో నృత్యము చేయడానికి ప్రత్నించి క్రీస్తు కొరకు సాక్షమిచ్చిన స్త్రీ పేరు కారలీన్. 4 పూర్తి సంత్సరాలు ఆమె ఫ్రాంక్లిన్‌కు కనిపించలేదు. ఒకసారి దర్శనంలో ప్రభువు విపరీతమైన జనాల మ్మేళనాన్ని చూచాడు ఆందరికీ సువార్త బోధిస్తున్న ఫ్రాంక్లిన్ దృష్టిలో తనతో డాన్సుచేయ ప్రయత్నించిన స్త్రీ స్పష్టంగా కనిపించింది. ముఖం సరిగ్గా గుర్తించలేదు "ప్రభువా ఇది యేమి?" అని అడిగాడు,

ఆమెయే నీకు భార్య, అందరి వంటిది కాదు. అందరిలో కూర్చున్ననూ ఆమె నీలోని ఆశయాలతో పూర్తిగా ఏకీభవించు తోడు. దయ్యాలను వెళ్ళగొట్టు వేళలో, రోగులను బాగుచేయునపుడు దేవుని పేర ఏమి చేసిననూ నూటికి నూరు శాతం నన్ను నీ సేవను సమర్థించు స్త్రీ నీ భార్య. ఇద్దరుముగ్గురు ఏకీభవించినపుడు నేను మీతో ఉంటాను. నీ పోరాటాల్లో ఎదుర్కోనే యుద్ధాల్లో ఆమె నీకు తోడుగా ఉంటుంది. నీవు చూస్తున్నపుడు ఆమె తలవంచి నీ కోసం ప్రార్థించుట నీవు గమనిస్తావు. నీవు దివ్యంగా నీ జీవిత గమనంలో సాగిపోగలవు.

ఈ దర్శనం చూచాక ఫ్రాంక్లిన్ అంత తీవ్రంగా ఆలోచించలేదుగానీ, ఆ ఆదివారం మధ్యాహ్నం దేవుని నడిపింపు ద్వారా "కారులో ఎక్కి ప్రయాణం ఆరంభించు" అని చెప్పారు. అతని వద్ద అప్పటికి కారు లేదు. అతని సోదరుని కారులో బయలుదేరాడు. అంతలో కారు చాల వేడెక్కింది. ఆవిర్లు వచ్చేస్తున్నాయి. లాతగాన్ విల్లి చేరారు. ఆ కారు ఆగిన చోటలో ఒక షాపు ఉంది. ఆ షాపులోనికి ప్రవేశించాడు. ఆ షాపు యజమాని ఆప్యాయంగా ఆహ్వానించాడు. "బోధకులు విచ్చేసారు రండయ్యా" ఎలాగున్నారు?" ఫ్రాన్సిస్‌గారు ఎన్నడూ ఆయన్ను చూడలేదు. వారంతా పొగాకు నములుచూ దగ్గరున్న ఇసుక కుండలో ఉమ్మి వేస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉజ్జీవం గూర్చి చర్చిస్తున్నారు.

"మీ దగ్గర డేరా ఉందా?" అని వాళ్ళంతా అడిగారు. మేమే అంత సిద్ధపరుస్తాము. మీరు వచ్చి సువార్త బోధించి ఉజ్జీవించునట్లు మా కొరకు దేవుని వేడుకోవాలని అడిగారు. వీలునుబట్టి చూస్తానని చెప్పి వెళ్ళిపోయేముందు కారు చల్ల బడిందోలేదో పరీక్షించాడు. అద్భుతంగా కారు ఇంజను చాల మంచి స్థితిలో ఉంది. ఇది దేవుని పని ఆ తర్వాత ఫ్రాంక్లిన్ అతని స్నేహితుడైన రెవ. మాల్టెన్‌గారి వద్ద డేరా ఉందని తెలిసి అడిగాడు.

40X40 కొలతలు గలది. దేవుని చిత్తంతో కారు వెడెక్కినపుడు ప్రార్థన కొరకు అడిగిన అనామకుల అభ్యర్థన మేరకు అదే ప్రాంతంలో ఉజ్జీవ సభలు జరిపించారు. మొదటి రోజుననే అనేకులు రక్షణానుభవం పొందుట స్వస్థతలు సైతాను నుండి విడుదల పొందారు.

ఒక రోజు 21 మంది వేదిక ముందు నిలిచి వారి జీవితాలు దేవునకి సమర్పించారు. ఒకరోజు మీటింగు ఆరంభంచక పూర్వము కొంచెము ముందుగా డేరా చేరి ఫ్రాంక్లిన్ ఆశ్చర్యపడు అనుభవం పొందాడు. "కారోలీన్, అతని తండ్రి, అన్న వచ్చారు. జలుబు వల్ల కారులోనున్న కారొలిన్‌ను చూపించారు. నేను వెళ్ళి ఆమెను ఒప్పించి లోపలికి రప్పించగల్గితే ఆరాధనలో ఆనందాన్ని పొందగలదు" అని చెప్పి ఆమెను సమీపించాడు. ఆమె లోపలికి వచ్చి ఆరాధనలో పాల్గోనుటను సంతోషించాడు. మరోసారి దారిలో షాపు దగ్గర కనిపించినప్పుడు మీటింగులకు ఆహ్వానించాడు. ఎంతో ఉజ్జీవంతో మీటింగులు నిర్వహించాడు. కారోలీన్ బంధువు గుండ్రని డేరాను అప్పుగా ఇచ్చాడు. కారోలిన్ సంతోషంగా మీటింగులలో పాటలు పాడసాగింది. క్రమంగా ఫ్రాంక్లిన్ ఆమెను వివాహం చేసికొని ఇప్పటికి 45 సంవత్సరాలు. వివాహ జీవతం విజయవంతంగా కొనసాగిస్తున్నారు. దేవుడు చూపిన స్త్రీ, ఆయన చిత్తంలో వివాహము ఎన్నడూ విజయాల్ని చవిచూస్తాయి. ఎన్నో చేదు అనుభవాలు డబ్బు లేమి ఇబ్బందులు, లేమి, వాటన్నిటిలో ఒక్క మాటమీద ఉండేవారు.

కారొలీనా బైబిలులో రూతు జీవితం వలె నమ్మకంగా భర్తను వెంబడించింది. కారోలీనాను వివాహం చేసికొనుటకు ముందుగా ఫ్రాంక్లిన్ ఆమెతో చాలా వివరంగా మాట్లాడాడు. "చూడు కారోలీన నీవొక దైవ పరిచారకుని వివాహం చేసికుంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాలి. ఎన్నో బాధలు పడాలి. అందరివలె గొప్ప ఇళ్ళు, సంపదకు దూరం కావాలి." ఆమె జవాబు ఫ్రాంక్లిన్‌ను సంతృప్తితో ఆనందిప జేసింది. "ఎంతో కాలముగా ఒక మినిస్టరునే పెండ్లాడాలని ప్రార్థించాను అన్ని కష్టాలలో సుఖాలతో నీతోపాటే నేను సంతోషంతో భరిస్తాను" అంది.

పెండ్లికి ముందు, ఒకరి సంఘానికి కొకరు హాజరయ్యేవారు. ఫ్రాంక్లిన్ సంఘం అభిషేకము కల్గిన పరిశుద్ధ వ్యక్తుల నిలయము స్త్రీలు అణకువతో తగిన స్రాధారణతో ఎర్రని లిప్‌స్టిక్ వంటి వాటికి దూరంగా నిరాడంబరంగా ఉండేవారు. ఫ్రాంక్లిన్ కోరుకున్న స్త్రీ కారొలీనా. ఎర్రని జోళ్ళు, ఎర్ర లిప్టిక్‌తో చర్చికి రాగానే కొందరు జి జి బెల్ అనుచరురాలు వచ్చింది అంటూ గుసగుసలు ఆరంభించేవారు. ఫ్రాంక్లిన్ వినీవినట్టుగా కాబోయే భార్యను నొప్పించాలనుకోలేదు గనుక ఉపేక్షించి ఊరుకున్నాడు.

పరిశుద్ధాత్మ కుమ్మరింపుతనం కారొలీనాకు లేదు. ఒకరోజు బాబ్‌కోల్‌గారి

సంఘములో పరిచర్య చేయు సమయంలో ఆత్మాభిషేకానుభము తాకింది. కారొలీనాకిది క్రొత్త అనుభవం ఆతర్వాత దేవుడే ఆమెతో తన వస్త్రధారణ గూర్చి తెలిపి సరిచేసారు. ప్రతి చిన్న విషయములో దేవునికి దేవుని అనుచరులు ఏరీతిగా జీవించాలనే అంశం గ్రహింపు కల్గి సరిచేయగల సమర్థులు. ఒకరోజు అద్దం ముందు నిలిచిన కారొలీనాతో ప్రభువు సూటిగా మాట్లాడాడు.

“అమ్మా నీకు మేకప్ అవసరత లేదు. నీ అందం రహస్యము సాత్వీకమేనని గ్రహించు. అది నేనిస్తాను. నిన్ను అందంగా నిలుపుతాను చూడు” అన్నారు. దేవుని మాట నెరవేరునట్లు ఆమె సాత్వీకురాలై, పవిత్రాత్మ అభిషేకాన్ని వదులుకోలేదు. కారొలీనా దాని నుండి సహకారిగా సమర్థవంతమైన పనులు చేయగల్గేది. ఆడంబరం ఆమెకు అసహ్యం వెనుక వరుసలో నిలిచి శ్రావ్యంగా పాటలు పాడేది. గతంలో డాన్సు చేయుస్థలానికి ఫ్రాంక్లిన్ రక్షించుట కొరకు ఎన్నడు త్రాగుడు, నృత్యం తెలియని స్త్రీగా మూడుసార్లు ఫ్రాంక్లిన్‌ను కలసి దేవుని గూర్చి ముచ్చటించే అవకాశమిచ్చింది. వారిని ప్రేమించి దేవుని సంకల్పంతో పిలువబడినవారి పట్ల శ్రద్ధ చూపుటకీ అనుభవం చాలు. గొర్రెవంటి కారొలీనా తోడేళ్ళ వంటి త్రాగుబోతుల మధ్యకు ఫ్రాంక్లిన్ మరింత త్రాగుబోతుగా మారక ముందే రక్షణగూర్చి వివరించడానికి దేవుని ప్రతినిధిగా ప్రభువు ప్రేరణలో పంపి ఆయనను రక్షించుట దేవుని సంపూర్ణ ప్రణాళికగా గ్రహించి ఇద్దరూ కలసి స్తుతించారు.

## కెంటకీ గూర్చిన కల మరియు ఉజ్జీవ జ్వాలానుభవం

బాబ్‌కోల్ గారితో ఫ్రాంక్లిన్ చాలా ప్రాంతాలు సంచరిస్తూ సేవ చేయసాగారు. ఒకరాత్రి ప్రయాణం చేస్తుండగా వింతైన దర్శనము చూచారు. ఆ స్థలము గూర్చి వర్ణించగా బాబ్‌కోల్‌గారు ఆ స్థలము నాకు తెలుసు. మీల్స్, కెంటికీ అని సవివరంగా తెల్పారు. బాబ్‌కోల్‌గారు ముందుగా ఆ ప్రాంతం దర్శించి ఉజ్జీవ సభలకు వేదిక సిద్ధపరిచిన తర్వాత ఫ్రాంక్లిన్‌ను రమ్మని తగిన ప్రణాళిక సిద్ధపర్చారు. ఫ్రాంక్లిన్‌కు ప్రభువిచ్చిన దర్శనంలో ఒక చిన్న స్కూలు బిల్డింగులో ఒక గదిలో వసతి ఏర్పరచినట్లుగా చూచాడు. అంతేకాదు, ఒక చిన్న కుటుంబము ఇద్దరు ఆడపిల్లలు కూడా వారితో ఉన్నట్లు చూచాడు. ఆదివారం సండేస్కూలు సమయంలో 28 సంవత్సరాలుగా అట్టి అనుభవం లేనివారిగా నున్నారట. నేటికీ అమెరికా ప్రాంతంలో కొన్ని స్థలాల్లో చాలామంది సండే ఆరాధనలు, సంఘారాధనలు లోటుగా నుండి క్రీస్తు సందేశాలు వినలేని వారిగా నుండుట శోచనీయ స్థితి. ఫ్రాంక్లిన్ అట్టి స్థితిలో వారిని చూచి కనికరపడ్డారు.

ఆదివారం ఫ్రాంక్లిన్ చూచిన చర్చి ఆవరణం చాల సుపరిచితంగా గమనించాడు. అదే దర్శనములో చూచిన రీతిగానే ఉంది. దాని ప్రవేశంలో బొగ్గు గని ఉంది. పర్వత శ్రేణులున్నాయి. కేవలము కలలోనే చూచిన స్థలానికి దేవుడు తిరిగి అతన్ని చేర్చుట

అద్భుతమే. సైజమోర్‌గార్ని, ఆమె ఇద్దరి కుమార్తెలను దర్శనంలో చూచాడు, అయితే పేర్లు తెలియదు. ఒక పరీక్ష పెట్టారు. 20 మంది ఒకే వయసున్న బాలికల గుంపును చూపించిన వారిని గుర్తించగలవా? ఈ దర్శనం దేవుడిచ్చిందేకదా! ఎన్నడూ చూడని వ్యక్తులను చూచి గుర్తించుట అద్భుతముగా అక్కడి వారు గ్రహించి దేవుని దర్శనం గూర్చి ఘనపర్చారు. అక్కడ పిల్లల తల్లి అడిగింది అయ్యా, మీరు చూచిన గది దర్శనంలో ఇదే రీతిగా ఉందా లేదా మార్పు కల్గిందా? అని అడిగింది. వెంటనే ఫ్రాంక్లిన్ పడక స్థానము మారింది అన్నాడు. వెంటనే ఆమె మోకరించి దేవుని ఘనపరుస్తూ "ఎంత గొప్ప అద్భుతము! నేను గతవారంలో ఈ గది పడక స్థానాన్ని మార్చేసానండి" అంది.

బాబ్‌కోల్ గారు ప్రవక్త వారితో సేవచేయు ఫ్రాంక్లిన్ గమనించినదేమనగా ఆ ప్రాంతపు వారంతా విభేదాలు గలవారు, కత్తులు వాడి ఇతరులను బాధిస్తారు. కోల్‌గార్ని చంప ప్రయత్నం చేయగా దేవుడే తప్పించారు. ఈ అనుభవాలన్నీ వివాహానికి ముందుగా జరిగిన సేవాదినాలు. కారొలీనా చాల నెమ్మదిగల వ్యక్తి. ఏనాడూ నిష్ఠూరాలు గానీ, నెపాలు వేయుట చేతకాని స్త్రీ. కొంతకాలానికి వీరికి నిశ్చితార్థం జరిగింది. ఆత్మతో వివాహ ప్రయత్నాలన్నీ ముమ్మరంగా కొనసాగాయి.

## వివాహ ప్రయత్నాలు ఆరంభం

ఆ నవంబరు 23 తేదీ గురువారం సాండర్స్ పాస్టరు చర్చిలో ప్రసంగము పూర్తి అయిన వెంటనే వివాహపు గౌనులో కారొలీనా వేదిక చేరుటతో వివాహ కార్యక్రమము ఆరంభము కావలసి ఉంది. సరిగ్గా 9 గంటలకు కారొలీనా రావాలి, కానీ రాలేదు. 20 నిమిషాలు గడిచాయి. ఆలస్యంగా కారు డ్రయివ్ చేసిన కారొలీనా నాన్నగారి పొరపాటు దీనికి కారణమైంది. ఏది ఎట్లైనా విలువైన మంచి భార్యను ఫ్రాంక్లిన్‌కు అందించినందున అతని మామగారి పట్ల గౌరవం కల్గి యుండేవాడు.

## హనీమూన్ బదులు ఉజ్జీవ సభలకు హాజరగుట

వివాహానంతరము ఫ్లొరిడాలో సర్దాగా ఏకాంతంగా క్రొత్త దంపతులు గడపాలని తలంచారు. అయితే అట్లాంటాలోనే మీటింగులు జరపాలని దేవుని చిత్తమయింది. అక్కడ విశాల ప్రాంతంలో సేవచేస్తున్న స్థలంలో సేవ చేయుటకై పిలుపు వచ్చింది. గతంలో వీరు ఇంటి నిర్మాణంలో కలిసి పని చేసేవారు. ఆ తర్వాత ఉజ్జీవ సభలు ఫ్లొరిడా అని ఆయనే తెల్పారు. గురువారం వివాహమయింది ఆ తర్వాత సోమవారం దేరా సర్దుటకు సేవచేయడానికి ఫ్లొరిడా చేరాడు. ఈ మార్పును చూచిన కారొలీనా ఏమాత్రము సణ గలేదుగాని భర్త ఆశయాలతో ఏకీభవించింది.

# అధ్యాయం - 7

# ఫ్రాంక్లిన్ సంపూర్ణ దైవసేవ

## దేవుడు అద్భుతాలు జరిగేలా చేశాడు

అద్భుతాలు ఆరంభము ఫ్రాంక్లిన్ ఇళ్ళు నిర్మాణంలో చివరిగా కట్టిన ఇల్లు విలియము గారిదే ఆయనే ఆ తర్వాత ఫ్రాంక్లిన్ సేవకు అధికారిగా సలహాదారునిగా పనిచేసారు. భార్య కారొలీనా ఉద్యోగం మానేసింది. ఫ్రాంక్లిన్ దంపతులిద్దరూ సమస్తాన్ని సమర్పించి రోడ్డుపై సువార్త చెప్పుటకైనను సిద్ధపడ్డారు.

అప్పటికి అతని భార్య వద్ద 200 డాలర్లున్నాయి. అదే సొమ్ముతో క్రొత్త సంసారం ఆరంభం చేసారు. డబ్బు లేదుగాని విశ్వాసం మెండుగా నిలిచింది. నాతాన్ బెన్నెట్ గారు లారీ గారికి మేనేజరుగా పనిచేసేవారు. ఫ్రాంక్లిన్ అప్పుడే ఫ్లారిడా చేరారు. లారీగారు మీకెవరైనా తెలుసా? అని అడిగారు. సాంబో గారు తెలుసండి అన్నాడు. దేవుడు తన కిష్టమైన వారికి అవసరాలు తీర్చు సమర్థుడు. సాంబా తల్లి తను నివసించే ఇల్లు వదలి 3 నెలలు వేరే ప్రాంతంలో గడుపుటకు నిశ్చయించినట్లు తెల్పాడు. ఆయన ప్రేమలో మూడు నెలలు ఫ్రాంక్లిన్ అతని భార్య అద్దె లేకుండా ఇంటి నిండా సరుకులు, నీరు వసతి ఉన్న ఇల్లు బహుమతిగా అందించారు. సాంబాగారు పెయింట్ వేయు పనిచేసేవారు. డబ్బు అవసరం కొరకు కొన్ని గంటలు ఆయనతో కలిసి పని చేసి కుటుంబాన్ని నడపించుకున్నారు. అది దేవుని సంకల్పంతో గొప్ప దీవెనగా భావించారు.

క్రొత్త ప్రాంతంలో 3 నెలలు దివ్యంగా గడిపాక, ప్రభువు వాక్కు ప్రత్యక్షమైంది, "లెమ్మా సర్దుకో" అన్నారు. తెలియని రీతిగా నాతాను చెన్నెట్‌గారు ఉద్యోగమిచ్చి డేరాలతో వ్యాపారమిచ్చారు. వారు కారులో వెళ్ళుచుండగా సాంబా తల్లి తరిగి రావడం చూచారు. ఒక దైవజనురాలి సహాయంతో అపార్టుమెంటులో ఉచితంగా ఉండవచ్చునని తెల్పింది. దేవుడే ఆ స్త్రీకి దైవ జనులకు సహాయం చేయునట్లు ప్రేరేపించారు. లారీగారితో కలిసి సేవ చేయుటలో చాల అద్భుతాలను చవిచూచారు. దాదాపు 6000 మంది డేరాలో ప్రార్ధనలకు వచ్చేవారు. చాల సాహసోపేతమైన విశ్వాసిగా లారీ ఫ్రాంక్లిన్‌ను ధైర్య పరిచేవారు.

కొన్నిసార్లు లాగుడు కుర్చీలో వ్యాధితో వచ్చినవారు ఊచకర్రలు పడవేసి గంతులు వేస్తూ దేవుని మహిమ పర్చేవారు, క్రీస్తు ఆ రోజుల్లో చేసిన అద్భుతాలు పరిశుద్ధాత్మ సహాయంలో నేడు చేస్తారన్న వాగ్దానము నెరవేర్చునయే. ఫ్రాంక్లిన్‌కు ప్రయాణించడానికి కారు లేదు. దేవుడిట్లు ఆయన అవసరతను తీర్చాడు. చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.

ఒకసారి ప్రసంగం సమయంలో దూరంగా ఒక వ్యక్తిపై కాంతి విరజిమ్ముతున్నట్లు చూచాడు. నీవు వెళ్ళి ఆ వ్యక్తితో మాట్లాడు అని దేవుని ఆత్మ ప్రభోదించింది. వెంటనే ఆయనను సమీపించాడు. ఆ వ్యక్తి పేరు డెన్నిస్. బాల్ట్ క్లియర్ వాటర్ నివాసి. అతనికి పాత కారులు అమ్ము వ్యాపారముంది. చాలా చవకగా అతను ఒక కారు అంచెలంచెలుగా తీర్చుకొనురీతిగా అమ్మాడు. అవసరతలో సహాయపడింది. అంతేకాదు డెన్నిస్‌గారు ఆ తర్వాత 45 సంవత్సరాలు ఫ్లాంక్లిన్‌గారికి సహత్తరంగా దైవసేవలో గడిపాడు. మంచి స్నేహితునిగా ఉన్నాడు. ఏ అవసరంలో ఉన్నానూ, కారొలీన్ ఫ్రాంక్లిన్ గార్కి అవసరాలన్నీ తీర్చు సన్నిహితులయ్యారు.

## అద్భుత స్వస్థత జరిగింది

ఒకసారి ఒక కాథిలిక్ బాలుడు కాలిలో వైకల్యం కల్గిఉన్నాడు. 8 అంగుళాల తేడాలో అతని కాళ్ళున్నాయి. ఒక కాలు చీపిరికట్ల వలే సన్నగా ఉంది. ప్రత్యేక బూట్లు ధరించాడు. ప్రియులారా, రేపు ఈ బాలునికి స్వస్థతలో ప్రార్థించాలని అశిస్తున్నాను. దేవుడతనికి స్వస్థత నిస్తారు. దేవుడే ఆ కాలుకు శక్తినిచ్చి బాగుచేస్తారు. వాళ్ళనాన్న గారికి సాధారణ బాలుడు వాడు బూట్లు కొనుక్కొమని డబ్బు కూడా ఇస్తాను. అందరము అద్భుతానికై ఎదురు చుద్దామన్నాడు. ఆ తర్వాతరోజు అనేకులు వచ్చారు. స్థలము చాలనందున బయట కూడా నిలబడ్డారు. లారీగారు వేదిక ఎక్కి పాటలు పాడసాగారు. చిన్ని బాలుడేడి? అన్నారు. యేసు నామములో సైతానా నీ హస్తాన్ని ఈ పసిబాలుని నుండి దూరము చేయి. అది చాల చిన్న ప్రార్థన. అది గొప్ప సహవాసంతో నిండింది.

అందరి సమక్షంలో అద్భుతంగా కాలు పెరుగుట నారంభించింది. రెండు కాల్ళు ఒకే పరిమాణంలోనికి వచ్చేసాయి. లారీ నవ్వుతూ ఆ బూట్లు ధరింపజేసాడు. ఆ బాలుడు పరుగెత్తుతూ గెంతుతూ ఆ డేరా అంతా తిరిగేసాడు. 'వెండి, బంగారం నావద్ద లేవు యేసు నామంలో నడువు' అని పేతురు యోహాను అన్నట్లు అద్భుతం జరిగింది. ప్రథమంగా లారీగారి ప్రోత్సాహ సహకారాలలో కెనడాలో మీటింగులు స్వయంగా ఫ్రాంక్లిన్ నిర్వహించారు. బార్కరు గారు, సర్నియా గారు, ఓటేరియో గారు కెనడాలో అద్భుత దైవ పరిచర్య నిర్వహించారు.

# అధ్యాయం - 8

## కుటుంబ సమయం

### ఫ్రాంక్లిన్ వాల్టెన్ కుటుంబ విస్తరణ

ఒకసారి కెనడా మీటింగులు జరిగే రోజులో ఫ్రాంక్లిన్‌కు దర్శనములో నీ భార్యకు కుమార్తె కలుగుతుంది. ఆమెకు సెప్టెంబరు 4వ తారీకు 4, 5 గంటల ప్రాంతంలో సుఖప్రసవము కల్గును. 6 పోనుల 7 ఔన్సుల బరువుంటుంది. ఈ వివరాలన్నీ ఉత్తరము వ్రాసి ఇంటికి తెలియజేసాడు.

ఫ్రాంక్లిన్ అతని భార్య విశ్వాస యాత్రలో నడుస్తూ జీవిస్తూ సాగిపోయేవారు దేవుడు చెప్పిన వివరాలని అతని భార్య తల్లి మాత్రం బాగా నమ్మారు. సరిగ్గా సెప్టెంబరు 3వ తేదీ పాల్ గారితో అట్లాంటాలో ఫ్రాంక్లిన్ మీటింగును జరపదలచారు. ఈరోజు మీటింగుకు రాగలవా? అని అడగగా, నేను వస్తానండి కానీ 3,4 గంటల ప్రాంతంల్లో ఆస్పత్రికి వెళ్ళాలి. నాకు అమ్మాయి పుట్ట బోతుంది కానీ, బరువు 6 పౌనుల 7 ఔన్సులు దేవుడే నాకు తెలియజేసాడు. ఆ తర్వాత మీటింగుకు హాజరయ్యి ఇంటకి వచ్చి, డాక్టరుకు తెల్పి ఆస్పత్రిల్లో తన భార్యను చేర్పించాలని అడుగగా ఆ డాక్టరు అవసరం లేదు, నొానెప్పులకు సమయం ఉంది అన్నారు. డాక్టరు ముందుగా రాలేనన్నారుగానీ ఆస్పత్రిలోనే ఉన్నారు.

ఆ డాక్టరుగారికి దేవుడే దర్శనమిచ్చారు. రెండు వారాలు ప్రసూతి సమయముందని నిర్ణయించిన డాక్టరుగార్కి దేవుని ప్రేరణచే ఆస్పత్రి చేరిన కొన్ని నిమిషాల్లో డెలివరీ రూము చేరి కారొలీనాకు సహాయపడటానికి ఇష్టపడ్డారు. కేవలము దేవుడు తన బిడ్డలకు సహాయపడు రీతి అద్భుతమే. డాక్టరు వార్‌లాక్ గారు దేవుడు ఫ్రాంక్లిన్‌కు తెల్పిన బరువు సరిగ్గా ఉండుట చూచి ఆశ్చర్యంతో దేవుని ఘనపర్చారు. ఫ్రాంక్లిన్ భార్య కారొలీనా ఎంతో సహనం గలది అమ్మా, నాన్నగార్ల ప్రేమ, సహనం, ఓర్పు ఉన్నాయని ఎప్పుడో ప్రశంసిస్తాడు.

ఫ్రాంక్లిన్ బిడ్డ గూర్చి దర్శనమిచ్చిన వివరాలు మరొక దర్శనంలో వివరించారు. నీ కుమార్తె నెవానా చాల ప్రత్యేకమైన బిడ్డగా పెరుగుతుంది. ఒక ప్రత్యేక ఉద్దేశ్యం నెరవేర్చగలదు. దేవుని ఆధిపత్యంలోనె ఉంటుంది. ఒక దైవ సేవకుని పెండ్లాడుతుంది. నిజంగానే ఫ్రాంక్లిన్ కుమార్తెకు తండ్రిపట్ల ప్రత్యేక ప్రేమ అభిమానం ఉన్నాయి. చాల జాగ్రత్తగా కనిపెట్టి చూచుకొనేది. భార్య కారొలీనా మంచి స్త్రీగా దేవుడే బహుమతిగా ఇచ్చారని దేవుని స్తుతిస్తాడు. మొదటి పాప పుట్టిన తర్వాత 6 సంవత్సరాలకు కారొలీన గర్భవతి అయింది. రెండవ సంతానము అబ్బాయి కావాలని ఆశించగా, తెరీసా అనే

అమ్మాయి పుట్టింది. ముందుగా ఆమెగూర్చి దేవుడేమీ తెలుపలేదుగానీ ఒక దర్శనమిచ్చారు. నల్లని జుట్టుతో ఆ పాపను దర్శనంలో చూపించాడు. ఏదో ప్రత్యేకత ఉంటుందని నమ్మాడు. రెండవ పాప పుట్టిన సమయంలో ఫ్రాంక్లిన్ దూరంగా కెనడాలో సేవలోనే ఉన్నాడు. కానీ తల్లి బిడ్డా ఇద్దరు క్షేమమని చూపారు, గొప్ప శాంతి తృప్తినిచ్చారు.

పెద్దమ్మాయికి 15 సంవత్సరాలు, రెండవ అమ్మాయికి 9 సంవత్సరాల వయస్సులో కారొలీనా మరలా గర్భవతి అయింది. మరొకసారి దర్శనములో రెండు సంవత్సరాల బాలుడు తోటలో ఆటలాడుచున్నట్లుగా ఫ్రాంక్లిన్ చూచాడు. వారి నర్సు మరలా అమ్మాయి పుడుతుందని చెప్పింది. దేవుడు అబద్ధమాడుటకు నరుడు కాదు. ఆయన మాట చొప్పున బాబు పుట్టగా అతనికి ఫ్రాంక్లిన్ డెలానొ వాల్‌డెన్ జూనియన్ అని పేరుపెట్టారు. బాబు జ్ఞాపకాలు చాల ఆనందాన్నిచ్చాయిగానీ, కొన్ని భయాన్ని కల్గించాయి. ఒకసారి ప్రమాదము సంభవించింది. ఫ్రాంక్లిన్ జూనియర్ ఆటలాడు సమయంలో పొగ బాంబు పెలింది ఆసక్తితో దానిని ముట్టుకొన్నాడు. ఆ తర్వాత దూరంగా విసిరాడు. అది ప్రేలింది. పొగలో ఊపిరి సలువక ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. వెంటనె ఫ్రాంక్లిన్ అతన్ని పొదివి పట్టుకొని కారులోకి పరుగెత్తాడు. ఆ క్షణంలో ఏంచేయాలో తోచలేదు. మెడవాల్చి పట్టుకొని గాలి నందుకొని ఊపిరి సరిచేసికో వచ్చని భావించాడు, కాసేపటికి ఊపిరందగా మామూలుగా గాలి పీల్చగల్గాడు.

ఫ్రాంక్లిన్ నేడు తన స్వంత బిడ్డలు మానవ సంతతి, పెంచుకున్న వారంతా కలసి ఆనందకరమైన ప్రేమ శాంతితో నిండిన కుటుంబ జీవితాన్ని దేవుడిచ్చారని అందరూ దేవుని స్తుతించి ఘనపర్చుతారు. సంతానము దేవుడిచ్చిన స్వాస్థ్యమేనని నమ్మాడు. ఒకసారి దేరాలో మీటింగు సమయంలో పాటలు పాడు సమయంలో పియానో వేయు వ్యక్తి రానందున అతని ప్రథమ పుత్రిక నెవానా అప్పటికి 12 సం॥ వయస్సు గలది ముందుకువచ్చి చక్కగా ఆలపించింది. ఆమె అక్క పియనో రెండింటిని అందంగా వాయించగల నేర్పరి. నెవానా డోగ్లాస్ నెల్‌సన్ జూనియర్ అట్లాంటాలో నుండి విక్టరీ టెబెర్‌నాకల్‌లో పనిచేస్తున్నారు. ఇద్దరు మగ బిడ్డలకు తల్లిదండ్రులు. ఇద్దరు ఆడపిల్లలు కల్గారు. హేలీ, కార్ల రెండవ కుమార్తె ప్రార్థనాత్మ గలది. ఒంటరిగా ప్రార్థించు వేళల్లో పరిశుద్ధాత్మాభిషేకం వల్ల నృత్యం చేస్తుంది. తల్లిదండ్రులపై అపార ప్రేమ కనపరుస్తుంది. ఆమె స్టీవెన్ గారిని పెండ్లాడింది. ముగ్గురు పిల్లలకు తల్లిగా ఉంది. జస్‌లిన్, కెవర్ మరియు జోర్డాన్‌గారి కుమారుడు ఒక్కడే అయినందున ప్రేమ పొందుటగాదు కాని చాల ప్రత్యేక వ్యక్తిత్వములో అందరికీ ప్రీతిపాత్రుడుగా మెలిగేవాడు. తండ్రికి సేవలో పూర్తిగా సహకరించేవాడు. తన 14వ సంవత్సరంలో ప్రసంగీకునిగా నిలిచాడు. సైతాను ఆటంకాలు ఎదుర్కొని సేవలో కొనసాగుచున్నాడు వెస్కోన్ చర్చి వాల్‌డొస్టాలో నున్నాడు. ఫ్రాంక్లిన్ జూనియర్ మంచి అమ్మాయి వివాహమాడాడు. ఆమె పేరు మైఖెల్.

## సేవకు సైతాను ఆటంకాలు

సైతాను దేవుని సేవకులను హింసించాలంటే వారికి సన్నిహితంగా నుండే కుంటుంబీకులనుగానీ స్నేహితులనుగానీ ప్రయోగిస్తుంది. ఫ్రాంక్లిన్ జీవితంలో గతంలో ప్రమాదం ద్వారా గుండెను బలహీనర్చింది. రెండవసారి వారి అల్లుడు అతని కాళ్ళపై పరుపుగా అతని ఊపిరి 150 సార్లు ఊపిరి ఆగిందని తెల్పాడు. 1993 జనవరి 4 తేదీ అందరూ చేరి ప్రార్థించారు. డాక్టరును దర్శించమని సలహా యిచ్చారు. మరణమంటే భయంలేదు. ప్రార్థన ద్వారా స్వస్థత లభించగలదని నిరీక్షించేవాడు.

ఫ్రాంక్లిన్ కాళ్ళ నరాలు పాడాయి శిధిలావస్థకు చేరి ఎప్పటికైనా మరణావస్థ ప్రాప్తమగునని ఇంటివారు డాక్టరుకు తెలియజేసారు. డాక్టర్లు ఇంటికి రావాలని ప్రయత్నించారు. ఫ్రాంక్లిన్ ప్రార్థించి చెప్పానన్నాడు. అంతలో ఫ్రాంక్లిన్ నాన్న సామ్‌గారి టోపీలో కుమారుడు లోనికి వచ్చాడు "నాన్నా నాకు విశ్వాసముంది. తాతగారి విశ్వసం నీ విశ్వాసం నాలో ఉంది. డాక్టరు సహాయం తీసికొనుట తప్పు కాదు. దీని విషయంలో ప్రార్థనతో దేవుని ఇష్టాన్ని కనుగొందాము" అన్నాడు. అంతేకాదు, "నీవు నా సేవకు తోడుగా బ్రతకాలి." అంతలో అల్లుడు వచ్చి డాక్టరు ఫోను చేసినట్లు తెల్పారు.

"దేవుడు నాలో చెప్పాడు. నీవు చావసిద్ధంగా నున్నావు. అది దేవునికి ఇష్టంలేదు. నేను వచ్చి నీకు సహాయపడగలను" అన్నారు. జోసఫ్ ఆస్పత్రి ఎమర్జన్సీ గదిలో కలుద్దాము అన్నాడు. 1993 జనవరి 5 తేదీ డా॥ ఐజాగిర్రి గారు పరీక్ష చేయుటకు సిద్ధంగా ఉన్నారు. దేవుడు తలంచుకోకపోతే ఆ స్థితిలో 3 గంటలు మాత్రమే బ్రతుకగలడని తెల్పాడు. మానవుడు శ్రమలు పొందక దైవ మానవుడిట్లు కాగలడు. ఈ లోకంలో శ్రమ కల్గును కాని ధైర్యం తెచ్చుకోవాలి.

## మరొక నూతన జీవితం

డాక్టరు పరీక్షచేసి వైద్యం చేస్తున్నప్పుడు ప్రార్థనలో ప్రవచనం లభించింది. ఫ్రాంక్లిన్ తిరిగి బ్రతుకుతారు. ఈసారి తన జీవితంలో పెద్ద సైనికునిగా మారి దైవరాజ్యంలో పాస్టర్లకు పాస్టరుగా సేవలందిస్తాడన్నారు. ఆ తర్వాత క్రముగా కోరుకొన్నాడు. ఆ డాక్టరు ఆత్మపూర్ణుడే. తన 18 సం॥ వయస్సులో పరిశుద్ధాత్మభిషేకం పొందాడు. ఫ్రాంక్లిన్‌ను స్వస్థపర్చునాటికి అతని వయసు 63 సం॥ దేవుని సేవలో ఉన్నాడు. డాక్టరు గారు ఫ్రాంక్లిన్ గుండె జబ్బు బాగుచేయుటకు దేవునిచే నియమితుడయ్యరన్నది నిజము. 18 సం॥ ఎమ్రి ఆస్పత్రిలో పనిచేసారు. అవసరమైన వేళల్లో అతని ఫోను ఎట్లు అందిందీ? ఒక భక్తుడైన బ్రాండ్ షో గారితో మాట్లాడాలని తోచిందట. ఆయన ఫ్రాంక్లిన్ పరిస్థితిని వివరించారు. ఫోను నంబరిచ్చారు.

దేవుడు ఆ డాక్టరు గారితో స్వయంగా మాట్లాడి "నీ ద్వారా నా భక్తుడు బ్రతకాలి. అతని జీవితాన్ని గూర్చి ప్రవచనము తెల్పు ఫ్రాంక్లిన్‌ను బాగుచేయడానికి నిన్ను ఎన్నుకొన్నాను." సరిగ్గా ఫ్రాంక్లిన్ జబ్బు బాగుచేయటకు తన స్నేహితుడైన బ్రాండ్ షో ఏ రీతిగా డాక్టరుగారికి పరిస్థితి తెల్పాడో ఆయనకు గతంలో 4 సం॥ క్రితం లివరు జబ్బువల్ల మరణావస్థలో నుండగా లివరు మార్పిడి లిస్టులో కనిపెట్టు వేళలో అద్భుత స్వస్థత ఫ్రాంక్లిన్ ప్రార్థన ద్వారా అనుగ్రహించారు.

అయితే ఫ్రాంక్లిన్‌పట్ల అద్భుత స్వస్థత ఎందుకు ప్రార్థన ద్వారా జరుగలేదనే ప్రశ్నకు జవాబు దేవుని చిత్తమే. ఆకాశము ఎతైనది ఆయన మార్గాలు మన ఆలోచనకన్నా భిన్నమైనవి. ఎతైనవి మానవ మాత్రులు గ్రహించజాలరు (యెషయా 55:9). చాలాసార్లు దేవుడు మన విధేయతను కోరుట చూస్తాము. ఫ్రాంక్లిన్ దేవుని చిత్తానికి విధేయత చూపినపుడు డాక్టరుగారు ఆత్మపూర్ణుడగుటచే వారిద్దరి విధేయత ద్వారా స్వస్థత దొరికింది (ఆది 22:9-12).

అబ్రహాము పరీక్షలో దూత తెల్పిన మాటనుబట్టి ఇందునుబట్టి నీవు దేవునికి భయపడువాడవని గ్రహించుచున్నాను అన్నాడు. అబ్రహాముకు బలిపశువుని సిద్ధపరచి ఉంచారు అట్లే డాక్టరుగారిని సిద్ధపర్చిఉంచి అద్భుతం చేసారు.

## విశ్వాసికి డాక్టరు అవసరమా?

విశ్వాస ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుంది. ఎందువల్ల? ఫ్రాంక్లిన్ డాక్టరు పర్యేక్షణలో బాగుపడ్డాడు. ఆ డాక్టరు దేవునిచే పంప బడ్డారు. దైవజనుడు. ఆయన యొద్దకు వచ్చు రోగులు ప్రార్థన ద్వారా కూడా స్వస్థపడేవారు. వైద్యం కూడా పనిచేసేది.

ముఖ్యంగా అతని కుమారుడు ఫ్రాంక్లిన్ జూనియర్ "డాడీ మీరు నాకు అవసరము ...!" ఈ మాట ఫ్రాంక్లిన్‌ను ఆలోచింపజేసింది. అప్పుడికే కొన్ని పోరాటాలు శ్రమలు తలనొప్పులు బాధలు, విచారాల వల్ల చాలా గాయపడి ఉన్నారు. అప్పటికే అతని కుమారునికి ఒక బిడ్డకు తండ్రిగా ఉన్నాడు. సైతాను జల్లెడలో జల్లించే స్థితిలో నున్నాడు. ప్రార్థనాపరుడైన తండ్రి అవసరం ఉంది. ప్రభువు కృపను బట్టి ఫ్రాంక్లిన్ స్వస్థపడి తన కుమారునికై ప్రార్థించాడు. పేరు కొరకు దేవుడు ప్రార్థించిన రీతిగా ప్రార్థించాడు.

ఎంతో జయకరమైన సేవ చేస్తున్న ఫ్రాంక్లిన్ కుమారునికి సైతానుతో పోరాటము అధికమైంది. అయినను లోకంలోని వానికంటే గొప్పవాడగు క్రీస్తు మనలో ఉండి అత్యధిక విజయం దయచేయును. ఫ్రాంక్లిన్ బిడ్డలంతా భక్తులే వారి కలయిక ఆహ్లాదంగా ఉండేది.

## తండ్రి మాదిరి

ఫ్రాంక్లిన్ తన బిడ్డలనెన్నడూ కోపగించుకోలేదు. అతి ప్రేమతో చూచేవాడు. తప్పు చేయుట క్షమాపణ అడుగుట తన జీవితంలో బిడ్డలు గమనించలేదు. ఇతరులు ముందు బిడ్డలనెన్నడూ కించపరచలేదు. ఒకవేళ నీకు కోపం ఎక్కువైతే అది చాల్లారే వరకు కనిపెట ట్టాలని వాళ్ళనాన్న శామ్‌గారు తెల్పారు. అంతేకాదు గది లోపలికి ఒంటరిగా తీసికొని వెళ్ళి గద్దించు అని సలహా యిచ్చేవారు. పిల్లలంతా క్రైస్తవ క్రమశిక్షణ గల పాఠశాలలో చదివేవారు. నీకు మంచి క్రైస్తవ కుటుంబము మాదిరిగా నుండే రీతిగా క్రమశిక్షణ గల బిడ్డలు కావాలంటే తల్లిదండ్రులుగా  రోల్ మోడల్ మార్గదర్శకులైన మంచి నడవడి గలవారిగా బ్రతకాలి. బిడ్డలకు త్రాగుడువంటి దురవ్యసనాలకు దూరంగా నుంచాడు. తన బిడ్డకు ముఖ్యంగా స్త్రీని బాధించుట, కొట్టుట తగదని బోధించాడు. బిడ్డలకు ప్రార్థనా విలువలను వివరంగా నేర్పించాడు. దేవుని యందు భయభక్తులు కలిగి జీవిస్తూ, ప్రార్థిస్తూ, బోధిస్తూ, శక్తికి మించిన మార్పుకై దేవుని హస్తాలకు వదలి విజ్ఞాపన ప్రార్థన చేయు బాధ్యత తల్లిదండ్రులదే.

తండ్రిగా ఫ్రాంక్లిన్ నేర్చుకొన్న మరొక సత్యమేమనగా ప్రేమ అనేక దోషాలను కప్పుతుంది, క్షమిస్తుంది. ప్రేమలో క్రమశిక్షణ వస్తే నీ జ్ఞానాన్ని ప్రయోగించినట్లే అది అంత సుళువైన పద్ధతి కాదు గానీ నీవు అడిగిన వెంటనే సహాయపడుటకు దేవుడు సిద్ధంగా ఉంటాడనేది సత్యము. “దైవకృపలోనే పెంచాను. దేవుని చిత్తంలో పొరపాట్లు రానీయక జాగ్రత్తగా దైవభయం కలిగి పెంచానని” ఫ్రాంక్లిన్ సంతోషిస్తారు. గతంలో ఫ్రాంక్లిన్ భార్య పిల్లలు ఈగలు, దోమల బాధలు, వసారాలు లేని స్థితిల్లో బాధపడిన చేదు అనుభవాలతోపాటు మంచి భక్తులు ఇంటికి ఆహ్వానించి ప్రేమలో చూచిన దినాలు మరువరానివి.

# అధ్యాయం - 9

## సూచక క్రియలతో కూడిన సేవ

### సూచక క్రియలు, అద్భుతాలు

ఒక శనివారము నదిలో స్నానం చేయాలని ఫ్రాంక్లిన్ వెళ్ళగా ఆ రోజు విపరీతంగా వర్షం వచ్చింది. అతను గ్రహించలేనంతగా పెద్దదిగా ఉంది. అంత గొప్ప గజ ఈతగాడేమీ కాదు. మూడుసార్లు పూర్తిగా మానిని పోయాడు. ఒకసారి తలపైకెత్తి కళ్ళుతెరిచేసరికి ఒక రాయిపై నిలిచాడు. అది చాలా గొప్ప అద్భుతం. చనిపోవాలసిన ఫ్రాంక్లిన్ దైవాజ్ఞచే అలలు రాతిపై నిలబెట్టుట యోనా చేపకు ఆజ్ఞాపించి కక్కివేసిన అనుభవంగా స్తుతించాడు. దేవుడే అతని జీవితాన్ని రక్షించడు. సమూయేలు, దావీదు వంటి గొప్ప వ్యక్తులను రక్షించాడు. దైవసేవలో ఉపయోగించుకున్నాడు. దేవుడు మనలో ఏదైనా తలాంతును బహూకరించితే అది జాగ్రత్తగా కాపాడగలరు. సంసోను తిరుగట్టిన రాయిపై నిలచాడు. దావీదు ఎన్నో శ్రమలు ఎదుర్కోన్నాడు. అది మన శరీరాన్ని మనస్సును ప్రక్షాళన చేయుట కే. శరీరాశలలో చేసిన పాపము పవిత్రీకరించబడాలి. చివరకు నీవే కావాలి, నీవే చాలును అనే స్థితిలో సంపూర్ణ సమర్పణలో దేవునిపై పూర్తిగా ఆధారపడు స్థితికి రావాలి. అదే దేవుడు కోరేది.

ఫ్రాంక్లిన్ జీవితంలో ఒక అద్భుతముగా పరిగణించగా అనుభవమేమనగా, అది 7వ తరగది చదివే రోజులు అట్లాంటాలో ఓరల్ రాబర్ట్‌గారి మీటింగులు జరిగే తరుణము. స్కూలు పిల్లలందరూ ఆ మీటింగుకు హాజరయ్యారు. అది క్రైస్తవ పాఠశాల గతంలో శామ్‌గారు ఫ్రాంక్లిన్ నాన్న ఎన్నో అద్భుతాలు ప్రార్థన ద్వారా చేయుట ఫ్రాంక్లిన్ చూచాడు. చెవిటివారు వినుట, గ్రుడ్డివారు చూచుట, రోగులు బాగవుట ఇవన్నీ ప్రార్థన ద్వారా జరిగాయి. ఆ రోజు ఒక స్త్రీ మెడమీద పెద్ద గడ్డతో మీటింగుకు వచ్చింది.

అది అర్థగాలను పండ్లసీసా సైజులో ఉంది. ఓరల్ రాబర్ట్‌గారు ప్రార్థించుచూ కళ్ళుమూసుకున్నారు. అద్భుతంగా తక్షణమే ఆ కణితి మాయమయ్యింది. వాళ్ళ నాన్నగారు చేసిన అద్భుతాలకన్నా భిన్నంగా ఉండి అత్యంత ఆసక్తితో ఆశ్చర్యకార్యాన్ని చూచిన ఈ అనుభవం మర్చిపోలేకపోయాడు.

### మరణము నుండి జీవంలోకి ప్రవేశము

ఫ్రాంక్లిన్ బాల్యంలో వారున్న నాలుగు గదుల ఇంటిలో ఒక గది వాళ్ళ అమ్మనాన్న గారి పడకగదిగా ఉండేది. ఏడుగురు పిల్లలో నలుగురు పెద్దవాళ్ళంటే వారు నానమ్మ

అంకుల్ డేవిడ్‌తో కలసి ఆ ఇంట్లోనే నివసించేవారం. చాలా ఇరుగుగా ఉండేది. వర్షంవల్ల మెరుపు వచ్చి కరెంటు బల్బు ఉంది. అది అమ్మ తలను కొట్టుకోగా కరెంటు షాకు తగిలి అమ్మ తక్షణం మరణించింది. ఫ్రాంక్లిన్ ప్రక్కనే ఉండగా దాని ప్రభావం వల్ల ఒక ప్రక్క పక్షవాతం ఏర్పడింది. ముందు భాగం సర్వనాశనమయింది. అందరూ వాళ్ళ అమ్మను చనిపోయిన స్థితి చూచేవారేగానీ ఫ్రాంక్లిన్ స్థితినెవరూ గమనించుకోలేదు.

డాక్టర్లు ఎవరూ దగ్గరగా లేరు. ఆ రోజుల్లో నేటివలె కార్లు లేవు. ఎంతదూరమైన నడిచి వెళ్ళవలసి వచ్చేది. వాళ్ళమ్మ అప్పుడు చివరిగా ఫ్రాంక్లిన్ జూనియర్ గర్భంలో ఉన్నాడు. నేటికి వాళ్ళ నాన్న అమ్మ తలను ఒడిలో పెట్టుకొని ప్రార్థించుట నారంభంచారు. దాదాపు గట్టిగా ఏడుస్తూ అరుస్తూ ప్రార్థించారు. మొరపెట్టారంటే మంచిది. ప్రభూ, నాకు నా భార్య కావాలి నీవే. నాకు తోడుగా ఇచ్చావు. నా బిడ్డలను సంరక్షించడానికి ఆమె చాలా అవసరము. ఆయన కన్నీరు అమ్మ చెంపలపై ధారలా వర్షించగానే అమ్మ ఉలిక్కిపడి లేచి కూర్చుంది. అమ్మ బ్రతికింది. ఆమె పూర్తిగా చనిపోలేదని అందరూ తలంచవచ్చు. ఆమె మరణించిందని చెప్పుటకు ప్రక్కన ఉన్న నేనే సాక్షిని. ఆ తర్వాత డాక్టరు బ్రౌన్ గారి ద్వారా పరీక్ష చేయించారు. ఆ తర్వాత ఆరోగ్యవంతమైన బాబు పుట్టాడు. అది కరంటు తుపాను. అమ్మ తలపైన లైటు పేలిన పొగన నిలచి ఉండేది. తలస్నానం చేసినపుడల్లా ఆ చిహ్నాలు 10 సంవత్సరాలుగా కనిపించాయి.

వాళ్ళ అమ్మ నీతిగల, భక్తిగల తల్లి. పరిశుద్ధులు ప్రార్థనలో బ్రతికింది. అది అక్టోబరు 25, 1994వ సంవత్సరంలో ఫ్రాంక్లిన్‌కు వింతైన కల వచ్చింది. ఒకరోజు రోడ్డుమీద వెళ్తూ దారితప్పాడు. ఎక్కడ నుండి బయలు దేరాడో ఆ ప్రాంతం చేరుకోలేకపోయాడు. ఒక స్త్రీ కన్పించగా, దారి చూపించగలదని ఆశించాడు. ఆమె పెంతుకొస్తు స్త్రీవలె కన్పించింది. “అమ్మా నేకొక దేవుని బిడ్డను ఆయనకు చెందిన వాడ్ని. నన్ను గూర్చి భయపడవద్దు నాకు దారిచూపగలవా?” అని ఫ్రాంక్లిన్ అడిగాడు. ఆమె వెనక్కు తిరిగింది. వెనుక భాగమంతా బట్టలు సరిగ్గా లేవు. ఆశ్చర్యపడే సమయంలో దేవుడు మాట్లాడాడు. చూడు, చాలమంది స్త్రీలు మోసంగా కపటంగా ఉంటారు. చూడు, మీ అమ్మతో పాటు యిద్దరి స్త్రీల వస్త్రాధారణ పరిశుద్ధులుగా, నిజక్రైస్తవులుగా నున్నారుకద!

అతని తల్లి అన్ని విషయాల్లో సామెతలు 31లో కొనియాడబడిన స్త్రీవలె ఉంది. జీవించింది గనుక వాళ్ళనాన్న అడుగగానే నేటికి దేవుడు ఆయన ప్రార్థన ఆలకించాడు. సైతాను శోధించి బహిరంగ ప్రదర్శనకు ఆశ చూపుట ఒక ఉజ్జీవ సభ నిర్వహించు సమయంలో ఫ్రాంక్లిన్ ఒక అనామకుని కలిసాడు. అతడు ఫ్రాంక్లిన్ అద్భుత సేవాకార్యక్రమాలని అభినందిస్తూ, ప్రశంసాపూర్వకంగా తెల్పాడు.

“నేను డబ్బు ఖర్చు పెట్టించుకొని టి.వి.లో రేడియోలోను నీదైవ పరిచర్యను

గూర్చి పరిచయం చేసి పచ్చిసీటీ యిస్తాను" అన్నాడు. "నీవు మేము పిలిచిన వెంటనే ప్రాంతమునకైనా వమానంలో రావాలి. నీకున్న వరాలన్నీ ప్రదర్శించి ప్రార్థించవచ్చు. అయితే పాపము గూర్చి మాట్లాడరాదు నీకు వచ్చే చందా సొమ్ములో 20% మాకిస్తే చాలు" అన్నారు. ఇదే సరిగా మెగా మిలియన్ డాలరు వ్యాపారమా! భక్తుడైన ఫ్రాంక్లిన్ దైవికంగా ఆలోచించాడు. ఇది మనుష్యుడు ఏర్పరిచిన సేవా కార్యక్రమమే. అతను కోరిన సేవ కేవలము దేవుడు పూర్తిగా నడిపించే సేవ. అది పూర్తిగా నడిపించే సేవ. అది పూర్తిగా దేవుని సంపూర్ణ చిత్తంలో సాగాలి. అది దేవుని మాటతో జరగాలి అంతే.

ఒకవేళ వేలకొలది ఉన్నా టెంటులో ప్రసంగించవలసివచ్చినపుడు ప్రభువు స్వరం సూటిగా "నీవీ పరిచర్య వదలి పేదవారైన ఐదుమంది మారుమూల గ్రామంలో వాక్యం కోసం ఎదురు చూస్తున్నారు వెళ్ళు" అని ఆదేశము దేవుడందిస్తే వెంటనే ఫ్రాంక్లిన్ వెళ్ళడానికి పూర్తిగా సంతోషిస్తాడు. అది మా దేవుడు కోరిన మంచి సేవ దేవుని సేవకులకు సైతానుద్వారా మనష్యులచే మభ్యపెట్టి సేవను భగ్నం చేసే విశ్వ ప్రయత్నాలెన్నో ఉంటాయి. ఒకసారి ఒక చిన్న సలహా పాటిస్తే 1000 డాలర్లు ఇస్తానని ఆశపెట్టగా ఫ్రాంక్లిన్ సూటిగా జవాబిచ్చాడు.

అయ్యా నా సేవ నాది కాదు. డబ్బుతో కూడినది కాదు. ఆత్మల సంపాదనయే నాసేవ. డబ్బు సంపాదన కానేరదు. క్రీస్తురాకడ వరకూ నా ధ్యేయ గమ్యము క్రీస్తు నామమున ఆత్మల రక్షణయే.

అందుకే క్రీస్తు చెప్పిన రీతిగా సామాన్యులు వాక్యాన్ని సంతోషంగా అంగీకరించారు. అట్లే ఫ్రాంక్లిన్ కూడా అనేక సామాన్యులను ప్రభువు చెంతకు నడిపించాడు. చదివింది 7వ తరగతి మత్రమే. కాని జోయ్ విశ్వ విద్యాలయములో డివినిటీ డిగ్రీని పొందాడు. ఒకసారి అట్లాంటా అడెల్ అనే ప్రాంతంలో టెంటు మీటింగ్ సమయంలో ఇద్దరు దైవ సేవకులు ఫ్రాంక్లిన్‌ను సమీపించి, మా పట్ల దేవుని చిత్తమెట్లుందో తెల్పండని ప్రాధేయపడ్డారు.

"సరే మీరు ఉత్తర కారొలీనా ప్రాంతం వెళ్ళినచో, నీవు విజేతవు కాలగలవు" అని ఒక వ్యక్తితో తెల్పాడు. రెండవ వ్యక్తితో అలబామా వెళ్తే నీవు జయ జీవితం జీవించగలవు. దేవుడు జ్ఞానాత్మలో తెల్పిన రీతిగా 40 సంఘాలకు బిషప్పుగా అధికారాలు స్వీకరించాడు. రెండవ వ్యక్తి అలబామాలో నిలిచి సేవ చేయకుండా తిరిగి వచ్చేసాడు. దేవుని వాక్కు నెరవేరింది. దేవుని సంపూర్ణ చిత్తంలో చేసే సేవ ఎల్లప్పుడు ఆశీర్వాదంలో విజయం పొందుతుంది. ఏ స్థలమైన ఏ స్థితిలోనైనా దేవుడు చెప్పినట్లు చేస్తే గొప్ప వారికేమీ, పేద వారికేమీ దేవుడు చెప్పిందే చేయాలి. ఏమి చెప్పాలో తెలియనవసరం లేదుగానీ పరిశుద్ధాత్ముడే మన ద్వారా మాట్లాడతారు. పరిశుద్ధత్ముడే గొప్పగా సూచక క్రియలు మహత్కార్యాలతోపాటు ఆత్మల రక్షణకై తోడ్పడతారు.

## ఫ్రాంక్లిన్ సేవ విస్తరణ

అట్లాంటా ఆర్డేలులో దేరాలో ఉజ్జీవ సభలు పూర్తిగాగానే రేడియో ద్వారా సువార్త ఆరంభించాలని ఫ్రాంక్లిన్ తలంచి దీని ద్వారా దూర ప్రాంతాలకు వాక్య పరిచర్య జరుగుతుందని భావించాడు, క్రొత్త దేరా కూడా అవసరమైంది. హొగన్ ఐవే అనే వ్యక్తి బ్యాంకరు. చాలా మంచి వ్యక్తిత్వం గలవాడు. ఏ స్థలములో నున్నను ఆర్థికావసరతలకు ఆయనకు ఫోను ద్వారా అభ్యర్థిస్తే సొమ్ము అందజేసి సహాయపడేవాడు.

ఆయన పరిచయం దేవుడిచ్చిన గొప్ప బహుమతిగా స్తుతిస్తాడు. మరొక మంచి స్నేహితుడు పేరు పీవీ మీల్స్. ఒకసారి అట్లాంటాలో ఒక ప్రాంతంలో ఉజ్జీవ సభలు జరుగుచుండగా పరిచయమైన వ్యక్తికి థామ్సన్ అనే స్నేహితుడు పీవీగారు. అసెంబ్లీ ఆప్‌గాడ్ సంఘమునకు చెందినవాడు. అద్భుతము జరిగిన అనుభవంతో పరిచయం కాగా వారి సంఘానికి అతిధిగా ఉంటూ ఫ్రాంక్లిన్ వీరందరి ప్రేమను పొందేవాడు.

## దేవుడు వెళ్ళు అని చెప్పాలి

కొమర్ అనే పేరు గల సోదరుడు థామ్సన్‌గారిని ఫ్రాంక్లిన్‌కు పరిచయం చేసాడు. ఒకసారి యుద్ధ సమయంలో మెదడు వ్యాధి కల్గింది. అతను యుద్ధకాలంలో మమ్మాగల గదిలో పావురాల రెట్ట వాసన్లలో గడిపేవాడు. ప్రపంచంలో 10 మందికి వింత వ్యాధి సోకిందని, తొమ్మిదిమంది మరణించినట్లు వివరాలున్నాయి. వీరంతా ఫ్రాంక్లిన్ గారిని ప్రార్థించమని అడిగారు.

"వీలు కాదు, దేవునితో సంప్రదించి ప్రార్థనలో ఆయన అనుమతి పొందాక ఆ తర్వాత నేను మాట్లాడగలనని" చెప్పాడు. నేను మాట్లాడగలనని చెప్పాడు. చివరకు ప్రసంగిస్తున్న చర్చి దగ్గరకు వచ్చి తన స్నేహితుని కోసం ప్రార్థించాలని కోరాడు. ఇంటికివెళ్ళి పోదలచిన స్నేహితుని ఫ్రాంక్లిన్ ఆపాడు. ఇది దేవుడిచ్చిన సమయము. నేను వచ్చి ప్రార్థిస్తాను. దేవుడు సెలవిచ్చారని తెల్పాడు. థామ్సన్‌గారు చాల నీరసంగా మంచం మీద పరుండి ఉండగా ఒక భాగం పక్షవాతంతో శిథిలమైంది. మాట్లాడలేడ నడువలేడు. ఫ్రాంక్లిన్‌కు ప్రభువు ఒక దర్శనమిచ్చారు వెనుక తోట భాగంలో థామ్సన్‌గారు నడుస్తూ కన్పించారు. ఆయన పూర్తిగా స్వస్థత పొందినట్లు కాదుగానీ ఊచకర్రలు వాడుతున్నట్లు చూచాడు.

రండి మనము ఆయనను లేపి జారెడు కుర్చీలో కూర్చోబెట్టవచ్చు అని ఫ్రాంక్లిన్ తెల్పాడు. తీరా చూస్తే ఆయన బరువు 260 పౌనులు. కుర్చీలో ఉంచి ప్రార్థించి వెళ్ళిపోయాడేమిటి? పిచ్చి పాస్టరులా ఉన్నాడే! భార్య పిల్లలు నన్ను మోసి మంచంపైకి

మోయగలరా? ఇలా రోగి ఆలోచించాడు. ఆ తర్వాత ఫ్రాంక్లిన్ చెప్పిన దర్శన వివరాలు అందరిలో పని చేయసాగాయి. ప్రయత్నించి లేచి వెనుక తోటలో నడచిన అనుభవం కోసం చూడాలి అని గ్రహించారు. అద్భుతంగా స్వశక్తితో గోడకు అనుకొని చివరకు స్వంతంగా పడక చేరు అద్భుతం జరిగింది.

ఆ కుటుంబీకులయితే దేవుని స్తుతించారు. క్రమంగా ఆయన కోలుకొని ఊచక్రలతో నడిచి రెండు రోజుల్లో ప్రార్థనాలయానికి విచ్చేసారు. అన్ని పనులు స్వయంగా చేసికొనే సమర్థునిగా అద్భుత స్వస్థతనిచ్చి దేవుడు ఫ్రాంక్లిన్ ప్రార్థన ఆలకించారు. థామ్సన్‌గార్కి కృతజ్ఞతతో మిల్స్ గారిని అడిగి రేడియోలో వాక్యం చెప్పు అవకాశాన్ని కల్గించారు. మిల్స్‌గారు రేడియో ప్రోగ్రాము అధినేత.

## మరెన్నో అద్భుతాలు

ఎన్నో అద్భుతాలు ప్రభువు ఫ్రాంక్లిన్ జీవితంలో చేసినను లెక్కించడానికి వీలులేదు. మౌల్ట్రెర్ ప్రాంతంలో 45 చిన్న పాప కోసం ప్రార్థన చేయవలసి వచ్చిన ఫ్రాంక్లిన్ పాప ప్యూపిల్స్ లేవు. పరిశీలించగా నల్లని గోళీలుగా కన్పించాయి. ప్రార్థించగా దేవుడు స్వస్థత నిచ్చాడు. కళ్లలో ప్యూపిల్స్ క్రొత్తగా దేవుడే సృష్టించాడు. అదొక గొప్ప అద్భుతం. ఆ పాప వెంటనే చూడకల్గింది. తక్షణము దేవుని శక్తితో మన కండ్లు బాగై చూపు పొందిన పాప కేరింతలు గెంతులు చేస్తూ అందరూ ఆనందోత్సవాలతో దేవుని స్తుతించారు.

## గ్రుడ్డివానికి కండ్లు లభించుట

అట్లాంటాలో వాల్డోస్టా అనే ప్రాంతంలో ఒక పాపకు కళ్ళు కన్పించక గ్రుడ్డివారి స్కూలులో చదువుకుంటుంది. ఒకరోజు వాళ్ళ నాన్న పచ్చి త్రాగుబోతుగా నుండగా వాళ్ళ ఆంటీ అంకులు వేదిక వరకు తెచ్చారు. ఫ్రాంక్లిన్ ఆ పాప తండ్రికి చెప్పి పాప ఎంత ఎత్తులో ఉందో అంతగా ఒంగి కూర్చుని పాపను చూస్తూ ఉండండి అన్నాడు. పాప నేను ప్రార్థన యేసు నామంతో చేసాక నీవు మీ నాన్న ముక్కు పట్టుకోవాలి. తెలిసిందా? అన్నాడు. ఒక్కసారిగా తిరిగి వాళ్ళ నాన్న ముక్కు పట్టుకుంది. ఆశ్చర్యంతో ఒక్కసారి నోరు తెరిచాడు. వెంటనే దేవా ప్రప్రథమంగా నా పాప నన్ను త్రాగుబోతుగా చూచిందే! తన స్థితికై దుఖపడ్డాడు. మరెన్నడూ త్రాగుడు జోలికి పోలేదు.

మరొక స్త్రీ లాగుడు కుర్చీలో వచ్చి ప్రార్థనలో ఏకీభవించింది. ఒక 100 మైళ్ళు ప్రయాణం చేసి వచ్చింది. దారి తప్పుట వల్ల ఆలస్యంగా చేరింది. డేరా విప్పివేయు సమయంలో వచ్చింది. మీటింగు పూర్తయి అందరూ వెళ్ళిపోవుచుండగా ఆమె నిరాశలో ఉండగా ఫ్రాంక్లిన్ తెల్పాడు, “మనకు ఆలస్యమైనా దేవుడు ఎప్పుడూ సన్నిహితంగా

ఉంటారు.”

జారెడు కుర్చీలో నున్న స్త్రీ చాలా సంవత్సరాలుగా నడువలేని స్థితిలో నున్నది. ఫ్రాంక్లిన్ ప్రార్థించగా దేవుని ఆత్మ ఆమెపై ఆవరించింది. ఒక్కసారిగా తటాలున నిలచి దేవుని స్తుతించసాగింది. తక్షణంలో అద్భుత స్వస్థత లభించింది. ఎవరి సహాయం లేకుండా నడుచుట ఆరంభించింది. ఆ తర్వాత మీటింగులకై ఆమె స్నహితులు బంధువులంతా మీటింగుకు వచ్చారు. ఎంతో ఆనందంతో ఎందరికో స్వీయ సాక్ష్యాలను పంచారు.

## మద్యపానీయ ప్రీతిని మానుట

వాల్డోస్టా అట్లాంటాలో చాలా ఘనమైన రీతిగా ప్రభువును మహిమ పొందునట్లు ఎన్నో అద్భుతాలు జరిగాయి. ఒక త్రాగుబోతు త్రాగుడు సీసాను వేదికపైనుంచి నేను ఇపుడే జైలు నుండి విడుదలైవచ్చాను. 6 నెలలుగా జైలు పరమయ్యాను. మా అమ్మ నన్ను ఆహ్వానించక నిరాకరించింది. నాముందే తలుపులు మూసేసింది. ఇది నేనిక సహించలేనంది. నా భార్య బిడ్డల దగ్గరకు వెళ్ళాను. వాళ్ళు నన్ను చేర్చుకొనుటకు ఇష్టపడలేదు. అయ్యా, మీరు మీ ప్రసంగంలో దయ్యాలన్నీ వదిలిపోతాయి. త్రాగుడు వ్యసనము దూరం కాగలదని రక్షణలో తెల్పారు. నా బిడ్డలు నాన్నా అని కూడా పిలువలేని వ్యక్తిగా దిగజారిపోయిన నా దరిద్ర బ్రతుకునకు దారిచూపగలరా? ఆ త్రాగుబోతు మాట లలో ఫ్రాంక్లిన్‌కు నిజాయితీ కన్పించింది.

అతన్ని చూస్తూ ప్రార్థించాను. అతనిలో మద్యపానం వ్యసమనే దయ్యము వదలిపోయింది. ఆ క్షణమే క్రొత్త జీవితం ఆరంభించాడు. క్రొత్త ఆనందం వెల్లివిరిసింది. ఒక సంవత్సరం వరకు అతని జాడ తెలియలేదుగానీ ఒకరోజు ఒక పెంతుకొస్తు సంఘములో ప్రార్థనాకూటం జరుపుచున్న ఫ్రాంక్లిన్, థామస్ విల్లీతో నుండగా పరుగున చేరి, ఫ్రాంక్లిన్‌గారూ నేను మీకు గుర్తున్నానా? అని అడిగాడు. అతనితో అతని భార్య పిల్లలున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో నిలిచాడు. అతని అమ్మకూడా తోడుగా ఉంది. అయ్యా నేను ఒక సంఘానికి పెద్దగా నున్నాను నా స్వకీయులతో దేవుని సేవిస్తూ ఆనందంగా ఉన్నాను. వీరిని మీకు చూపించాలని ఎంతో ఆనందంతో మీటింగుకు వచ్చానండి అన్నాడు.

నిన్న నేడు నిరంతరం ఏకరీతిగా నుండి అద్భుతాలు చేయు క్రీస్తు మనలో మనతో ఉన్నారు. ముఖ్యంగా ఫ్రాంక్లిన్‌తో నున్న నిజభక్తి విశ్వాసము, ఆత్మాభిషేకము దేవుని ప్రత్యేక పిలుపువల్ల గొప్ప కార్యలు దేవుడు చేయించుచున్నాడు. ఈ విశ్వాసము అచంచలమైనది. ధైర్యంగల విశ్వాసము, సాహసంచేయు విశ్వాసము, లేదా నిర్లక్షభావంతో సాధారణ విశ్వాసం కావచ్చు. ఏది ఎలా ఉన్నా ఫ్రాంక్లిన్‌లో ఉన్నది దేవుని విశ్వాసమే.

## మరొక అద్భుత స్వస్థత

డిన్నిస్ అనే సోదరుడు ఫ్రాంక్లిన్ సేవలను తన ప్రాంతంలో అందించాలని ఆహ్వానించాడు. గ్రీన్‌విల్లీ టెన్నెసీ ఆ ప్రాంతంలో ఉజ్జీవము కావాలని ఎంతో ఆశతో ఉన్నాడు. తన స్వకీయులంతా దేవుని సన్నిధి అనుభవించాలని, ఎన్నో సదుపాయలన్నీ కల్పించాలని ప్రయత్నించాడు.

ఫ్రాంక్లిన్‌లో నిజమైన పోరాటం ఆరంభమైంది. మీటింగు పెట్టదలచి ఎస్సో స్టేషను అక్కడ డెన్నిస్‌కు తెలిసిన రాస్ అనే వ్యక్తిని కలుసుకోవలసినది తెల్పాడు. తీరా ఫ్రాంక్లిన్ వెళ్ళేసరికి కొందరి స్నేహితులలో టీ త్రాగుతూ కన్పించగా పరియం చేసుకున్నాడు. కాస్త ఎగతాళిగా, ఇదిగో చూడండి మీరొక ప్రసంగికుడు విచ్చేసాడు. డెన్నిస్ చెప్పాడు గనుక సంతోషమే.

పొగాకు నములుతూ, అసహ్యంగా ఉమ్మి ఊస్తూ స్నేహితులుగా, త్రాగుబోతులలో విలాసంగా గడిపే భక్తిహీనుడని గ్రహించాడు. అతని జాయింట్ల దగ్గర మోచేతి దగ్గర గడ్డలున్నాయి గోల్ఫ్‌బంతి సైజులో నున్నాయి. చాల గట్టిగా ఎముకంత బలంగా ఉన్నాయి. అయ్యా దేవుడు స్వస్థతనిస్తాడా? నీ అభిప్రాయమేమి? ఫ్రాంక్లిన్ జవాబుగా, నాకు కూడా తెలియదు. నీవు ఒప్పుకుంటావా? నేను యేసు నామంలో ప్రార్థిస్తాను అన్నాడు. సరేనని చెప్పి ప్రార్థన ఆరంభించాడు, ఉన్నపాటున మోకరించి గ్యాసం స్టేషను ఆవరణలో విధేయత చూపగా ఫ్రాంక్లిన్ అతని స్వస్థతకై ప్రార్థించసాగాడు. మనస్సులో కాస్త ఆందోళన ఉంది. దేవుడేమైనా జవాబు చెప్తారేమోనని కనిపెట్టుట నారంభించాడు. తప్పో ఒప్పో, చిట పట శబ్దం విని ప్రభువా నేను చేయగల్గిన రీతిగా నిన్ను ప్రార్థించాను. అతని శరీరంలో నున్న గడ్డలన్నీ తీసివేసి "స్వస్థత చేసి గొప్ప దేవుడవని నిన్ను నమ్మి మహిమపర్చు అవకాశాన్నివ్వండి. మీకే ఘనత మహిమ చెల్లుగాక" అంటూ మెల్లగా కళ్ళు తెరిచాడు. ఆశ్చర్యంతో అవధులులేని ఆనందంతో దేవుని స్తుతించాడు. స్వస్థపడిన వ్యక్తి పాపి. మద్యపానం సేవించే అజ్ఞాని. కీళ్ళవాతం వల్ల రోజూవారీ పనులు చేయుట అతి క్లిష్టంగా తోచేది. స్వస్థత పొందగానే తనే స్వయంగా గ్యాస్ నింపుట నారంభించాడు. అంతే కాదు ప్రయాణీకులందరూ గ్యాస్ కొరకు అగినపుడు, "చూచారా ప్రక్కనున్న టెంటులోని ఉజ్జీవ సభల సువార్తీకుడు. నా కోసం ప్రార్థించగా నాకున్న గడ్డలు కీళ్ళవాతం మటుమాయ మయింది. ఆయన నమ్మిక యేసు చాల గొప్ప అద్భుతాలు చేయు దేవుడు. సమరయ స్త్రీ సాక్ష్యం వలె అనేకులు మీటింగులకు వచ్చి అనేక ఆత్మీయ మేలులు పొందారు.

మరొకసారి రాస్, డెన్నిస్‌తో మీటంగులో నుండగా స్మితగారు గొప్ప వెలుగు టెంటులో ప్రవేశించుట చూచారు. గతంలో ఫ్రాంక్లిన్ అనుభవంలో ఎథెన్స్ అట్లాంట ాలో దేవదూతను చూచానని చెప్పాడు. కోనేయర్స్‌లో కూడా పాత మందసపు బల్ల వద్ద దూతను తనలో నుండి అద్భుత కార్యాలకు సహకరిస్తున్నారని వారికి సాక్షమిచ్చాడు.

స్మిత్‌గారు టెంట్ వేయుటకు సహకారిగా దూతలు ఉంటాయా? కన్పిస్తాయా? అని అనుమానంతో ఉన్నాడు. ఆ రాత్రి నిద్రపోతుండగా మధ్యలో కళ్ళు విప్పి చూడగా పైన టెంటు భాగంలో కాంతి వంతమైన వెలుగు కన్పించింది. ఆ కాంతి చాలిస్తూ సరిగ్గా వేదిక స్థానంలో ఆగింది. స్మిత్ అపుడు దూతలుంటారని నమ్మాడు కొందరు వెలుగుదూత ప్రభావమన్నారు. అదయితే స్వస్థతలెట్లు జరుగుతాయి? వినాశనమే కదా! శాంతికి బదులు కక్ష, పగ, పోరాటముండేది. ఫ్రాంక్లిన్ దేవుని నామంలో రక్షణ, స్వస్థత విడుదల పొందు అద్భుతాలు చేయుట దేవుని హస్త కృత్యమే.

తన ప్రార్థన కోరువారు గొప్ప,పేద అనే ప్రశ్న రాదు. వారి ఆత్మీయ అవసరతల కొరకే ఆయన పరిచర్య చేస్తున్నారు. ఒక శుక్రవారం రాత్రి కాళ్ళు సరిగా లేని వ్యక్తి ఊచకర్రలతో దూరంగా నిలిచి చూస్తున్నాడు. దయతో దగ్గరకు రండి అంటూ ఫ్రాంక్లిన్ ఆహ్వానించాడు. నా కాలు 9 సం॥ క్రితం బిగిసిపోయింది. సరిగా నిలుపలేదు. దేవుడు నిన్ను ఈ రాత్రి స్వస్థతనిస్తాడు అన్నాడు. హోల్ట్‌గారు ప్లాటుఫారం మీద కూర్చున్నారు. హోల్ట్, నీవు ఈ కర్రలతో నడవలెని వ్యక్తిని. నేను ప్రార్థించగానే చేయి పట్టి ప్లాటు ఫారం క్రిందికి నడిపించాలి తనే నడుస్తాడేమో చూడాలి.

హోల్ట్‌గారు ఏమిటీ వింత మాటలు? అని ఆలోచించసాగాడు. యేసు నామమున నుడువు అని ఫ్రాంక్లిన్ ఆజ్ఞాపించాడు. అతను నడవలేకపోతున్నాడు ఊచకర్రలను ఫ్రాంక్లిన్ విరిచేసాడు. దయతో క్రిందికి ఈడ్చుకు రండి అన్నాడు. మెట్లు దిగుట నారంభించగానే కాలు సడలింది. దిగ్గున జాడించిన కాలితో పరుగు పరుగున టెంటు చుట్టూ తిరుగుట చూచిన ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు తొమ్మిది సంవత్సరాలుగా చూచుచున్న ఆ ప్రాంతపు ప్రజలీవింత అద్భుతం ద్వారా క్రీస్తును మహిమపర్చారు.

## ఉజ్జీవ సభలకు స్థలము సిద్ధమగుట

గ్రీన్‌వల్లీ టెన్నెసీతో ఉజ్జీవ సభలకు ఆరంభం జరిగిన విధము ఆశ్చర్యం కల్గిస్తుంది. ప్రతి శనివారాలు ఆ పర్వత ప్రాంతంలో జనాలు కలిసి ఒకచోట నుండగా ఒక్కొక్కరూ హాస్యపదాలు, ప్రసంగాలు, ఒకరితర్వాత ఒకరు మాట్లాడుతూ సమయాన్ని గడిపేస్తారు. వారి వేట విశేషాలు మొదలగు చిత్త కబుర్లు కావాలి. వారికి చేపలు పట్టుట, ఎలుగుబంటి వేట 9 సంవత్సరాలుగా నడవలేని వాని సాక్ష్యం వీరికి తెలిసింది. వారంతా బలమైన విశ్వాముగా నిలచారు అంచేత ఆ ప్రాంతంలో మీటింగులు ఆరంభమయ్యాయి.

ఒకసారి అంటారియో కెనడాలో ఫ్రాంక్లిన్ తన అనుభవాన్ని తెల్పారు. ఒకతను ప్రార్థనకై వేదికకు వేగంగా చేరాడు. అతని వీపులో 9 ఇనుప కమ్మి ఉంచి టోరంటో నుండి వచ్చానన్నాడు. ఆ మందు రాత్రి వేదిక నుండి అతని ఆంటీని పిలిచి నాకు లోపం లేదు అంది. వీరు చెప్పేదేమి నిజం కాదని అంది. ఇప్పుడు మాత్రలెందుకు

వాడుతున్నారు? గులాబిరంగు మాత్రలెందుకు? నీ దగ్గరున్న పుస్తకములో నీ మాత్రలు చూపించండి అని అడిగాడు. వెంటనే అవి చూపింది. సిగ్గుతో పశ్చాత్తాపపడగా స్వస్థత వెంటనే పొందింది.

తన జీవితంలో మరెన్నడూ మాత్రలు వాడలేదు. వెంటనె ఆమె తన మేనల్లుడిని మీటింగుకు తీసికొని వచ్చింది. అతని వీపుపైనున్న ఇనుప కడ్డీవల్ల చాలా ఇబ్బందిగా ఉన్నాడు. ఫ్రాంక్లిన్ ప్రార్థించగా అద్భుతంగా కడ్డీ మాయమయింది. ఆ స్థానంలో వెన్నెముక క్రొత్తగా ఏర్పడింది.

ఒకసారి క్రిందకు ఒంగు చోటున వ్రేలు తాకు అనగానే పిచ్చిపట్టినట్లు అడుగుచున్నాడేమిటి? అని తలవంచిన వ్యక్తి ప్రయత్నించగా సరిగ్గా వంగాడు. అద్భుతంగా బాగయినందున దేవుని నమ్మి స్తుతించాడు. ఆ తర్వాత డాక్టరు పరీక్షచేసి అశ్చర్యపడ్డారు. కొన్ని సంవత్సరాల తర్వాత మీటింగు సమయంలో కన్పించి స్వస్థతతో ఆనందంగా దేవుని ప్రేమిస్తున్నట్లు తెలిపాడు.

## ఆర్థికపరమైన అద్భుతము

ఫ్రాంక్లిన్ జీవితంలో అర్థికపరమైన ఇబ్బందులు ఎప్పుడూ బాధించేవి. అద్భుతంగా అవసరాలకు డబ్బు దేవుడే అందించేవారు. బ్రొ. ఎరిచ్ జాన్‌చన్ ఎరిన్ అనే సోదరుడు ఆర్థిక అవసరాలు గూర్చి బాధ్యతగా ఉండేవాడు. ముఖ్యంగా కెనడాలో ఉన్నరోజుల్లో బిల్లులు కట్టుటకు డబ్బు చాలేది కాదు. అంతేకాక రేడియోలో మాట్లాడుటకు డబ్బు కట ్టవలసి వచ్చేది. అభిమానులిచ్చే డబ్బు ఏం చెయ్యాలి? అని ఎరిక్ అడగగా, బ్యాంకులో జమచేయండి అన్నాడు. ఎంత డబ్బు వచ్చిందో నీకు తెలిసికోవాలని లేదా? అని చెప్పగా సరే నేనే నీకు చెపుతాను. చూచుకో $10,00,000 వేయి వేల డాలర్లు వచ్చిందండీ అని ఉద్వేగంతో తెల్పాడు. ఈ డొనేషన్ పంపిన వైనమేమనగా ఉత్తర మిచిగన్ ప్రాంతంలో ఒక స్త్రీ జీవించేది. ఫ్రాంక్లిన్ ప్రసంగాల టేపులన్నీ అమెరికాకు, కెనడాకు గతంలో పంపేవారు. అది ఒక సేవ అవి అందుకున్న వారిలో ఒక స్త్రీ అడ్రస్ వివరాలేమి లేవు. గాని చెక్కు కవరులో పంపింది. ఆమె ఎవరో ఫ్రాంక్లిన్‌కు గుర్తు లేదు. ఒక్క విషయం మాత్రం తెలుసు ఆమె స్నేహితులను చూడటానికికే ఫ్లోరిడా విచ్చేసింది.

ఆమె కారులో ప్రయాణిస్తుండగా ఇంటి ప్రక్కగా నివసించు ఒక స్నేహితురాలు కారులో టేపు పెట్టుకొని వింటదా? వెంటనే అంగీకరించింది. ఆమె అంతరాత్మలో సందేశం వుంది. ఈ భక్తునికి సేవార్థము $10,000 చాల అవసరముంది. ఇప్పుడే చెక్కు పంపగలవా? వెంటనె ఆమె ఖజానాదారునికి కబురు పంపి సొమ్ము అందజేయమంది.

ఈ పని చేయాలంటే చాల సాహసమైన విశ్వాసం కావాలి అంది. అబ్రహాము వాగ్దానాలు నమ్మాడు. విశ్వాసులకు తండ్రిగా పేరు పొందాడు. ఆమె నేటికి ఎక్కడుందో

ఎలా ఉందో తెలియదు. అది దేవుని క్రియ ఒకసారి ఫ్రాంక్లిన్ భార్య కారొలీన్ అడిగింది. మన ఖర్చుకు మించి బిల్లులు కట్టవలసి ఉంది. ఎట్లు తీర్చగలము?

దేవుని నమ్ముట చేయగలము కదా అన్నాడు. ఈ సేవ దేవుడే ఆరంభించారు. ఫ్రాంక్లిన్ అభిప్రాయాలలో ఆయన ఒక చిన్న పాత్ర మాత్రమే. అదే రోజు ప్రార్థనా కూడికలో చందాలో ఒక చెక్కు ఉంది. దాని విలువ 100,000 వందవేల డాలర్లు, హల్లెలూయా! సరిగ్గా అంతే సొమ్ము కావలసి ఉందని అతని భార్య తెల్పింది. ఒక రాత్రి ప్రార్థన కూటంలో చిన్న చర్చిలో 37 డాలర్ల 37 సెంట్లు చందా వచ్చింది. సరిగ్గా అవసరాలకు సరిపోయే సొమ్ముగా భావించి ఫ్రాంక్లిన్ ఆనందించే సమయంలో దేవుడు మెల్లని స్వరంతో ఆ దూరంలో నున్న ఒక స్త్రీని చూపించుచున్నాడు. ఆమెకు డబ్బు అవసరం గనుక అందించు అన్నారు. అలాగే విధేయత చూపగా, ఆ సొమ్ములో ఇంటి అద్దె అవసరమైన సరకులు కొనుక్కుంది. ఆమె అవసరాలు తీరాక ఫ్రాంక్లిన్ గారి అవసరాన్ని ప్రభువే తీర్చారు.

ఫ్రాంక్లిన్ జీవితంలో ఆర్థికంగా అవసరాలకై దేవుని వైపు చూచుట నేర్చుకొని సమయోచిత సహాయాన్ని పొందాడు. తన స్నేహితుడడొకడు దైవజనుడే ఎంతో అద్భుత వరాలు గలవాడు. జారెడు కుర్లోతోనున్న వలని బాగుచేసేవాడు. దయ్యాల అపజయము, మత్తు పదార్థాలు సేవించువారికి విడుదల, ఇతరుల ఆర్థిక అవసరాల్లో సహాయన్ని అందించేవాడు. అనేకులు ఫోనుద్వారా ప్రార్థనలు పొందేవారు. ఉద్యోగులు బ్యాంకు పనిలో జయము పొందేవారు. కానీ అతని స్వంత ఆర్థిక పరిస్థితులలో జయము చూడలేక పోయాడు. సేవలో వెనుకబడ్డాడు. వేరే ఉద్యోగం చేసికుంటున్నాడు. దేవుడు చెప్పినట్లు చేయుట జయ జీవితానికి గుర్తు. ప్రతి విషయాల్లో దేవునితో సంప్రదించాలి.

# అధ్యాయం - 10

# దేవుని పిలుపుకు అర్హత

## దైవ పిలుపుకు తగిన స్వస్థతా సేవ

జనరల్ రాబర్టుగారు దైవజనుడు ఎన్నో అద్భుతాలు చేయు తాలంతులు గలవాడు. ప్రార్థనలో నుండి తన గదిలో నుండగా స్వంత వారైన ఆయనను ఏమాత్రం కదిలించేవారు కాదు. అదే పద్దతిలో ఏ ప్రాంతంలో నున్ననూ ప్రత్యేక గదిలో ఫ్రాంక్లిన్ ప్రార్థన నుండి నేరుగా వేదికను చేరేవారు.

ఒక్కొక్కసారి స్వంతవారు ఎందుకింత స్వార్థంగా ఎవరితో కలిసికోకుండా జీవిస్తున్నారని తలంచేవారు. దేవునిలో ఎక్కువ నడిపి ఆయన చిత్త స్వరూపంలోకి మారుట ఆయనకు ఎంతో ఇష్టము. దేవునిలో గడిపే సమయంలో దైవసేవలో ఫలితాలుండవు. కొందరు బోధకులు వలె చేసిన ప్రసంగాలలో వేరే పనులు నిర్వహిస్తూ సమయానికి సేవలో పాల్గొనుట యాంత్రిక జీవితాల్ని చూస్తాము. 800 ప్రసంగాల టేపులు దాచుకొని వాడిన ప్రసంగీకుడు ఫ్రాంక్లినన్‌కే బాగా తెలిసినవాడే. గొప్ప పేద వృద్ధులు పడుచువారు. వీరిలో ఎవరికి సరిపడ్డా ప్రసంగాన్ని వారు ఏరుకొని ప్రసంగించుట పరిపాటి. కొందరు ప్రసంగాలు బట్టీ పెట్టె కథలు, హాస్యోక్తులను కలిపి ఒకరోజు సిద్దపడి ప్రసంగించుటానికి ఇష్టపడతారు.

## ఒంటరిగా దేవునితో సమయం

దేవుని సాయంతో పరిశుద్ధాత్మ నడిపింపుతో సిద్ధపడిన దైవబోధలు ఫలభరితం కాగలవు. రోజూ 3 నుండి 5 మధ్యాహ్నం దేవునితో పూర్తిగా ఆనుకొని గడుపుట ఫ్రాంక్లిన్ దినచర్యగా జరిస్తారు. కొన్నిసార్లు కల ద్వారా దేవుడు మాట్లాడేవారు. ఎవరెవరైనా ఉత్తరాల ద్వారా సహాయం కోరితే వారికొరకు ప్రార్థించేవాడు. ఎంత ప్రార్థన అవసరత ఎదురైనా, తుఫానులైనా దేవుడు సరిచేసేవాడు. ఇంట్లో ఉన్ననూ, ప్రయాణంలో ఉన్ననూ ఆ సమయం దేవునితో గడుపుట మానుకోదలచడు.

కారులో ఉంటే వేరేవారికి డ్రైవింగు బాధ్యతనిచ్చి వెనుక చేరి కళ్ళు మూసుకొని ప్రార్థించుట అలవాటు. ఫ్రాంక్లిన్ అనుభవంలో జాన్‌వెస్లీ 4 గంటలకు లేచి ప్రార్థించుట స్మిత్ విగ్గర్‌వర్త్ గారు సమయం ఏర్పరుచుకొనేవారు. నేను ప్రత్యేక వ్యక్తి కాకపోవచ్చుగాని క్రీస్తు ఎన్నడూ ప్రత్యేకమైన అపురూప వ్యక్తి, దేవుడు కూడా.

## అపొస్తలుగా పిలుపు

ఒకరోజు యెషయాగార్ని దేవుడు అపోస్తలులుగా అభిషేకమిచ్చారు. క్రీస్తు వరాలు పొందినవారిని గూర్చి పౌలు వివరించారు కొందరిని అపొస్తలులుగా ప్రవక్తలుగా బోధకులుగా అద్భుతములు చేయువారిగా స్వస్థపర్చువారుగా, ఉపకారులుగా భాషలు మాట్లాడువారిగా ఇట్లు వివిధ కృపావరాలలో అభిషేకిస్తారు. మన అవసరాలన్నీ దేవుడే తీర్చగల ఐశ్వర్యవంతుడు.

ఫ్రాంక్లిన్ బృందంలో పనిచేసేవారంతా డబ్బులిచ్చి చేరలేదు. మంచి వాశ్వాసులు ఫ్రాంక్లిన్ నాన్నగారు ముఖ్యంగా చెప్పిన విషయమేమనగా, బాబూ నీవు డబ్బుకేనాడు బందీ కారాదు. అది నిన్ను స్వాధీనపర్చుకుంటుంది. ఆ సలహా సర్వదా పాటించుటచే సంతోషంతో జీవితం సాగింది.

## ప్రత్యేకించి విశ్రాంతి తీసుకోవాలి

రేపటిగూర్చి చింతించవద్దు అనే క్రీస్తు ఆజ్ఞ పాటించాలి. పనిచేసి జీతము పుచ్చుకోవాలన్నాడు శిష్యులకు అప్పుడప్పుడూ వివామమిచ్చు కుటుంబంలో గడిపి అవసరము చూచుటకు క్రీస్తు అనుమతించారు (మత్తయి 6:25). కొందరు సేవలో ప్రవేశించి నియమాలు పాటించలేక 2 లేక 3 సంవత్సరాలలో వెనుకకు జారిన స్థితి ఉంటుంది. ఫ్రాంక్లిన్ జీవితంలో ఒక ప్రత్యేక ఉద్దేశంలో దేవుడు సృష్టించాడు. దేవుని ప్రత్యేక చిత్తంలో ఇచ్చిన పిలుపు వల్ల ఆయన స్థిరంగా నిలిచి 50 సుదీర్ఘ సంవత్సరాలు సేవ చేయగల్గారు.

## నీ ప్రసంగము ప్రభుని ప్రసన్నుని చేయుటకే

మనుష్యులను సంతోషపెడితే దేవుని సంతోషపెట్టలేరు. దేవునితో రాజీ పడకపోతే జీవితం క్లిష్టమవుతుంది. అపొస్తలులైనవారు సత్యానికై నిలబడాలి. అది తప్పదు. దేవుడెన్నడూ పాపంతో పాపులతో రాజీపడడు. ఒకవేళ వదిలిపెట్ట వచ్చు. ఒకసారి డెట్రాడ్ కోబోఅరెనా ప్రాంతంలో హోటలులో డబ్బు కట్టుటకు సొమ్ము చాలలేదు. చివరి ప్రార్థన కూటం ముగిసింది. ఎన్నో బిల్లులు కట్టాలి. ఫ్రాంక్లిన్ ఆందోళనలో పడ్డాడు. ప్రస్తుతం చెల్లించే బిల్లులతో పాటు ఆ తర్వాత సేవకై పెట్టుబడి కావాలి. నిరాశతో మీటింగు ముగించి తిరుగు ప్రయాణమగు సమయంలో ఒక స్త్రీ పరుగున వచ్చింది. పుస్తకాలు అమ్మే స్థలంలో నిన్న సిస్టరు పవర్స్ గార్ని దర్శించింది. ప్రతిసారి వీలయన సొమ్ము వస్తే వీరంతా ఏంచేస్తారు? అని అడిగింది.

మేము కూడా సేవలో ఉన్నాము. సాధారణ జీవితాన్ని జీవిస్తూ మనవలె మామూలు

తిండి తింటాము. మనవలె సామాన్య పడకలో నిద్రపోతాము. దైవసేవ మాత్రమే మా ధ్యేయం అని తెల్పింది. ఆమె మూడు పుస్తకాలు కొనుకొని చెక్కు అందించింది.

తీరా చూస్తే డబ్బు లెక్క చూస్తే ప్రశ్నించిన స్త్రీ ఒక మేయరు సోదరి. ఆమె ఇచ్చిన సొమ్ము ఒక వేయి డాలర్లు. అత్యవసరంలో దేవుడే సహాయపడ్డాడరు.

## అంకిత భావం గలసేవ

అంతమువరకు నమ్మకంగా ఉండాలి. యోబు పవిత్ర హృదయంలో అంకిత భావంతో దేవుని హత్తుకున్నాడు. ఇదే స్థితి ఇతనికి వచ్చింది. యోబు మనస్సులో మాట నన్ను శోధించినను సువర్ణ వలె మారలేను భార్య నిరాకరించినా పర్వాలేదు. నాకు దేవునిపై గల నమ్మకత్వాన్ని వదులుకోలేను. నేను నా నమ్మకంలోనే నిలుస్తాను. నేనే ఆయనను నమ్ముకున్నాను (యోబు 27:5). ఫ్రాంక్లిన్ కూడా యథార్థతతో నడుస్తూ పూర్తిగా దేవుని నమ్ముకొనుటకు ఇష్టపడ్డాడు.

## ఎక్కడ ఆత్మీయత ఉందో అక్కడే నిలిచి ఉండాలి

ఒకసారి ఇద్దరు వ్యక్తులు భార్య భర్త ఒక సంఘంలో నుండి ఫ్రాంక్లిన్ సంఘ సభ్యులు కావాలని కోరారు. వెంటనే ఆ సంఘ పాస్టరు గారికీ విషయాన్ని తెల్పాడు. వాక్య పరిచర్యతో భేదాలు నచ్చక వచ్చారని తెల్పాడు. నిజాయితీగా ఈ వివరాలు తెల్పినందుకు అభినందించాడు. కొంతకాలం ఆత్మీయంగా బలపర్చిన తర్వాత తిరిగి మొదటి సంఘానికే వెళ్ళి తన వంతు చందా చెల్లించునట్లు ప్రోత్సహించాడు.

దేవుడెన్నడూ మన డబ్బువైపు చూడడు. డబ్బు తక్కువైనపుడు దేవుడు మనవైపు చూడలేదని తలంచరాదు. అనుభవంలో యువతను తీసికొనివెళ్ళి క్రొత్త పాఠాలు నేర్పిస్తాడు. ఎన్నో ఉదాహరణలు చూపి ప్రోత్సాహాన్నిస్తారు. వారు కోరినట్లుగా కొన్ని పరిస్థితులుంవు.

## ప్రతి పనికి ప్రణాళిక అవసరము

మంచి నిర్ణయాలు తీసుకొనే సమయమెప్పుడూ నీరసంగా బలహీన స్థితిలో నున్నపుడేనని ఫ్రాంక్లిన్‌కి జాక్ థామ్సన్ అనే స్నేహితుడు చెప్పాడు. ఏమిటీ వింత సలహా! అని కాస్త చిరాకు పడ్డాడు. కానీ అది సరైన నిర్ణయమే. ఆ స్థితిలో ఆ నిర్ణయము మంచిదే. ఎందుకనగా ఆ తర్వాత మంచి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన సమయాల్లో గమ్యాన్ని చేరుట చాలా సులభమగును.

ఫ్రాంక్లిన్ నాన్నగారి సలహా కూడా అదే. నిన్నుగూర్చి నీవు ఎక్కువగా ఎన్నడూ

తలంచరాదు. తనకున్న శక్తి సామర్థ్యాలు గమనించుకోవాలని దేవుడు ఎలా నడిపిస్తే అలానే నడవాలని ఇవి చాల ప్రాముఖ్యమైనవని. చిన్ని విషయాలు గనుక సరియైన నిర్ణయాలు అవసరం.

ప్రపంచమంతా శాటిలైటు ద్వారా ప్రోగ్రాము పంపుటకు ఒక వారానికి 1800 డాలర్లు ఖర్చు అవుతుంది. డబ్బు సమస్య కాదు. ఎందరో స్పాన్సర్ చేస్తామన్నారు. చాలాసార్లు సైతాను మనల్ని మార్గాన్ని త్రిప్పి వేసే పనులు చేయిస్తుంది. దేవుని సన్నిధి ఎంత ఎక్కువగా ఉందీ లేనిదీ గమనించాలి. మనుషుల మొహమాటం కోసం వారిని సంతోషపెట్టుటకు చేయు ప్రణాళికలు ఎన్నడూ సరియైనవికావు. అవి నాశనకరమైనవి. అవి దేవుని చిత్తంలో సంపూర్ణంగా ఏకీభవించగలవా లేదో గ్రహించాలి.

## ఫ్రాంక్లిన్ నాన్నగారి సలహాలు

ఫ్రాంక్లిన్ నాన్నగారు తెల్పిన రెండవ సందేశమేమంటే ఏదైనా చాల మంచిగా నున్న సత్యముంటే అది సత్యమే కావచ్చు, కానీ చాలా జాగ్రత్తగా ఎవరి కాగితాలమీదనైనా సంతకము పెట్టాల్సివస్తే అతి జాగ్రత్తగా ఆలోచించు (సామెత 6:1,2.).

ఒకసారి ఇల్లు కొనుగోలుచేయు విషయంలో పొరపాటు చేశాను. ఆ తర్వాత తెలిసిందేమనగా ఇల్లు అమ్మిన వ్యక్తి అప్పుల్లో ఉన్నాడు. ఆ అప్పు ఇల్లు ఖర్చు రెట్టింపు చెల్లించు అవసరత వచ్చింది. ఈ పరిస్థితుల్లో మనస్సు కఠినము చేసికోలేదుగానీ విలువైన పాఠము నేర్చుకున్నాను. అతనికోసం నమ్మకంగా ప్రార్థించాను. విశ్వాసంలో వెనుకబడరాదని తలంచాడు. దేవుని ముందు అతని ఆలోచనలు సరియైనవి కావాలని మాత్రమే నమ్మాడు. మనమేమి చేసినను అది దేవునికి లెక్క అప్ప జెప్పాల్సి ఉంది. అది సరియైన ప్రార్థన స్వంత ఆలోచనలకు స్వస్థి చెప్పుట అవసరము. విధేయతలో నిలిచి యుండాలంటే ఏ పరిస్థితిల్లో నుండి పైకి వచ్చామో గ్రహించాలి. మనపట్ల మనము నిజాయితీగా ఉండాలి. ఫ్రాంక్లిన్ బాల్యంలో చెప్పులు లేని పేదరికం నుండి వచ్చిన స్థితి ఏనాడూ మర్చిపోలేదు. పొలాన్ని దున్నాడు, దూదె వ్యాపారంలో కష్టించాడు. గొప్ప వ్యక్తినని అభినయం చేయవలసిన పనిలేదు కానీ దేవుని సేవ చేస్తూ దేవుని ఆధీనంలో నుంటే నన్ను నేను మర్చిపోతాను.

ఒకసారి అలెక్స్ అనే వ్యక్తితో పనిచేస్తూ ఉండగా ఆరాధన నడిపే విధానం సరిలేదని విమర్శించాడు. ఆ రోజు ప్రార్థనా మందిరము జనాలతో నిండిఉంది. వేదిక మీదకు వస్తుండగా ఫ్రాంక్లిన్ పూర్తి ఆత్మతో నింపబడ్డాడు. గతంలో ప్రార్థనకు ముందుగా ప్రార్థించి సిద్ధపడే తరుణంలో అలెక్స్‌గారు గొప్ప వారినందరినీ ఆహ్వానించినట్లు తెలియదు. ప్రసంగం ఆపి వేదిక మెట్లు దిగు ఒక మెట్టుపై నిలిచి వచ్చినవారితో మాట్లాడాడు.

## గొప్పవారి మధ్య వినయం గొప్ప అద్భుతం

ఎందరో గొప్పవారిని తెచ్చిన అలెక్స్‌గారు ఫ్రాంక్లిన్ బోధలు చాలా గొప్పగా ఉంట ాయని గొప్పలు చెప్పాడు. తీరా వేదిక దిగి క్రింద వినయంతో కూర్చొని క్రీస్తుగూర్చి ముచ్చట్లు చెప్పుట చూచిన అలెక్స్ ముఖం కోపంతో ఎర్రబడింది. కాసేపు మాట్లాడిన తర్వాత అమ్మా నీవు లేచి నిలువు అని ఒక స్త్రీతో తెల్పాడు. ఆమె లేవలేదు. కారణమేమనగా ఆమెకు చెవులు వినబడవు. ఈ పరిస్థితి తెలిసికొన్న వెంటనే ఆమెను నిలువబడమని తెల్పి ఫ్రాంక్లిన్ తన రెండు చేతుల్ని చెవుల్లో పెట్టి దేవుని వినయంతో ప్రార్థించాడు. అద్భుతంగా ప్లాప్ అనే శబ్ధంతో చెవులు సరిచేయబడి ఆమె వినగల్గింది. వచ్చినవారంతా సంబరంతో ఆనందగానాలు చేయసాగారు. తీరాచూస్తే కొన్ని వందల మిలియల్ల డాలర్లగల వ్యక్తి తల్లికే స్వస్థత దొరికింది. ఆమె ఎంత గొప్పదైనా కావచ్చు, కేవలము ఫ్రాంక్లిన్ దేవుని సేవ నమ్మకంగా చేస్తున్నానా లేదా? అదే అతని తపన, కాంక్ష, మరొక స్త్రీ చెంతకు చేరిన ఫ్రాంక్లిన్ దేవుడు నీ హృదయవాంఛలు తీర్చదలిచాడని తెల్పాడు.

మరొక వ్యక్తిని లేపి అదేమాట చెప్పాడు. “దేవుడు నీ హృదయవాంఛలు తీర్చగలడు.” ఈ రీతిగా తెల్పి ఆ స్థలము నుండి దూరంగా నడిచి వెళ్ళాడు. మీటింగు సమయం పూర్తికాగానే అస్కారు గారు ఫ్రాంక్లినుద్దేశించి ఫ్రాంక్లిన్ నీ సంగతి నాకేమీ అర్థం కాలేదు. నీవు మంచి ఇంగ్లీషులో బోధిస్తావని వీరందరినీ పిలిచాను. వెంటనే జవాబుగా, చూడండి మీ స్నేహితులు నేను ఎంత షోకుగా మాట్లాడగలనో చూడడానికి రాలేదు గానీ దేవుని అద్భుతాలు చూడడానికే వచ్చారు. చెవులు బాగుపడ్డాయి, కండ్లుతో చూడగల గ్రుడ్డివారున్నారు. కాళ్ళు వంకరలుగా నున్నవారు స్వస్థపడ్డారు. నా దైవపరిచర్యలో కేవలము క్రీస్తు దయకనికరాలు, ఆయన శక్తి ప్రభావాలతో అద్భుతాలు జరుగుట మాత్రమే లభిస్తాయండి అని వినయంతో జవాబిచ్చాడు. దేవునితో అతని యథార్థత, నిజాయితీ స్వచ్ఛంగా ఉండాలని దేవుని కోరిక. అతని ఆదర్శాలకు భిన్నంగా నటించుట తనకు చేతకాదు. అతని వ్యక్తిత్వము ఉన్నదున్నట్లుగా ఉంచుకోగల్గి దేవుని పరిశుద్ధాత్మ నడిపింపుతో అతని జీవితం సాగాలి. అదే అతని పరిచర్యలో నిజాయితీతో నిండిన గొప్పతనము.

గతంలో ఇద్దరి వ్యక్తులనుద్దేశించి దేవుడే హృదయవాంఛలు తీర్చును అని చెప్పిన వ్యక్తుల తండ్రులిద్దరూ పాస్టర్లు ఫ్రాంక్లిన్లు కలిసారు. నిజంగా ఆలోచిస్తే వారిద్దరూ పెండ్లి చేసికొనదలిచిన వారేగానీ తండ్రులు వ్యతిరేకించారు. దేవుడు వారి హృదయవాంఛలు ౘ వారి వివాహాన్ని నెరవేర్చారు. ఇద్దరి వివాహ జీవితం ఎంతో బాగుంది. ఈ రీతిగా కాన్సరు రోగులు, వివిధ రోగపీడితులు, అంతరంగ కలతలతో బాధింపబడిన అనేకులు దేవుని అద్భుత వరములు నిండిన ప్రాంక్లిన్ సేవానుభవంతో విడుదల పొంది సాక్షులుగా జీవిస్తూ వారి పొందిన అద్భుత సాక్ష్యాలుబట్టి దేవుని ఘనపరుస్తున్నారు.

## దేవుడిచ్చిన వరాన్ని భద్రపర్చగలరు

ఫ్రాంక్లిన్ పరిచర్యలో గాయపడినవారు, అసహాయులు ఎందరో ఉండేవారు. గొప్పవారికి ప్రత్యేకత ఏమీ చూపేవాడు కాదు. ఒకసారి 10,000 డాలర్లు అందించదలచి ఒక విశ్వాసి మీటింగుకు ఆహ్వానించారు. ఎంతో ప్రచారం ముమ్మరంగా కొనసాగించి ఆహ్వానించగా దేవునితో సంప్రదించగా వద్దు, అది సరియైన సేవకాదు ఇబ్బందులున్నాయని ప్రభువే తెల్పారు. అది నాలుగు రెట్లు నేడు విలువ గల సొమ్ము అని తెలిసి కూడా ప్రభువుని సంతోషిపెట్టుట ఆయన ధ్యేయము అందుకే డబ్బు వదులుకున్నారు. దేవుని స్వరం విన్నాడు "ఫ్రాంక్లిన్ నీవు ఒక చిన్న చర్చికి వెళ్ళవలసి ఉంది. డబ్బు అందించే ఆ స్థలం కాదు. నేను నడిపించే చోటుకు నీవు వెళ్ళాలి" అన్నాడు. అది రోనోకె చర్చి అందు హాజరయిన సభ్యులు ముగ్గురే, ఫ్రాంక్లిన్, భార్య మరియు కుమార్తె కలిస్తే ఆరుగురున్నారు.

"ఈ రాత్రికి కొందరు రావచ్చునండి" అన్నారు. పాస్టరుగారు చెప్పినట్లే 27 మంది ఆ రాత్రి మీటింగుకు వచ్చి హృదయముతోటి దేవుని వాక్యాన్ని స్వీకరించారు. 5 వేల మందికి ఆహారం పెట్టిన సంఖ్య ఎంత ప్రాముఖ్యమే ఒంటరిగా నున్న జక్కయ్య, సమరయి స్త్రీ, కుష్టివారు, నెరాసీనులో సేనా అను దయ్యం సరియైనవాడు, నాయిను విధవరాల కుమారుడు వీరంతా వ్యక్తిగతంగా సంధించుటకు క్రీస్తు ఉపేక్ష గలవాడైయున్నాడు. క్రీస్తు ఈ మనస్సు సాత్వీకం దీనత గల క్రీస్తు అనుచరుడు, హృదయానుసారుడైన ఫ్రాంక్లిన్ గొప్పగా గ్రహించిన విశ్వాసి. రక్షింపబడినవారికి ఆహ్వానంరాగా 77 సం॥ వృద్ధుడు సమీపించి వేదికపై మోకరించి ప్రార్థించాడు. కాసేపటిలో గొంతెత్తి మంచి స్వరంతో మాట్లాడసాగాడు. ఎంతో ఉత్సాహంతో కూడా నున్నాడు. అతనితో పాటు పరవశంతో ఆనందోద్రేకాలు గల ఆ చిన్న సంఘ సభ్యులను ఫ్రాంక్లిన్ ఆశ్చర్యంగా గమనించాడు.

వింత ఏమనగా ఆ వృద్ధుడు గత 11 సంవత్సరాలుగా మాట పడిపోయింది. అసలు స్వరం లేదు. అదే వృద్ధుడు ప్రతి ఇంటికి వీధికి వెళ్ళి తనను స్వస్థపరచిన రీతిని సాక్షమిచ్చినపుడు అనేకులు ఆ ప్రాంతంలో నున్న చర్చి చుట్టు చేరారు. ఏదైనా ప్రమాదం జరిగింది అని ఫ్రాంక్లిన్ లేచి చూడగా వారంతా ఆ వృద్ధుని గూర్చి విన్నవారు ప్రసంగీకుడైన ఫ్రాంక్లిన్‌ను చూడడానికి విచ్చేసారు. ఆ గడిచిన రాత్రంతా వృద్ధుడు అతని భార్య ఎడతెగక ముచ్చటించుట ద్వారా బాగా అలసిపోయి మీటింగుకు రాలేకపోయారు. ఒక వ్యక్తికి వాక్యం గానీ 10 వేల మందికి వాక్యము తెల్పుటగానీ ఏదైనా దేవుని చిత్తంలో ఇష్టతచే చేయు గొప్ప భక్తిగల విశ్వాసి ఫ్రాంక్లిన్‌ను అందరూ గౌరవిస్తారు. ఆయన ప్రయాణం చేయుట ప్రసంగించుట తన వైభవం గుర్తించాలని కాదు, దేవుని చిత్తం జరగాలనియే.

ఆయన పంపిన వానిని గూర్చి సేవ చేయుటలో ఆనందించువాడైన క్రీస్తుకు అనుచరుడే ఫ్రాంక్లిన్ కొన్నిసార్లు దేవుడు తన చిత్తంలో వద్దని చెప్పు తరుణాలలో ఏదో ఒక మర్మము దాని ఉంటుందని ఫ్రాంక్లిన్ గ్రహించేవాడు. 10 వేల డాలర్లు డబ్బు చూసి

మీటింగుకు ఆహ్వానించిన వెంకోవెర్ పాస్టరుగారు హొమోసెక్స్ అనుభవం గలవాడై, వృద్ధులను మోసం చేసి ఆస్తి కాజేసే వ్యక్తిగా దేవుడు చూపించారు. ఆ చిక్కు వలలో చిక్కుకోకుండా ఫ్రాంక్లిన్ స్వస్థతా వరాన్ని భద్రపరచిన దేవుడు స్తుతిపాత్రుడు దేవుడిచ్చిన వరాన్ని భద్రంగా సంరక్షించాలి. దేవుడు ప్రతి వ్యక్తిలో దాచిన తలాంతును సంరక్షించి దీవిస్తారు. ఎప్పుడంటే దానిని ఎంత కాలము వరకు నిలుపుకోగలవో చూస్తారు. కావాలని మనల్ని అవమానానికి గురిచేయరు. ఇతరులపై ప్రయాగించి అపశృతిపాలు చేయరు. పరిశుద్ధాత్మ కోరిన రీతిగా నడిపించే రీతిగా ఆ వరాలు ప్రయోగించాలి. దేవుడు దానిని వాడుటకు ఇష్టపడినపుడే దానిని వాడాలి. దేవుని సువార్తకు సిగ్గు కల్గించే రీతిగా ఏనాడూ ఫ్రాంక్లిన్ ప్రవర్తింపలేదు. ఆయన కూడా అనేక సార్లు శోధించబడ్డాడు, అబద్ధమాడుట లేదు.

సైతాను అవిశ్వాసముతో రాజీ పడేరీతిగా అనేక సంఘటనలను అనుమతించాడు. కాని దేవుడు అన్ని సమయాల్లో విజయాన్నిచ్చి కాపాడుకున్నారు. సైతాను ఎల్లపుడు దైవసేవకులను శోధించడానికి సిద్ధపడుతుంది ఫ్రాంక్లిన్ ఒకనాడు జాన్సీస్ పట్టణ ం టెన్నెసీలో ప్రార్థన కూటాలకు వెళ్ళారు. అక్కడ ఒక స్త్రీ ప్రార్థన సమయంలో ఏం కావాలమ్మా నీ కొరకు ఏ ప్రార్థన చేయమంటావు? అని అడిగాడు. వెంటనే నీవే నీవే కావాలి అని గట్టిగా అరిచింది.

అందరినీ కళ్ళు మూసుకోమని చెప్పి “సైతానా యేసు నామంతో నిన్ను గద్దిస్తున్నాను” అని ప్రార్థించాడు. వెనువెంటనే ఆ సైతాను ఆమెను విడిచి వెళ్ళిపోయింది. మరొకసారి మరొక స్త్రీ దేరాలో కలిసింది. చాల అత్యవసరమైన పరిస్థితి దగ్గరకు రమ్మని పిలిచింది. దేవుడు నీ భార్యను వదిలేసి నన్ను పెండ్లాడితే గొప్ప సేవ జరిగిస్తానన్నారు.

“దేవుడెప్పుడూ అటువంటి మాటలు చెప్పరు. నీవు సైతానువే” అన్నాడు. ఎన్నోసార్లు సమస్యలు ఎదురైనపుడు ఫ్రాంక్లిన్.తోడుగా ఎవరో పాటల లీడర్‌గానీ. కమిటీ మెంబరుగానీ ఉండేవారు. దేవుడే అట్టి అవకాశమిచ్చి ఫ్రాంక్లిన్ సేవలో చెడుమాటలు విమర్శలతో అల్లరి కాకుండా కాపాడేవాడు. అతి జాగరూకతతో కనిపెట్టుకొనేవాడు. ఒక పాస్టరుగారి అనుభవంలో ఒకసారి ఒక దొంగవచ్చి నీవు 500 డాలర్లు ఇస్తావా లేదా నీవు యివ్వకపోతే నీవు హోమోసెక్స్ పాపంలో ఉన్నావని అల్లరి చేస్తాను జాగ్రత్త అని బెదిరించాడు. వెంటనే దగ్గరగా వాళ్ళ ఆఫీసు పనివారు విన్నారు. ఆ రీతిగా దేవుడే ఆ పాస్టరును కాపాడారు. అందుకే దేవుడిచ్చిన తలాంతులను అతి జాగ్రత్తగా కాపాడుకోవాలి. దైవ సేవకుడు దేవునిచే పిలుపు అందుకోవాలి. అతని భార్య కూడా దేవునిచే నిర్ణయించబడి అతనితో పాటు కష్టనష్టాలు, సుఖసంతోషాలు, శోధనలు బాధల్లో పాలిభాగస్తురాలు కావలసి ఉంటుంది. అయితే మూడవ వ్యక్తిగా దేవునితోడు వారికి ఎల్లపుడూ ఉంటుంది.

ఫ్రాంక్లిన్‌ను ఆత్మీయ జీవితంలోకి నడిపించిన గొప్ప విశ్వాసులు ఫ్రాంక్లిన్ జీవితాన్ని ఆత్మీయంగా ప్రభావంతం చేసిన ప్రముఖవ్యక్తి బోబ్. దక్షణ ప్రాంత బాప్తిస్టు బోధకుడు. చాలా గొప్ప ధనికుడు. పెద్ద డయిరీ ఫారము ఉండేది. తనకున్న సమస్తాన్ని దేవుడు కోరినట్లు వదిలిపెట్టాడు. కాళ్ళకు చెప్పులులేక కొన్ని ఉన్ని వస్త్రాలుంచుకొని నడిచి సేవచేసేవాడు. గొప్ప ప్రవక్త. వర్షం రాకుండా చేయగల ప్రవక్తగా పిలిచేవారు. అసలు పూర్తిపేరు బోబ్‌కోల్.

అతని పేరు కొక ప్రత్యేకత ఉంది. అట్లాంటాలో థామ్‌స్టాన్ అనే ప్రాంతాన్ని దర్శిస్తూ నడుచుచుండగా, అక్కడే ఉజ్జీవసభలు నడపించాలని దేవుడు సందేశాన్నిచ్చాడు. అదేరాత్రి ప్రసంగించుటకు ఎన్నుకున్న స్థలము పాత స్టోరు బిల్డింగు. అసలు స్థలానికి 5 మైళ్ళ దూరంలో మీటింగు స్థలముంది. అక్కడ వర్షధార తుఫాను ఆరంభమయింది. అతను నడిచినపుడు అంత గొప్ప వర్షము కూడా అతని వెనుక 10 లేక 15 అడుగుల దూరంలో కురిసింది. ఒక్క వర్షపు చుక్కకూడా అతనిపై పడలేదు. నిర్వీర్యంగా నడిచి కోరిన ప్రాంతాన్ని చేరాడు.

రెండవ సంభవం మేమనగా అతనికి నడుచుచూ వెళ్ళునపుడు మష్‌రూమె (పుట్టకొక్కులు) అంటే అతనికి తెగ ఇష్టం. వాటిని ఆశించాడు. కొనాలంటే తన వద్ద డబ్బు ఉంచుకోడు. చందా వచ్చినపుడు నిర్వహించే వారికే అంతా ఇచ్చేసేవాడు. దేవునిపై భోజనానికి ఆధారపడేవాడు. అతను నివసించే ప్రాంతంలో పుట్టకొక్కులు పెరగవు అతను ప్రార్థించాడు మాంసంలాగా ఉండే ఈ పదార్థము దొరికితే ఆనందిస్తాను ఇవ్వగలరా? అని దేవుడినే అడిగాడు. సరిగ్గా అదే దారిలో వరసలు పేర్చి ఈ పదార్థము అమర్చి యుంటుట కనుగొన్నాడు. తిన్నంతగా తిని జేబులో కొన్నిదాచాడు. సరదాగా తన కోరిక దేవుడు ఖ్వన వైనం ప్రసంగంలో చెప్పాడు. శ్రోతలలో ఒకరు ఒక ట్రక్కుతో తీసుకొని వెళ్ళేటపుడు ఆ పుట్టగొడుగులు జారి కిందపడ్డాయండీ అన్నారు. మరయితే అది మరొక అద్భుతం సరిగ్గా నేను కోరుకున్నపుడే అదే స్థలంలో నాకు అందుబాటుగా నుండే స్థలములో క్రిందపడి నాకొరకు దేవుడు సిద్ధపరుచుట అరణ్యంలో మన్నాను సిద్ధం చేసినట్లేకదా!

బాబ్ ఇంటి వద్ద సరిగ్గా ఉండేవాడు కాదు. కాలినడకతో దూర ప్రాంతాలునడిచే గొప్ప సువార్త సేవకుడు. దేవుడు చెప్పే వరకు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చలించేవాడు కాదు. ఏలీయా కెతూరువాగు తర్వాత సారెపతు విధవరాలిని చేరినట్లు తిరిగేవాడు. ప్రసంగం ఉజ్జీవం మధ్యలో ప్రభువు వేరొక ప్రాంతాన్ని దర్శించమంటే ఓర్పుతో విధేయత చూపేవాడు. పరిశుద్ధాత్మ ఆధిపత్యంలో జీవించేవాడు. ఆయన సేవలో జరిగిన మరొక వింత అద్భుతమేమనగా ఒక సంఘానికి వెళ్ళి మీకు ఉజ్జీవం తెచ్చుటకు ప్రభువు నన్ను పంపించారని తెల్పాడు. "మాకయితే దేవుడు చెప్పలేదే! అంటూ భక్తి లేని

పాస్టరు, సంఘస్థులు ఎగతాళి చేసారు.

బాబ్ వెంటనే ఇక ఈ సంఘము 1 సంవత్సరంలో తలుపులు మూసుకొనే పరిస్థితికి దిగజారుతుంది జాగ్రత్త అని ప్రవచించాడు. తల వంచి నెమ్మదిగా ఆ దిగువ పర్వత ప్రాంతంలో నున్న చిన్న ప్రార్థనా మందిరానికి వెళ్ళి ప్రసంగించాడు. బాబ్ చెప్పినట్లుగా మొదటి సంఘం మన్నా చర్చి మూయబడింది, రెండవ చిన్న చర్చి అభివృద్ధి పొందింది.

# అధ్యాయం - 11

## అభిషేకము పరిపూర్ణుడుగా చేసింది

### ఫ్రాంక్లిన్ జీవితంలో బాబ్‌కోల్‌తో పరిచయసేవ

ఫ్రాంక్లిన్ సంపూర్ణసేవకు తన జీవితాన్ని అంకితము చేసికొనక పూర్వము ఇండ్లు నిర్మిచుటలో నేర్పరియై చాలా డబ్బు సంపాదించాలని, పేదరికం దూరం చేసికోవాలనీ కలలు కనేవాడు. కానీ అనుకోని రీతిగా బోబ్‌కోల్‌గారితో కూర్చుని నిదానంగా కొన్ని గంటలు మాట్లాడే అవకాశం కల్గింది. ఫ్రాంక్లిన్ దృత్పదం దేవుని సేవ పట్ల పూర్తిగా మారిపోయింది. ఆ తర్వాత సువార్త కరణలో తన జీవితాన్ని ధారపోయుటకు అ అత్యంత ఆసక్తిపరునిగా పరిశుద్ధాత్మ పూర్తిగా మార్చివేసి ఆత్మాభిషేకంతో నింపేసాడు. కొన్ని మంచి అనుభవాలు, చేదు అనుభవాలు ఎదుర్కున్నాడు.

ఒకసారి ఫ్లొరిడాలో సేవ చేయు సమయంలో సరియైన ఇంటిలో జీవించా లంటే పసిపాప కెవనాతో ముగ్గురు జీవితాలు వీధిన పడ్డాయి. వీరి పరిస్థితి తెలిసిన ఒక నర్స్ వారిని కాన్వర్స్ తన పెద్ద ఇంటికి ఆహ్వానించింది. క్రీస్తు మనస్సు కల్గిన ఆమె ఆహ్వానం దేవుని సహాయంగా గుర్తించాడు ఉజ్జీవ జ్వాలానుభవాలు.

ఫ్రాంక్లిన్ తనసేవ ఎవరితో ఎక్కడ చేయాలో ఆలోచించసాగాడు చివరకు మోకరించి దేవుని చిత్తం కనుగొనుటకు ప్రార్థించుట ఆరంభించాడు. ప్రభువు నడిపింపులో ఒక ఫోను నంబరుకు కాల్ చేసి సంప్రదించమన్నారు. ఆ ఫోను అందుకున్న వ్యక్తి వెంటనే జవాబిచ్చారు.

“అయ్యా, ప్రభువుతో నేనిపుడే ప్రార్థనలో అడిగిన సంగతి ఇదే మా సంఘంలో ఉజ్జీవం కావాలి. దయతో ఎవరినైనా మంచి ఆత్మ పూర్ణుడైన సువార్తికుని పంపండి.” మీ ఫోనుద్వారా గ్రహించినది నా ప్రార్ధనకు జవాబు మీ ద్వారా నాకిచ్చారు తప్పక రండి. మీరు ప్రసంగించవలసిన చర్చి పాస్టరుగారి పేరు రెవ. లాక్ రిడ్జ్, లోగన్ విల్లీ ఉంది. దేవుని చిత్తంలో తొమ్మిది రాత్రివేళలు కుంభ వర్షం కురిసే వేళల్లో ఉజ్జీవ సభలు ఫ్రాంక్లిన్ నిర్వహించారు. ఈ సభలలో చందా రూపంలో వచ్చిన సొమ్ము అత్యవసరాలలో దేవుడే సహాయపడగా కెనడా ప్రయాణానికి 15 డాలర్లు మిగిలాయి.

జొతో ఒకసారి కెనడా సేవలో ఫ్రాంక్లిన్ వెళ్ళుచుండగా చుట్టూ మంచు పేరుకుపోయింది ఆ ప్రాంతంలో ఉజ్జీవ సభలకు వెళ్ళాం సార్నియా అంటారియో వెళ్ళాలి. బట్టలు మురికి అయిపోయాయి. లాండ్రీతో ఖర్చుకై సరిపడ్డ సొమ్ములేదు. వారమంతా

ఒకే సూటు ధరించవలసి వచ్చింది. శుక్రవారం ఆరాధన అయిన వెంటనే పెంతుకొస్తు సంఘంలో ఒక స్త్రీ వచ్చి 20 డాలర్లు ఇచ్చింది. ఆ సొమ్ములు బట్టలు ఉతికి ఇస్తే చేయించుకోగల్గాడు. ఆ తర్వాత రోజుల్లో శుభ్రమైన బట్టలు పొందాడు. చిన్న అవసరాలు దేవుని బిడ్డలు సహాయం దేవుడే అందించేవారు.

